Issued on 11—7—1963.

Volume I
No. 4

27th February, 1963
(Wednesday)
8th Phalgun, 1884 S.E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

Oral Answers to Questions	...	341—376
Condolence Resolution: re: Death of Sri Lakshminarayana Reddy, former M. L. A. Adopted	...	376—379
Paper laid on the Table: Amendment to the Andhra Pradesh Mica Rules 1957	...	379
Leave of absence to Sri P. Rajagopala Naidu, M. L. A., Granted	...	380
General discussion on the Annual Financial Statement (Budget) for the year 1963-64. (Not concluded)	...	380—424
Announcement: re: Change in the order of Demands to be taken up for discussion.	..	425
Discussion on a matter of urgent public importance under Rule 70: re: Distress caused to goldsmiths consequent on the implementation of the Gold Control Order.	...	425—472

Printed By the Osmania Printing Works, Secunderabad,
For the Director, Govt. Printing Press, Hyderabad-A.P.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Seventeenth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 27th February, 1963.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Establishment of New Industries under Private Sector.

1163—

*1487 (320) *Q.—Sri B. Sreerama Murthy (Put by Sri A. Venkateswara Rao) - (Narsampeta)* :—Will hon. the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government have decided to adopt the policy to encourage the private entrepreneurs for establishing new industries in the State; and

(b) if so, what are the facilities provided for them in respect of the supply of electricity and water, etc.?

The Chief Minister (Sri N. Sanjiva Reddy):—

(a) The Government are already offering incentives to the prospective industrialists within the State by way of helping them in acquiring land, providing water and electricity etc.

(b) *Supply of Power :* - Power would be made available at concessional rates for new industrial units under the procedure prescribed in G. O. Ms. No. 678 Industries dated 27-1-1961.

Supply of Water :—Certain municipalities where water rates were high have been instructed to supply water at concessional rates for new industries.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :—విద్యుచ్ఛక్తి కన్సెషనల్ రేట్సుకు యిస్తామనిచెప్పారు. కాని మార్చి ఒకటవతేదీనుంచి పరిశ్రమలకువాడే విద్యుచ్ఛక్తి రేట్లు హెచ్చిస్తూ ప్రభుత్వం ప్రకటన చేసింది. మరి ఎటువంటి కన్సెషన్ యిస్తారో చెప్పగలరా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—ఇది 1961 లో పాస్ చేసినదని చెప్పాను. ఇంతవరకు యిచ్చినట్లు కనుపించలేదు, రేట్సు హెచ్చిస్తే ఆ హెచ్చించిన రేట్సులో కొంత కన్సెషను ఏమైనా యివ్వాలి. అప్పుడు జి. ఓ పాస్ చేశారు. కాని పరిశ్రమలకు కావాలని ఎవరూ రావడం, యివ్వడం నాకు తెలిసినంతవరకు లేదు. క్రితం సంవత్సరం ఏమైనా యిచ్చారేమో గుర్తులేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల):—ఈ మధ్య సెంట్రల్ మినిష్టరు శ్రీ సుబ్రహ్మణ్యంగారు ఒక పబ్లిక్ ఫంక్షనులో ఆంధ్రస్టేటులో ఇండస్ట్రియలిస్టు రావడానికి తగిన కన్సెషన్స్, ఇంప్యాసిమెంట్సు యివ్వడం లేదని రిమార్కు చేశారు. అది మంత్రిగారి నోటీసుకు వచ్చిందా ?

శ్రీ ఎస్. సంజీవరెడ్డి :—పబ్లిక్ ఫంక్షనులో ఏమి చెప్పారో నాకు తెలియదు కాని నాతో నా దగ్గరకువచ్చే చాలమందికి ఆంధ్రస్టేటుకు పోండి, అక్కడ మెటీరియల్ వుంది అని చెబుతుంటే వారు విద్యుచ్ఛక్తి షార్టేజ్‌గా వుందని భయపడుతున్నట్లుగా చెబుతున్నారు. They are not able to give us అన్నట్లుగా చెబుతున్నారు ? ఏమిటి అని అన్నారు. తెలంగాణా ఏరియాలో కొంత షార్టేజి వున్నమాట నిజమే. నెల్లూరు థర్మల్ ప్లాంటు వస్తోంది, గాస్ ప్లాంట్స్ తెచ్చుకుంటున్నాము. రామగుండం ప్లాంట్‌వుంది. తుంగభద్ర వుంది, పొజిషన్ అంత badగా లేదు. ఎవరైనావస్తే యిస్తాము అని చెప్పాను. శీలేరువుంది, కొత్తగూడెంలోథర్మల్ ప్లాంట్‌గురించి పని బ్రిస్కుగాజరుగుతోంది. మూడవ ప్లాను పూర్తయేసరికి 500 మెగావాట్స్ సంపాదించుకోగలము, యిస్తామని చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—1961 విషయం చెప్పారు, కాని 1963 వ సంవత్సరంలో ఇచ్చే కన్సెషన్స్ ఏమైనా announce చేశారా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—ఇదివరకు 25—50 పర్సంటువరకు కన్సెషన్సు యిస్తామన్నారు. ఎంతవరకు afford చేయగలమనేదికూడ చూడాలి. జనరల్ పాలసీ చెప్పారుగాని ఇంతవరకు ఎవరూఅడగలేదు. అడిగితే ఆలోచిస్తాము.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ):—మనరాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరతవల్ల ప్రయివేటు వ్యక్తులు పరిశ్రమలు పెట్టడముకు జంకుతున్నారని కేంద్ర

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు చెప్పడం జరిగింది. మనరాష్ట్రంలో విద్యచ్ఛక్తి అభివృద్ధికోసం వేసిన పథకాలవిషయంలో కేంద్రం సహాయం. ఆమోదించిన ప్రాజెక్టుల అమలువిషయంలో చేసే ఆలస్యం—యివి వారికి తెలియక చెప్పారా. లేక ప్రభుత్వం ప్రయివేటు ఇండస్ట్రియలిస్టులకు సహకారం యివ్వడంలేదనేదృష్టితో చెప్పారా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— ఇందులో మన పొరపాట్లుకూడ కొంత లేకపోలేదు. విద్యుచ్ఛక్తి అభివృద్ధి కావాలంటే 3-4 సంవత్సరాలుముందుగా ప్లానులు వేసుకోవాలి. ఇప్పుడు శ్రీశైలం విషయం తగదా వచ్చింది. శీలేరు విషయం 4 సంవత్సరాలనుంచి వున్నది. ఒక అగ్రిమెంటు చేసుకున్నాము. మొదటిలోనే తగాదాలులేకుండా వుంటే ఇప్పటికి power వచ్చియుండవలసింది. తగాదాల వల్ల కొంచెం ఆలస్యం అయింది. ఇప్పుడు మొదలుపెట్టాము. ఎప్పుడు పని మొదలు పెట్టినా పూర్తి కావడానికి రెండు సంవత్సరాలు పట్టుతుంది. అందువల్ల ఊరికే సెంట్రలుగవర్నమెంటును బ్లేమ్ చేస్తేలాభంలేదు. శ్రీశైలం ప్రాజెక్టు inter-State తగాదాల వల్ల ఆలస్యం అవుతోంది. సరిదిద్దుకోడానికి ప్రయత్నం చేయాలి. కొత్తగూడెం Power potential చెప్పడానికి వీలులేనంతవున్నది. పది లక్షల మెగావాట్స్ ఉత్పత్తి చేసుకోవాలంటేకూడ వీలుంది. మొదట ప్రారంభించి 60 మెగావాట్స్, 150 మెగావాట్స్—రెండు యూనిట్స్ పెట్టుకుంటే ఆ తరువాత యింకొక 2 యూనిట్స్, ఆ తరువాత యింకొక రెండు యూనిట్స్ add చేసుకోడానికి వీలుంటుంది.

శ్రీ జె. మలారెడ్డి (సులానాబాద్) :—రామచంద్రాపురం హెవీ ఎలక్ట్రికల్స్ నిస్సందేహంగా వచ్చిందా ?

Sri N. Sanjiva Reddy :— That is entinjely a different question. ఏమీ సందేహం లేదని నాఉద్దేశం. వచ్చిందనే నాభావం.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) :— మన రాష్ట్రంలో రెండు మెగవాట్స్ సెట్స్ పెట్టుతామని చెప్పారు. ఈ మధ్య బెంగాలులో ప్రారంభించాలమకుంటున్నట్లు తెలుస్తోంది. నిజంగా వాటిని మన రాష్ట్రంలో నెలకొల్పుతారా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—మనకు రెండు అర్డర్లువేశారు. వస్తున్నాయో, వచ్చాయో. Something has happened. ఈ emergencyలో ఢిల్లీలో కొంతకాలం మమ్మిలను పెట్టుకోనిస్తారా అని హాజీ మహమ్మద్ ఇబ్రహీంగారు అడిగారు. వీధీ దీపాలుకూడ తీసేసే స్థితిలో మేమువుంటే మాదాంట్లోనుంచి మీరు గిల్లుకుంటే ఎట్లా అని చెప్పాను.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) :—విద్యుచ్ఛక్తి విషయంలో కేంద్రాన్ని అంటే లాభంలేదు. బాగానే చూస్తోంది అన్నారు. ఈ మధ్య విద్యుచ్ఛక్తి పథకాల విషయంలో priority యిస్తూ 8 పథకాలను కేంద్రం ప్రకటించింది. ఆ ఎనిమిదిలోను మనరాష్ట్రానికి ఒక్కటికూడ లేదనే విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చిందా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—అయితే మనం సరిగా తయారుచేసి పంపుకోలేదన్నమాట. శ్రీశైలం స్కీము విషయం చెప్పాను. They could not sanction because the other States were objecting and because the Orissa State did not agree. శీలేరు స్కీము విషయంకూడ చెప్పాను. మన ఆఫీసర్సును అరెస్టుచేసే స్టేజికూడ వచ్చిందనే విషయం సభ్యులకు తెలిసినదే. తగదా పడినప్పుడు కొంత ఆలస్యమవుతుంది, యిబ్బందులు కలుగుతాయి. రెండు పక్షాలుకూడ నష్టపడతాయి. మనం బాగా తయారుచేసుకొని వుండి సెంట్రలు గవర్నమెంటు శాంక్షను చేయలేదు అంటే యింకా more effectiveగా వుండేది. Neighbouring State కొంతతగాదా వుండడంవల్ల యిట్లా అయిందని చెప్పాను. అంతేగాక సెంట్రలు గవర్నమెంటు పూర్తిగా సహాయం చేసిందని నేను చెప్పలేదు.

శ్రీ యస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) :—ఇండస్ట్రీస్‌కు యిచ్చే మాదిరిగానే అధికపంటలు పండించడం కూడ అవసరంకాబట్టి వ్యవసాయానికి సంబంధించి బావులకు యిచ్చే విద్యుచ్ఛక్తి రేట్లలోకూడ కన్సెషను యివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—పవరు రేట్సు తెలంగాణాంలో హెచ్చుగా వున్నాయి. కొంచెం తగ్గించడం, ఆంధ్రాలో కొంచెం ఎక్కించడం uniformity తేవడంద్వారా తెలంగాణాలో actualగా తగ్గించడం జరిగింది. ఇంకా అంతకంటె

తగ్గించడం న్యాయంకాదు. Inducement కోసం ఇండస్ట్రియల్ యూనిట్స్‌కు యివ్వాలనుకున్నాము. కాని వీధి లైట్లుకూడ అంతే ముఖ్యం అనుకుంటే తగ్గించడానికి నాకు ఆక్షేపణలేదు. కాని విద్యుచ్ఛక్తిబోర్డు నష్టంతో నడుస్తోంది. ఇది వ్యాపార సంస్థ. నష్టం యింకా అయితే భరించడం కష్టం.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు) :— మన స్కీములు శాంక్షను కాకపోవడంలో మన లోపం వుంది, సెంట్రల గవర్నమెంటు బాధ్యత లేదన్నట్లుగా చెప్పారు. 1951 వ అగ్రిమెంటు తిరగదోడడానికి సెంట్రలు గవర్నమెంటు సుముఖత చూపకపోతే శ్రీశైలం ప్రాజెక్టు ప్రారంభింపబడేదికదా. ఒకవేళ మనదే లోపమయితే యీ స్కీములు తయారుచేయడంలో మన ప్రభుత్వం ఇనెఫిషియంట్‌గా వుండడానికి కారణం ఏమిటి ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— 1951 వ అగ్రిమెంటు అంటే అది ఒక పెద్ద ప్రశ్న. శ్రీశైలం, పోచంపాడు మున్నగు ప్రాజెక్టులెన్నో వున్నాయి అందులో. దీనికి దానికి ముడిపెట్టితే ఎట్లా ? Srisailam is a small part of the whole agreement. 1951 వ అగ్రిమెంటు డిస్ప్యూట్ వల్లనే శ్రీశైలం ఆగిపోయిందంటే లాభంలేదు. అదివున్నాసరే శ్రీశైలం తెచ్చుకోడానికి possibilities వున్నాయని వుద్దేశం. అదే యిప్పుడు చేస్తున్న ప్రయత్నం.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— విద్యుచ్ఛక్తి Produce చేయడానికి ఒక ప్రోగ్రాంలేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. రాబోయే సంవత్సరాలకు మనకుకావలసిన విద్యుచ్ఛక్తికోసం ఒక ప్లాను, ప్రోగ్రాం ప్రభుత్వం ఆలోచనలో పెట్టుకొనివున్నదా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—తప్పకుండా. ఈ మధ్య ఆలోచించాము. మూడవ ప్లాను అఖరుకు 500 మెగావాట్లకు increase చేసుకోవాలనుకున్నాము. 4 వ ప్లానులో డబుల్ చేసుకోడానికి వున్నది. Phased programme ప్రభుత్వ దృష్టిలో ఉన్నది. దృష్టిలో పెట్టుకునే ముందుకు నడుస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—నిన్న పత్రికలో సెంట్రల్‌గ్రిడ్ ఒకటి, జోనల్ గ్రిడ్ ఒకటి పెడతారని, ఆంధ్రప్రదేశ్‌ను రెండు ముక్కలుగాచేసి సౌత్‌లోను, యీస్టులోను కలుపుతారనివున్నది. దీనివల్ల ఆంధ్రప్రదేశ్‌కు నష్టం రాబోతున్నదేమో ప్రభుత్వానికి ఒక అభిప్రాయం వున్నదా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— నేనింకా closeగా study చేయలేదు. Study చేస్తేనేగాని చెప్పలేను I am not in a position to answer.

శ్రీ వి. సత్యనారాయణ :— శ్రీ శైలం ప్రాజెక్టు 51వ అగ్రిమెంటుతో సంబంధం లేకుండానే సాధించుకోవచ్చని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. అటువంటి అవకాశం వుంటే ముందే ఎందుకు వినియోగించుకోలేక పోయాము ?

శ్రీ యన్. సంజీవరెడ్డి :— ఆ అగ్రిమెంటుతో సంబంధం లేకుండానే శాంతను చేయవచ్చుగాని ప్రక్క స్టేట్సు object చేసినప్పుడు సెంట్రలు గవర్నమెంటు ఏమిచేస్తుంది ? ప్రక్క స్టేటుతో యిది పవర్ ప్రాజెక్టు. మీ కేమీ నష్టంలేదు అని చెప్పి ఒప్పించిచేసుకోవాలి.

For instance I may submit that when I went to Delhi on the 20th of this month, I met all the members of the Parliament of Mysore State and not Andhra.

మైసూరు పార్లమెంటు మెంబర్సు నందరిన్నీ కలిసిమాట్లాడాను. contancarous గా ఎందుకు, మీ ప్రాజెక్టులు, మా ప్రాజెక్టులు నిలచిపోవడం ఎందుకు, మనం దేశానికి చేస్తున్న గొప్ప ఏమిటి అని వారితో మాట్లాడాను.

ప్రజలయొక్క good will సంపాదించుకుంటే సులభంగా వుంటుందనే వుద్దేశంతో ప్రయత్నం చేయడం జరుగుతోంది.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) :— మనం తగాదా పడడంవల్ల ఎలక్ట్రిసిటీలో యిబ్బంది వచ్చినట్లు ముఖ్యమంత్రిగారు చెప్పారు. తగదా పడ్డది వారా లేక మనమా, అది clarify చేస్తారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—ఒకచేతిని అల్లాడిస్తే శబ్దం లేదు, రెండుచేతులు. కలిపినప్పుడే శబ్దమవుతుంది. వారంతా మంచివారనీ మనమే దుర్మార్గులమని ఎక్కడా చెప్పలేదు. ఎందుకు యిబ్బంది వచ్చిందంటే ఆకారణంగా తగాదా వచ్చినందువల్లనని చెప్పాను. తగాదా వచ్చినప్పుడు అందరం బాధ్యులమే. ఒకరినొకరు సరిగా అర్థం చేసుకొనక పోవడంవల్ల వస్తుంది. మనం మాత్రం దుర్మార్గులం, మిగిలిన వారంతా మంచివారని చెప్పడంలేదు.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— విద్యుచ్ఛక్తి, విషయంలో చూసినా, పరిశ్రమల విషయంలో చూసినా, నదీజలాల విషయంలో చూసినా ఆంధ్రప్రదేశ్

రాష్ట్రానికి సంబంధించినంత వరకు అమావాస్యలాగ కనిపిస్తోంది. లోన్ విష యాలు-కోఆర్డినేషన్ లేక పోవడం, ప్రయత్నలోపాలు జరిగి ఉండవచ్చు. ఒక రహస్య సమావేశం జరిపి మనస్సు యిచ్చి చర్చ చేయడానికి అవకాశం కల్పిస్తారా?

శ్రీ ఎస్. సంజీవరెడ్డి :— లేదు. రహస్యంగా చెప్పడానికి ఏమీలేదు. ఢిల్లీ నుంచి వచ్చిన అంశాలను వెంటనే బహిరంగంగా అందరికీ చెబుతున్నాను. కాబట్టి రహస్య సమావేశం ఏర్పాటు చేసినాసరే చెప్పగలిగిన రహస్యం నా దగ్గర లేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— శ్రీశైలం ప్రాజెక్టు పోచంపాడు ప్రాజెక్టు తగాదాలో ఉండడం వల్ల శాంక్షను కానట్లు చెప్పారు. కొత్తగూడెంకు అటు వంటి సమస్యలేదు. దానికి potentialityచాలా ఉన్నదని ప్రభుత్వానికి తెలుసును. ప్లాన్సు తయారు చేశాము అంటున్నారు. దానికికావలసిన foreign exchange గురించి ఏమి steps తీసుకొన్నారో మంత్రిగారు శల విస్తారా?

శ్రీ ఎస్. సంజీవరెడ్డి :— ఎలక్ట్రిసిటీ డిమాండులో మాట్లాడవలసిన విషయాలు అడుగుతున్నారు. World Bank ఋణ సహాయం యిస్తున్నది. వారు రావడం ఎన్క్వయిరీ చేయడంవల్ల ఆలస్యం అయినది. ఏమీ hitches లేవు. మొదటి రెండు యూనిట్లు 60 మెగావాట్ల పని జరిగిపోతున్నది. రెండు రోజుల క్రితం పోయి చూశాను. బిల్డింగ్సు జోరుగా కడుతున్నారు. ఏ type of machinery వస్తుందో తెలియక పోవడంవల్ల పూర్తిగా foundation తయారు కాలేదు. అంతకు మించి ఆలస్యం ఉండదని భావిస్తున్నాను.

శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి (మైదారం):— మొత్తం ఆంధ్రప్రదేశ్ కు ఒకటి రెండు గ్రిడ్సువేసి అన్ని ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సమానంగా సరఫరా చేయాలని యింతకు ముందు అప్పుడప్పుడు పత్రికలోవచ్చింది. దానివిషయం ప్రభుత్వం విచారణ చేస్తోందా?

శ్రీ ఎస్. సంజీవరెడ్డి :— Main linesను connect చేయాలంటే మళ్లీ కొన్ని కోట్ల రూపాయలవుతుంది. నేలేరు నుంచి కొత్తగూడెంకు connection తెచ్చుకోవాలి. బెజవాడ నుంచి నాగార్జునసాగర్ కనెక్షన్ హైదరాబాదుకు తెచ్చుకోవాలి. అలాంటి ప్రయత్నాలకు యిప్పుడున్న 60 K. W.గాని

120 K W. గాని చాలవు. ఈ మధ్య ఆఫీసర్ల కాన్ఫరెన్సు పెట్టినాము. ప్లాన్సు ప్రకారం పవరు ప్రొజెక్టును చేసుకొనడానికి inter district grid తయారు చేసుకొనడానికి అదనంగా 13కోట్ల రూపాయలు కావాలంటున్నారు. అంత డబ్బు ఎక్కడ నుంచి తేవడ.. ఏమిచేయడం, అయిదారు కోట్లయితే loan raise చేయడానికి వీలవుతుందిగాని ఇంత పెద్దమొత్తం ఎట్లాతేవడం అని కాన్ఫరెన్సులో రెండు రోజులు చర్చ జరిగినది. Minimum demands ఏమిటో పది పదిహేను రోజులలో నివేదించాలని శక్రటరీలతో వేసిన కమిటీకి పంపించాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఇద్దరి తప్పు లేనిదే తగాదా లేదంటున్నారు. మన ప్రభుత్వం తప్పు చేసినదా, తప్పంతా మనదే నంటారా? కేంద్ర ప్రభుత్వానిది యితర రాష్ట్రాలవారి తప్పు ఏమిలేదా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— అంతా ఇతరులదే తప్పు. మనది కాదు. కేంద్ర ప్రభుత్వానిది. మైసూరుది,ఒరిస్సాది, మదరాసుది. మనది ఏమీతప్పు లేదని శ్రీ గోపాల కృష్ణయ్యగారితో ఏకీభవిస్తున్నాను. లేకపోతే cent percent ఆంధ్రుడు కాడనే నింద వస్తుంది! అందుచేత శ్రీ గోపాల కృష్ణయ్యగారు చెప్పిన దానిని నూటికి నూరుపాళ్లు అంగీకరిస్తున్నాను.

శ్రీ వి. కె. నాయక్ :— ప్రయివేటు సెక్టారులో ఏమయినా స్కీమ్సు apply చేయడానికి వీలుంటుందా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— ప్రయివేటు సెక్టారులో చేసుకోగలిగితే చాల సంతోషము. పదే పదే చెబుతున్నాం, మా పైన ఆధారపడకండి అని. ఉదాహరణకు సింగరేణి కాలియరీస్ పవరు కావాలంటే "మీరే ఒక యూనిట్ పెట్టుకుంటే additional foreign exchanges యిస్తారేమో" అనిచెప్పినాము. వారు ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. Assistance వచ్చింది. Foreign Exchange release వచ్చింది. ఎవరైనా ఏర్పాటుచేసుకుంటే ఆక్షేపణలేదు.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు):— శ్రీకాకుళం జిల్లాలో మాకు ఇచ్చిన పవరు తక్కువ. ఒక స్టేషను ఎత్తేస్తామని ఆఫీసర్లు చెబుతున్నారు. మా జిల్లా చాల వెనుకబడి ఉంది. నూటికి 5 వంతులయినా మాకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయలేదు. ప్రజలు దీపాలకు కరెంటు ఉపయోగిస్తారు. కనుక మా జిల్లాకు ప్రయారిటీ యిచ్చి స్టేషను కట్టకుండా ఆలోచిస్తారా ?

శ్రీ ఎస్. సంజీవరెడ్డి:— స్టేషను కట్టకుండా చేయవుంటారేమిటి! ఏమయినా శ్రీకాకుళం జిల్లా వెనుకబడినది కాబట్టి పవరు యివ్వడానికి పవరు అవసరంగా లక్ష్యమయితే శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేకమయిన treatment అవసరమని నేను కూడా అంగీకరిస్తున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:—ఇప్పుడే తెలంగాణాలో గల విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించాం ఆంధ్రలో కొంచెం హెచ్చించామని ముఖ్యమంత్రి గారు శెలవిచ్చారు. ప్రస్తుతం ప్రతి Horse Power కి 20 రూపాయలు ఉంటే మార్చి మొదటి తేదీ నుండి 45 రూపాయలు minimum చార్జి చేస్తున్నారు. ఇది ఏ విధముగా తగ్గించినట్లో శలవిస్తారా?

శ్రీ ఎస్. సంజీవరెడ్డి:— ఇది మొత్తం రాష్ట్రానికి యూనిఫారంగా చేసినారు. Off hand గా వివరాలు చెప్పమంటే చెప్పడం కష్టం. కొంత గ్యారంటీ యిస్తామని యిచ్చి మరల మూడు నెలలలో default అవుతున్నారు. ఇంతఖర్చు పెట్టిన తరువాత వాడుకోకుండాపోతే ఎట్లా అని minimum కొంత పెంచినట్లున్నారు. మిగిలిన వివరాలుకావాలంటే concerned మంత్రిగారిని ఉద్దేశించి వేరే ప్రశ్న వేయాలి.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి (కమలాపూర్):— ముఖ్యమంత్రి గారు శలవిస్తూ ప్రయివేటు సెక్టారులో పవరు జనరేషన్‌కు అభ్యంతరం లేదన్నారు. ఇది భారత ప్రభుత్వ పాలసీ అంటారా, లేక రాష్ట్ర ప్రభుత్వ పాలసీ అంటారా? Hydel పవరు, థెర్మల్ పవరు, డీసిల్ పవర—వీటిలో ఏ పవరు యివ్వడానికి వీలుంది?

శ్రీ ఎస్. సంజీవరెడ్డి:—బాధ తగ్గించడానికి చెప్పాను. దానికి ఎంత తతంగం ఉంది. Foreign exchange కావాలి. ఎమర్జెన్సీలో ఉపయోగకరమైన పరిశ్రమలకు లభిస్తుంది. సింగరేణి ఉంది. దేశానికి బొగ్గు అత్యవసరం కాబట్టి వారికి ఇచ్చినారు. అట్లా ఎమర్జెన్సీలో దేశానికి ఉపయోగకరంగా ఉండే ఇండస్ట్రీస్ వారు అడిగితే యిస్తారు కాబట్టి వారికి చెప్పాను. ప్రయివేటుగా ప్రొడ్యూసు చేసుకోండి డీసెల్ పవరు కాని, థర్మల్ పవరు కాని అని చెప్పాను.

శ్రీ యం. వీరరాఘవరావు:—అధ్యక్షా, ఇదివరకు రైతులకు విద్యుచ్ఛక్తిని సప్లయి చేసేటప్పుడు 10 సంవత్సరములు అధమము తీసుకొంటామని

అగ్రిమెంటు తీసుకొన్నారు. ఆ అగ్రిమెంటులో Horse Power ఒక్కంటికి, సంవత్సరము ఒక్కొంటికి minimum chrges రు. 20/- లు నియమించారు ఇప్పుడు minimum charges రు. 45/- లకు పెంచారు. ఈ పరిస్థితులలో 10 Horse Power మోట రైతు వాడాలంటే రైతు రు 450/- లు కట్టాలి. కాని ఆ రు. 450/- లు కిమ్మతు గల కరెంటు రైతులకు అవసరము వుండదు. ఆ పరిస్థిలో రేటు అయినా తగ్గించాలి. లేకపోతే ఇదివరకు రైతులు గవర్నమెంటుతో చేసుకొన్న ఒప్పందాన్ని అయినా రద్దు చేసుకోడానికి అవకాశము కల్పిస్తారా ?

శ్రీ ఎస్. సంజీవరెడ్డి:—అధ్యక్షా, Industries కి electricity తో ప్రారంభమయినది. Agriculture load, Horse Power కి దిగింది. ఎక్కడకు పోతుందో తెలియదు. అయితే separate question may be put Sir.

శ్రీ వి. సత్యనారాయణ:—అధ్యక్షా, ఆంధ్రుల మాట పూర్తిగా రైటు కాదని అంటే ఆంధ్రులము కామేమో అని గోపాలకృష్ణయ్య గారు అంటారు అని ముఖ్యమంత్రి గారు అంటున్నారు. ముఖ్యమంత్రి గారు ఆంధ్రులు. ఆంధ్రుల హక్కులకొరకు పోరాడడానికి మాకు అభ్యంతరంలేదు. ఈ dispute విషయంలో న్యాయమయిన హక్కులు సెంట్రల్ గవర్నమెంటు ముందు సంజీవరెడ్డి గారు పెట్టడము జరిగింది. అయితే ఈ మధ్య వారు ఢిల్లీ వెళ్ళి వచ్చిన తరువాత ఈ case కు న్యాయము జరుగక పోవడంవల్ల అటువంటి అభిప్రాయానికి వారు వచ్చారా? లేక మాది కూడలోట్లు వున్నవని అనుకుంటున్నారా ?

శ్రీ ఎస్. సంజీవరెడ్డి:—లోట్లు ఎవరివి అని కాదు. ఎవ్వరిని blame చేయడములేదు. ఇప్పుడే కాదు. ముఖ్యమంత్రి కాకపూర్వం నుంచి కూడ ఎవ్వరిని blame చేయడము నా భావముకాదు. The country is a unit. నాకు కొంచెము wider out look వుంది. ముఖ్యమంత్రిగా ఆంధ్రుల rights కాపాడ వలసిన బాధ్యత నాపైన వుంది. ఆక్షేపణలేదు. కాపాడడమంటే శ్రీశైలం, సీలేరు ప్రాజెక్టు పోచంపాడు మొదలైన ప్రాజెక్టులు రావడం విషయంలో సీలేరు ప్రాజెక్టు అగ్రిమెంటులోనే Lower Sileru Project విషయము కూడ ఒరిస్సా ప్రభుత్వముతో చెప్పి ఒప్పించు కొన్నాము. అప్పుడే investigation మొదలు పెట్టాము. 2, 3 సంవత్సరాలలో ప్రారంభించాలని మా ఆశ. ఈ ప్రాజెక్టుల పని ప్రారంభించి ముందుకు పోవాలనే వరకు ఆంధ్రుణ్ణే. ఊరికే మన

ఒనులు కాకపోతే దెబ్బలాడే భావముకాదు. Afterall it is all a contiguous unit. Posterity will condemn us as people who have successfully quarrelled and not implemented them. భావాలలో difference వుండడానికి వీలువుంది. అందరిని తిట్టి, అందరు చెడ్డ వారంటే ఎట్లా. అటు మహారాష్ట్రులు, ఇటు ఒరిస్సా వారు గాని మద్రాసు వారు గాని ఏ ఒక్కరూ మంచివారు కారా ? మనము వారితో మాట్లాడితే మంచితనం బయటకు రాదా. ఒరిస్సా వారితో మాట్లాడి మంచితనము సంపాదించు కొన్నాము. మైసూరుతో మాట్లాడితే శ్రీశైలము ప్రాజెక్టు కట్టుకోండి అని అనకపోతారా. ఇలాంటి భావాలతో approach కి అవకాశము ఉందని నా భావము. ఎవ్వరో చెడ్డవారు మనము మంచివారము అని గాని, మనమంతా చెడ్డ వారము, మిగిలిన వారు మంచివారు అనే భావము ఏమీలేదు. ప్రయత్నము చేసుకోవాలి. These are our objections. అసలు general discussion లో పది నిమిషాలు రేపో ఎల్లుండో, మాట్లాడుదామని అనుకొంటు న్నాను. General plan of approach to the problem గురించి చెబుదా మని అనుకొంటున్నాను.

Spare Parts of Motor Vehicles.

1164—

* 1906 *Q.—Sri S. Vemayya* :—Will the hon. Chief Minister be pleased to state :

whether the Government propose to establish any factory for the manufacture of spare parts of the motor vehicles ?

Sri N. Sanjiva Reddy :— No. Sir.

శ్రీ యస్. వేమయ్య:—అధ్యక్షా, మనము R. T. C. ని నడుపు కొంటున్నాము. Nationalisation of bus service అన్నప్పుడు ఒక factory వుండడము అవసరము. దానిని అనుసరించి ఆలోచిస్తారా ? ప్రస్తుతము spare parts ఎక్కడ నుంచి తీసుకొనిరావడం జరుగుతోంది ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:—ఒక ఫ్యాక్టరీ పెట్టాలనే అభిప్రాయములేదు. Different places నుంచి తెప్పిస్తున్నారు. Private sector లో Messrs.

Ramadas Motor Transport Private Ltd., Kakinada వారు కొన్ని parts manufacture చేయడానికి ప్రయత్నము చేస్తున్నారు. Bombay వారు ప్రయత్నము చేశారు. కాని వారికి లైసన్సు ఇవ్వలేదు. వారికి foreign collaboration తయారుగా లేదు. కాబట్టి వారికి ఇవ్వలేదు.

Mr. Speaker :—I thought we have taken only 8 minutes; Now the clock is corrected and I find we have taken more than 20 minutes for one question.

Sri N. Sanjiva Reddy :—I was also wondering whether it was only 10 minutes when so many supplementaries have been put.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మనము విద్యుచ్ఛక్తి మీద చర్చ చేస్తూవుంటె అదికూడ ఆగి మనబాధవింటోంది.

శ్రీ యస్. వేమయ్య :—అధ్యక్షా, ఖర్చు తగ్గించుకోవడానికి ఒక ఫ్యాక్టరీని మన ప్రభుత్వము ఎందుకు పెట్టకూడదు ?

శ్రీ యన్. సంజీవరెడ్డి :—డబ్బుకావాలి. ఉన్న industires యొక్క expansion కే సంపాదించలేక పోతున్నాము. ఫ్యాక్టరీ పెట్టాలనే అపేక్షవుంది కాని అది పెట్టడానికి హంగులు కావాలి. కాని మన దగ్గర అవి లేవు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:—అధ్యక్షా, రామదాను మోటారు కంపెనీ కొద్ది బస్సులు, కొద్ది లారీలతోను ప్రారంభమయినది. ఇప్పుడు expand అయి spare parts తయారు చేస్తున్నారు. R. T. C. కూడ పెద్ద కంపెనియే. వారిలాగే కొన్ని spare parts దీనితరఫున తయారుచేస్తే మనకున్న ఇబ్బంది తగ్గుతుందేమో Buses చాల వున్నవి కాని spare parts లేక బస్సులు ఆగి పోతున్నవి. ఇది ఆలోచిస్తారా ?

శ్రీ. యన్. సంజీవరెడ్డి :— Spare parts కొంటున్నారు. సరిచేస్తు న్నారు. Off handగా ఈ question గురించి ఏమీ చెప్పలేను. ఎంతఖర్చు అవుతోంది. R. T. C.కి డబ్బువుందాలేదా వారికి డబ్బు లేక పోవడమువల్ల extention scheme delay అవుతోందా అని నేను చెప్పలేను. It is an autonomous corporation వారు చర్చించుకొని వారి దగ్గర డబ్బు వుందని, పెట్టగలుగుతామని అంటే ప్రభుత్వం వద్దు అని అడ్డు పెట్టరు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (బాపట్ల) :— R. T .C.ని జాతీయము చేయడమువల్ల ఇబ్బందులు కలుగుతున్నవి. spare parts లేక ఆంధ్రప్రాంతములో బస్సులను repair చేయడములేదు. ప్రభుత్వము రంగములో ఒక ఫ్యాక్టరీ పెడితే ముందు ముందు ఉపయోగపడుతుంది కాబట్టి ఒక ఫ్యాక్టరీని స్థాపించడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ యన్. సంజీవరెడ్డి :— లేదండి, లేదండని చెప్పాను. అదే లేదు. అని చెపుతున్నాను కూడ.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, మహారాష్ట్రలో వారు ఈ సమస్యను ఆలోచించి వారికి వున్న work shopలో వీలయినంత వరకు బయటకు పోకుండా spare parts తయారుచేసుకొంటూ efficientగా నడుపుకొంటున్నారు. దానిని పరిశీలించవలసినదని కోరుతున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ :— అధ్యక్షా, కొన్ని spare parts ప్రభుత్వ రంగములో వున్న ప్రాగాటూల్స్‌లో తయారు చేయవచ్చుననే అభిప్రాయాన్ని కొంత మంది మిత్రులు కలవిస్తున్నారు. ప్రత్యేకముగా పెట్టుబడి పెట్టి ఫ్యాక్టరీని పెట్టకపోయినా మన చేతిలో వున్న పరిశ్రమలో అయినా తయారు చేయడము కోసము ఆలోచిస్తారా?

శ్రీ యన్. సంజీవరెడ్డి :— Praga Tools expansion scheme ఇంకా రాలేదు. సుబ్రహ్మణ్యంగారు వచ్చినప్పుడు నేను కూడ వెళ్లి చూశాను. 10 సంవత్సరాల క్రితమువున్న పరిస్థితే ఇప్పుడు వుంది. 4, 5 లక్షలు ఖర్చుపెట్టి బిల్డింగ్సు కట్టేరేమోగాని it is more a slum than an industry ఈ expansion scheme సుబ్రహ్మణ్యంగారు push through చేస్తారనే విశ్వాసము కల్గిస్తున్నారు. అప్పుడేమైన spare parts తయారు చేయడానికి వీలుంటే వారు take up చేయవచ్చు. అది సెంట్రల్ గవర్నమెంటు సంస్థ కాబట్టి నేను దాని సంగతి చెప్పలేను.

† *Q. No.* 1165 (* 1928)

Intensive Milk Supply Schemes.

1166—

* 2566 *Q.—Sri P. Rajagopal Naidu* (*Put by Sri Ramachandra Rao Desapande*) - (*Narayankhed*) :—Will the hon. Minister for Finance and Co-operation be pleased to state :

(a) the number of towns in which Intensive Milk Supply Schemes were introduced ;

(b) whether there is any integrated plan with the Government to extend the scheme to all the taluks of the State ; and

(c) if so, the details thereof?

The Minister for Finance and Co-operation (Sri K. Brahmananda Reddy) :—

(a) Five.
(b) No.
(c) Does not arise.

శ్రీ యస్. వేమయ్య:— ఈ అయిదు ఎక్కడెక్కడ వున్నాయి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— కర్నూలు, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి :— ఇన్టెన్సివ్, ఇంటిగ్రేటెడ్ అన్నారు. ఈ రెంటికీ తేడా ఏమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—Integrated milk project బెజవాడ, హైదరాబాద్‌లో వున్నది. అది పెద్ద స్కీము. ఇన్టెన్సివ్ మిల్క్ సప్లయి అంటే ప్రక్కవున్న గ్రామాల నుండి తీసుకువచ్చి చిన్న ఫాశ్చరైజేషన్ పెట్టి తద్వారా సప్లయి చేసేది.

శ్రీ లక్ష్మీనరశింహారెడ్డి (వరదన్నపేట్) :— వరంగల్లు జిల్లాలో రెండు సంవత్సరాల క్రిందట పాల సరఫరా సహకార యూనియన్ స్థాపించటానికి మెంబర్స్ నుండి షేర్ ఎమౌంట్ తీసుకొని జమచేశారు. కాని ఆ కార్యక్రమం ఇంతవరకు తీసుకోలేదు. కారణం చెబుతారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఈ మధ్యనే ఒక యూనియన్ చేసినట్లు వుంది. తరువాత steps తీసుకుంటారు.

---

† Not put and not answered in the House. The Question and answer have been included in the Proceedings at the end of the Question Hour.

Co-operative Marketing Societies.

1167—

* 2587 Q.—*Sri P. Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao Desapande* :—Will the hon. Minister for Finance and Co-operation be pleased to state:

(a) whether the Co-operative Marketing Societies were permitted to buy agricultural produce;

(b) if so, the names of Marketing Societies so permitted; and

(c) whether the Government are rendering any financial assistance to the above Marketing Societies;

Sri K. Brahmananda Reddy :—

(a) The by-laws of Cooperative Marketing Societies provide for outright purchase of produce of members and its sale at a later date. No permission is, therefore, required for this purpose.

(b) Does not arise in view of 'a' above.

(c) A general permission has been given to all Deputy Registrars to recommend loan applications of Cooperative Marketing Societies to the State Bank of India for obtaining necessary funds by the Societies from the said bank for the purpose of carrying on Marketing activities and the State Bank of India has also been asked to provide funds to the Societies whenever they approach for this purpose.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :—ప్రభుత్వం వైపునుండి కొంత అసిస్టెన్స మార్కెటింగ్ సొసైటీస్ ప్రొడ్యూస్‌ను ఖరీదు చేయటానికి ఇచ్చింది. అది తెలుసునా ?

Sri K. Brahmananda Reddy:—No financial assistance has been given to the co-operative marketing societies by the Government for the purpose of agricultural produce.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— 1962—63 సంవత్సరంలో కొంత గ్రాంటు మార్కెటింగ్ సొసైటీలకు ఎలాట్ చేయటం జరిగింది. కాని అది ఆ సంవత్సరం ఉపయోగించుకోలేదు. కనుక ఆ సంవత్సరం మాదిరిగా 1963—64 సంవత్సరానికి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మార్కెటింగ్ సొసైటీలకు అనేక కారణాలకు డబ్బు ఇవ్వటంవేరు. For the purchase of agriculture produce కు ఇవ్వటం వేరు.

శ్రీ యం. రాంగోపాల్ రెడ్డి :—మొత్తం ఎంత పైకం బ్యాంక్ నుండి ఎడ్వాన్స్ చేశారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ ఇన్ఫర్మేషన్ నా వద్ద లేదు.

శ్రీ యన్. వేమయ్య :— మెంబర్స్ దగ్గర మాత్రమే కొన్నట్లుగా మంత్రిగారి సమాధానం వల్ల తెలుస్తున్నది. మెంబర్సు కాని ఇతరుల నుండి, రైతుల నుండి సేకరించటానికి ఏదైనా ఇబ్బంది వున్నదా వుంటే అదిలేకుండా చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అలా వుందండి ? నాన్ మెంబర్స్ నుండికూడా వుంది. ఇచ్ఛాపురం కోఆపరేటివ్ సొసైటీ, రామన్నపేట కోఆపరేటివ్ సొసైటీ, కాకినాడ కోఆపరేటివ్ సొసైటీలు వున్నాయి. పెద్ద క్వాంటిటీస్ కాకపోయినా సుమారు లక్షాఏభైవేల ప్రొడ్యూస్ కొన్నారు.

Income on sale of Text Books.

1168—

* 181 (1430) *Q.—Sri K. Satyanarayana* :—Will the hon. Minister for Education be pleased to state :

the annual income being derived by the Government through the sale of Text-books for the Primary schools ?

[The Minister for Excise and Prohibition deputised the Minister for Education and answered the questions]

The Minister for Excise and Cooperation (*Sri M. R. Appa Rao*) :—

The year wise approximate income is as follows :

(i)	1958-59	...	Rs. 23,018-72 NP.
(ii)	1959-60	...	Rs. 67,848-26 NP.
(iii)	1960-61	..	Rs. 3,11,855-59 NP.
(iv)	1961-62	...	Rs. 4,33,274-78 NP.

Actual net profit can be furnished only after the proforma Accounts of the press till 1962 are compiled and accepted by the Accountant General, Andhra Pradesh, Hyderabad.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :— క్రమక్రమంగా లాభం పెరుగుతున్నది. కాని పిల్లలకు పుస్తకాలుదొరకటం ఇబ్బందిగా వున్నది పల్లెటూళ్లలో చూస్తే గవర్నమెంటు ప్రింట్ చేసే పుస్తకాలు పిల్లలకు దొరకకపోవటం జరుగుతున్నది. పుస్తకాలు లేకుండా చదువుకొనే పిల్లలే గ్రామసీమలలో యెక్కువ మంది వుంటున్నారు కనుక వారికి రెగ్యులర్ గా పుస్తకాలు అందించే ఏర్పాటు ఏదైనా ప్రభుత్వం చేస్తుందా ?

శ్రీ యమ్. ఆర్. అప్పారావు :— ఇదివరకు ఏజంట్స్ ద్వారా పుస్తకాలు అమ్మేవారు. లాస్ట్ ఇయర్ జిల్లా పరిషత్తులకు, పంచాయితి సమితులకు ఇచ్చారు. ఇచ్చిన తరువాత బాగానే దొరుకుతున్నాయి. ఎక్కడైనా దొరకకపోతే మా దృష్టికి తీసుకువస్తే దొరికేటట్లు చూస్తాము.

శ్రీ వి. విశ్వేశ్వర రావు :— ఎక్కువ ప్రాఫిట్స్ వస్తున్నాయని ప్రైవేటు కంపెనీల నుండి ఈ టెక్ట్స్ బుక్స్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రభుత్వమే ప్రాఫిట్సు కోసం వ్యాపారదృష్టిలో అమ్మటం న్యాయమనే భావిస్తున్నదా ?

శ్రీ యం. ఆర్. అప్పారావు :— వ్యాపారదృష్టి లేదు. ప్రైవేటు సంస్థలవద్ద వున్నప్పటి కంటె quality improve చేయాలని, కొంత లాభము కూడా వుంటుందని చేశాము. కాని పిల్లలను **exploit** చేయాలని కాదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— లాభం పెరగటానికి కారణం పుస్తకాల సంఖ్యను పెంచటం. ఎక్కువ పుస్తకాలుఅమ్మినప్పుడు లాభంకూడా పెరుగుతుంది. ఎకౌంట్స్ తయారై, ఖర్చులు చూపించిన తరువాత కాని ఎంత లాభమో తెలియదు. ముఖ్యోద్దేశం క్వాలిటీని ఇంప్రూవ్ చేయటం. డిస్ట్రిబ్యూషన్ సరిగా లేదని రెండు మూడు సంవత్సరాలనుండి చెబుతున్నారు. అందుకే జిల్లాపరిషత్తులకు, సమితులకు యిచ్చాము. వారు మనవారే, నాన్-అఫిషియల్స్, elected representatives. వారి చేతుల్లోవుంటే బాగా జరుగుతుందని ఆశిస్తున్నాము లోపాలు వుంటే సరిదిద్దుకోవాలి. మా దృష్టికివస్తే కరెక్ట్ చేస్తాము.

శ్రీ వి. సత్యనారాయణ :— వెస్ట్ గోదావరి జిల్లాకు గతసంవత్సరం నవంబర్ డిసెంబర్ నెలల వరకు పుస్తకాలు రాలేదని ప్రభుత్వానికి తెలియజేయుట జరిగింది. ఇకనైనా టైమ్‌లోగా వచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ యం.ఆర్. అప్పారావు:— అందనట్లు కంప్లయింట్స్ వస్తే చూస్తాము. 55 లక్షల పుస్తకాలు అచ్చువేస్తున్నారు.

శ్రీ జి. మల్లారెడ్డి :— ప్రాథమిక వరకేనా లేక మాధ్యమిక పాఠశాలల వరకు అచ్చువేసే ఆలోచనవుందా ?

శ్రీ యం. ఆర్. అప్పారావు :— అయిదవ క్లాస్ రీడర్ వరకు వేస్తున్నారు.

శ్రీ జె. వెంగళరావు :— జిల్లా పరిషత్తులకు సకాలంలో రాకపోతే. వారేం చేస్తారు ? మరో విషయం విద్యాశాఖా మంత్రిగారి ప్రశ్నలు వచ్చినప్పుడు వారు వుంటే బాగుంటుంది, వారు ఎక్కువ గైర్ హాజరు అవుతున్నారు. ఉండమని మీరు వారిని ఆదేశిస్తే బాగుంటుంది,

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—వారు ఊళ్ళోలేరు. అత్యవసర కార్యం వల్ల. అంటే సర్ విజయగారి కూతురి పెండ్లికి బెనారస్ వెళ్లారు.

He has gone to attend some important function, the marriage of his uncle Sir Vijaya's daughter. All of you know how closely they are related. I think tomorrow or so he is expected to be back.

అలాంటి ఎమర్జన్సీ వస్తే తప్ప ఏ మంత్రి హౌస్ మీట్ అవుతున్నప్పుడు బైటకు పోకూడదని కాబినెట్‌లో నిర్ణయించుకొన్నాము. ఇంటర్ సేటు కాన్ఫరెన్స్ అయితే తప్ప మా స్వాధీనంలో లేని విషయాలు వస్తేతప్ప ఎసంబ్లీ సెషన్స్ జరుగుతూ వుండగా ఏ మంత్రి ఊరునుండి పోకూడదని అందరం కలసి జాయింట్‌గా నిర్ణయించుకొన్నాము.

శ్రీ యం. ఆర్. అప్పారావు :— ఆలస్యం అవుతున్నదని మా దృష్టికి తీసుకువస్తే ఆలోచిస్తాము.

శ్రీ యస్. వేమయ్య :— మంత్రిగారు చెప్పిన information బట్టి, ముఖ్యమంత్రిగారు చెప్పింది కూడాను, లాభాలురావడానికి ఎక్కువ పుస్తకాలు అచ్చు వేస్తున్నామని అన్నారు. కాని కేవలం లాభాలు రాబట్టడం దృష్ట్యానే కాకుండా, ఇంకా cheaper rates కు ఈ elementary education

పుస్తకాలు, ఇచ్చినట్లయితే, చాలామంది కొనుక్కోడానికి అవకాశం వుంటుంది. అదే కాకుండా ఇప్పుడు అచ్చువేసిన పుస్తకాలు నేను చూచాను. ఇంకా యితర విద్యావేత్తలు కూడా చూచారు. వాటిలో ఆ syllabus suit కావడంలేదు. వాళ్ళ standard కు తగిన రీతిగా లేదు. అదికూడా పునరాలోచించి, అవి సరిగా చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ యం. ఆర్. అప్పారావు :— నేను చదివిన figures లాభాలు కాదండి. అది income, లాభము కాదు. ఆ Accounts వచ్చిన తరువాత గాని లాభము గురించి చెప్పలేను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— Complaints వస్తే చూస్తామని చెప్పారు. క్రిందటిసారి అసెంబ్లీలో బాగా తీవ్రంగా ప్రశ్నలు వచ్చాయి. Newspapers లో సంవత్సరం ఆరంభంలో కావలసినన్ని letters ప్రకటింపబడుతూ వుంటాయి. ఇక్కడ అసెంబ్లీలో మేము చెప్పుతున్నాము. మరి complaints వస్తే అంటే, మరి ఇంక ఏవిధంగా అవి ప్రభుత్వానికి అందజేయాలో, చెప్పితే, ఆ విధంగా చేసుకొంటాము. ఒక్కొక్కప్పుడు సెప్టెంబరువరకు కూడా పుస్తకాలు అందడం లేదు. సమితులలో పంచేకాదు, పల్లెటూళ్లనుంచి జిల్లా పరిషత్తు Centre కు నడిచిగాని, బస్సులోగాని, రెండెడ్ల బండిలోగాని, పల్లెటూళ్లవాళ్లు వచ్చి అక్కడ పట్టణాలలో 2, 3 రోజుల ఆ పుస్తకాలు కొరకు కనిపెట్టుకొని కూర్చొని, అక్కడ 2, 3 రోజులు పట్టణాలలో ఉండలేక బాధలు పడడం జరుగుతున్నది. అందుచేత కొంచెం ఆ పద్ధతినివమైనా పునరాలోచిస్తారా?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు :— Enquire చేస్తామండి.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :— ఇందాకా ఇంత ఆదాయం వచ్చిందే గాని, లాభము ఎంతఅనేటటువంటిది తెలియదన్నారు. అసలు margin of profit ఎంతవేయాలని అనుకొన్నారో ప్రభుత్వము చెప్పగలదా ?

శ్రీ. యం. ఆర్. అప్పారావు:— Definite గా ఇంత వేయాలని అనుకోలేదండి.

శ్రీ పి. సుబ్బయ్య (యఱ్ఱగొండిపాలెం) :— ఈ విషయం చిన్నపిల్లల విద్యకు సంబంధించినటువంటిది. కాబట్టి ఈ పుస్తకాలు sales no profit,

no loss basis మీద ఏర్పాటుచేసే బాగుంటుంది. కాబట్టి ప్రభుత్వము ఆ విధంగా ఆలోచిస్తుంరా, పైగా అందులో వచ్చిన కొద్దిలాభాన్ని తొందరగా పుస్తకాలు అందజేయడానికి తోడ్పడే విధంగా చేస్తారా!

శ్రీ యం. ఆర్. అప్పారావు :— అసలు లాభమె వచ్చిందో, నష్టమే వచ్చిందో ఇంకా చెప్పడానికి వీలు లేదండి.

Mr. Speaker :— No profit, no loss basis పైన చేస్తారా అని అడిగారు. Will the Government adopt such a policy.

శ్రీ యం. ఆర్. అప్పారావు :— ఇదివరకు వేసుకొన్న దాన్నిబట్టి, లాభము వస్తుందనే వేసుకొన్నాము.

శ్రీ జి. సి. వెంకన్న :— ఈ పుస్తకాలలో లాభము ఎంతవస్తుందనేది మంత్రిగారు చెప్పలేకుంటా పోతున్నారు. లాభమువచ్చేది వాస్తవమ్తే. కాని no profit, no loss అనేవిధంగా వాటిని sale చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ. యం. ఆర్. అప్పారావు :— Profit కొద్దిగా వస్తే మళ్ళీ ఆ పిల్లల improvement కోసమే దానిని ఉపయోగించాలని అనుకొంటున్నాము.

Training to Teachers for English Teaching.

1169—

* 893 *Q.—Sarvasri V. K. Adinarayana Reddy (Ghooty) and T. Nagi Reddy (Putloor)* :—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether the Government propose to train teachers to teach English to students of III Standard;

(b) if so, how many of them are to be trained; and

(c) the estimated expenditure to be incurred of this scheme?

Sri M. R. Appa Rao :—

(a) Yes. Sir.

(b) It is proposed to give training to the following grades of departmental personnel:

Deputy Inspectors (Extension Officers)	...	500
Teachers of Training School teaching in English methods	...	200

(c) The expenditure will be incurred on the payment of T. A. and D. A., to the departmental officers connected with the retraining of teachers as per the Andhra Pradesh Travelling Allowance Rules and also incidental charges at Rs. 100/- each for 20 Districts. The expenditure cannot be estimated, as it depends on the amount of T. A. and D .A. that will be paid to each individual during the actual training.

శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి :—అధ్యక్షా, ఈ స్కీము ఈ సంవత్సరం నుంచి అమలులోకి వచ్చిందా ! వస్తే, దానికి అవసరమైన ఏర్పాట్లు ఏమి చేశారు. దానికి teachers ఉన్నారా, అసలు ఆ teachers కొరకు డబ్బు ఉన్నదా ?

శ్రీ యం.ఆర్.అప్పారావు:—అదే నేను చెప్పానుకదా, దానికి, the Government have allotted Rs. 30,000/- Rs. 20,000/- for Andhra area and Rs. 10,000/- for Telangana area and placed the funds at the disposal of the Director of Public Instruction. The Special Inspector of English attached to the office of the Director of Public Instruction will conduct direct orientation training programmes to train 500 Deputy Inspectors of Schools and 200 teachers of training schools and they in turn will train the elementary school teachers.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భువనగిరి) :—ఇప్పుడు మన university విద్య గాని, లేక ప్రభుత్వ కార్యకలాపాలు గాని మాతృభాష ద్వారా నడుపుకోవాలనే policy, ఒకటి మనం నిర్ణయించుకొన్నప్పుడు, ఈ నాడు మూడవ తరగతి విద్యార్థులకు ఆంగ్లభాష ద్వారా విద్య గరపాలనీ దానిమీద బోలెడంత డబ్బు ఖర్చుపెట్టడం అంటే అది దుర్వినియోగం చేసినట్లు కాదా?

శ్రీ యం. ఆర్. అప్పారావు:—Medium of instruction తెలుగే ఉంటుదండి, ఇంగ్లీషు కాదు. ఇంగ్లీషు compulsoryగా వేరే చెప్పుతారు.

శ్రీ జి. సి. వెంకన్న :—Training ఇస్తామని అంటున్నారు. Deputy Inspectorsకు, teachersకు, ఈ training ఎన్నాళ్లు ఇస్తారో మనవిచేస్తారా ?

శ్రీ యం. ఆర్. అప్పారావు: Two months అనుకుంటున్నారు. ఇంకా definiteగా information లేదు.

శ్రీ ఎం. పిచ్చయ్య (పాయకరావుపేట):— ఈ scheme అమలు పరచడం వలన Higher Grade Teachers ఎవరైనా un-employmentకు గురి అవుతారా? ...

శ్రీ యం. ఆర్. అప్పారావు: ... అది నేను చెప్పలేను.

శ్రీ కె. గోవిందరావు:— ఈ Primary Schoolsలో ఇంగ్లీషు చెప్ప డానికి teachersకు training ఇస్తామని అంటున్నారు. ఇంగ్లీషు ... వారికి training ఇచ్చి A, B, C, Dలతో ప్రారంభిస్తారా లేక ... training ఏ పద్ధతిలో ఇస్తారో చెప్పగలరా?

శ్రీ యం. ఆర్. అప్పారావు:— ఇంగ్లీషు వచ్చినవాళ్ళు ... ఇస్తారు. ఇంగ్లీషు ... ఇస్తారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ... Director of Public Instruction Officeలో ఉన్న ... వాళ్ళకు training ఇస్తారు. వాళ్ళు క్రిందివాళ్ళకు ఇస్తారు. వాళ్ళు ఇంకా క్రిందివాళ్ళకు training ఇస్తారు. క్రిందివాళ్ళకేమైనా చదువు లేదు. అందువల్ల ప్రభుత్వం దీనిని పునరాలోచించి కనీసం ఈ సంవత్సరమైనా sufficientగా teachers లేరుగనుక, ఇది ఆపేస్తారా? ఎందుకంటే elementary schoolsలో ఉన్నవారికి ఇంగ్లీషు రాదు. వాళ్ళు ఇంగ్లీషు చెప్పలేరు. కనుక ఇది ఎట్లా జరుగుతుంది? అందువల్ల ఈ scheme postpone చేస్తారా అని?

Sri M. R. Appa Rao:— The whole State will be covered by the training in 4 months and so there is no difficulty which Sri Vavilala Gopalakrishnaiah envisages.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ... implement ... Deputy Inspectors training ఇవ్వాలి, వారు మరల teachersకు training ఇవ్వాలి.

ఇదివరకు [illegible] ప్రవేశపెట్టడం జరిగింది. ఈ scheme ఈ సంవత్సరంలోనుంచి అమలులోకి వస్తుందంటే, అది ఒక force అవుతుంది తప్ప మరేమీ కాదు. అందువల్ల ప్రభుత్వము దీనిని పునరాలోచించి ఈ scheme ను పెట్టలేమని చెప్పగలుగుతారా? లేకపోతే teachers కొరకు ఇబ్బంది అవుతుంది.

శ్రీ యం. ఆర్. అప్పారావు :— ఈ scheme ను implement చేయడానికి decide చేశాము.

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్యవేడు) :— ఈ విషయం Deputy Inspectors ద్వారా teachers కు training ఇవ్వడానికి మద్రాసు చెప్పారు అయితే ఈ training ఏ category teachers కు ఇస్తారు. Secondary grade teachers కా, Higher Grade teachers కా? రెండవది, ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రములో మొత్తం ఎన్ని ప్రాథమిక schools [illegible] teachers అవసరం ఉన్నది?

శ్రీ యం. ఆర్. అప్పారావు :— నేను ప్రశ్న వేయడంతో ఆ information లేదు.

శ్రీ టి. పాపారావు (నగరికటకము) :— ఈ teachers కు కొత్తగా శిక్షణ ఇస్తామని అంటున్నారు. ఇదివరకు higher grade అని, secondary అని, B. Ed., training అని ఉంటున్నాయి. ఈ training ఏ రూపంలో ఉంటుందో చెలవిస్తారా?

శ్రీ యం. ఆర్. అప్పారావు :— ఇది technical matter. వేజీలు ఇచ్చారు. అదంతా చెప్పడం కష్టము. అవసరమైతే దానిని తరువాత table మీద పెట్టిస్తాను.

Change of Hindi Text Book prescribed for Form V.

1170—

* 978 *Q.—Sri G. Rama Rao (Gudivada)* :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Hindi Text-book prescribed for Form V in Andhra area, was changed in the month of July 1962 ; if so, under what circumstances, it was done ; and

(b) what was the first book prescribed and who were the agents for the supply ?

Sri M. R. Appa Rao :—

(a) & (b) Yes. Sir. The publishers M/S Vijaya Maruhi Publish. ing House, Madras did not pay royalty dues for the years 19(0-61 and and 1961–62 on the sales of the book viz., *Hindi Parijath* (Hindi detailed Class X, Andhra University area) prescribed during the years 1960-61 and 1961-62 and ordered to be continued for the year 1962–63. Inspite of repeated reminders, they did not come forward to enter into an agreement with the Director of Public Instruction for the represcription of this book for the year 1962–63. The schools were reopened after summer vacation and there was no alternative but to cancel the book from the list of represcribed text books for the year 1962–63 and to prescribe a substitute book in its place.

శ్రీ జి. రామారావు :—ఇది జూలైలో మార్చామని చెప్పారు. పిల్లలందరు పుస్తకాలు కొనుక్కొనిన తరువాత జరిగిన పని. దానివలన చాలామంది పిల్లలు నష్టపోయారు. కనుక, ఆ విధంగా మార్చకూడదనే విషయం అసలు ఆలోచించారా ?

శ్రీ ఎం. ఆర్. అప్పారావు :—ఈ difficulties ఉన్నాయని చెప్పాను కదా. మళ్లీ వాళ్లు represcription ఒక agreementకు రాకుండా, వాళ్లు ఏదో పుస్తకంమార్చి ఇంకొకరు ఆ పుస్తకాలకు right తీసుకొని, legal difficulties వచ్చినందువల్ల inevitableగా ఆ difficulty వచ్చింది. అంతకంటే ఏమీ లేదు.

శ్రీ సి. బాలరెడ్డి :—ఈ text books ప్రతి సంవత్సరం మార్చేదానికంటె, 4, 5 సంవత్సరాల వరకు ఒకేపుస్తకాలు పెడితే బాగుంటుంది. ప్రతి సంవత్సరం కొత్తవి అయితే, వాటిని supply చేయడం కూడా కష్టము. కనుక ఆవిధంగా చేస్తారా ?

శ్రీ యం. ఆర్. అప్పారావు :—ఇప్పుడు ప్రభుత్వము publish చేసిన text books అట్లాగే 3 years గాని 5 years గాని ఉంచి తరువాత మార్చాలని మేము అనుకొంటున్నాము.

Hindi as Compulsory Subject in Schools.

1171—

* 2799 *Q.—Sri C. D. Naidu (Chittoor)* :—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether Hindi has been made a compulsory subject in schools; and

(b) whether there is any direction from the Central Government in this regard?

Sri M. R. Appa Rao :—

(a) Yes, Sir.

(b) The Government of India have evolved a formula in cousultation with State Governments, according to which Hindi has to be studied compulsorily in Secondary Schools in Non-Hindi Speaking areas.

శ్రీ సి. డి. నాయుడు :— అధ్యక్షా, హిందీలో pass కావటానికి minimum marks ఎంత ? మద్రాసు రాష్ట్రములో కూడ ఈ స్కీము ఉన్నదా? లేకపోతే కారణాలు ఏమిటి ?

Sri M. R. Appa Rao :—The Director of Public Instruction who has been consulted in the matter has stated that Hindi has been made a compulsory subject in secondary schools. In Telangana area, it starts as second language compulsory from Class IV. Students whose mother tongue is Hindi are taught Hindi as first language. In the Andhra area ....

Mr. Speaker :—What he wants is the minimum number of marks for a pass in Hindi and what is happening in Madras State so far as Hindi is concerned.

Sri M. R. Appa Rao :—I do not know the position in Madras State. The minimum marks required for a pass are not known. If a separate question is put, I will get the answer.

శ్రీ యమ్. రామగోపాల్‌రెడ్డి :—హిందీకి తెలంగాణాలో రెండవ స్థానం, ఆంధ్రలో మూడవస్థానం ఇవ్వటానికి కారణంఏమిటి ? కేంద్రప్రభుత్వం హిందీ, జాతీయ భాష అని స్పష్టపరచినప్పుడు అక్కడకూడా రెండవ స్థానం ఇస్తే బాగుంటుంది.

Sri M. R. Appa Rao :—In Telangana area, it starts as a second language compulsorily from Class IV; in Andhra area, it starts as compulsory language from VI Standard. In both areas, it is compulsory.

Pre-Basic Class in Asokavardhana Special Municipal School, Eluru.

1172—

* 2388 Q.—*Sri A. Sarveswara Rao* :—Will the hon. Minister for Education be pleased to state:

(a) whether the Government sanctioned funds to open Pre-Basic Class in Asokavardhana Special Municipal School, Asokanagar, Eluru Municipality, during the year 1961-62; and

(b) if so, the reasons for not starting the classes by the municipality?

Sri M. R. Appa Rao :—

(a) Yes, Sir.

(b) For want of the resolution of the Municipal Council concerned the Pre-Basic section could not be opened during 1961-62.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :—ఆ తీర్మానం ఎందుకు చేసి పంపలేదో అడిగారా? ఈ సంవత్సరం అడిగితే ఆ గ్రాంటు మంజూరు చేస్తారా ?

Sri M. R. Appa Rao :—The grant is transferred to the Panchaya Samithi, Denduluru, because the Municipal Council Eluru did not spend the amount in time.

Amounts allotted to Ayurveda and Unani Medicines.

1173—

* 786 (2755) Q.—*Sri V. Gopalakrishnayya* :—Will the hon. Minister for Health and Medical be pleased to state:

The amounts allotted to the Ayurveda, Unani, Naturopathy and Homeopathy systems of medicines for the years 1960-61, 1961-62 and 1962-63 and the amounts spent in each year under each category so far?

The Minister for Health and Medical (Sri Y. Sivarama Prasad):—

A statement is placed on the Table of the House.

Statement placed on the Table of the House showing the provision and expenditure for the various systems of Medicine under Indian Medicine Department for the year 1960-'61 to 1962-'63.

Sl. No	Name of the systems of Medicine	1960-'61		1961-'62		1962-'63
		Provision	Expenditure	Provision	Expenditure	Provision
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
1.	Ayurveda	11,52,750	12,05,430	11,62,150	11,22,750	14,47,600
2.	Unani	13,48,850	13,15,417	13,02,350	12,99,550	16,85,200
3.	Natureopathy	15,600	15,600	14,400	14,400	14,400
4.	Homeopathy	53,100	27,263	59,600	59,600	65,500
	Total ...	25,70,300	25,63,710	25,38,500	24,96,300	32,12,700

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, ఈ మంత్రిగారు వచ్చి నప్పటినుంచి ఆయుర్వేదానికి డబ్బు కేటాయింపు తగ్గి, యూనానీకి పెరుగుతోంది. కారణం చెప్పగలరా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్:—ఈ మంత్రిగారు వచ్చినప్పటినుండియే కాదు, ముందునుంచి అట్లాగే ఉన్నది. ఆయుర్వేదము యందు శ్రద్ధ తగ్గలేదు. అవసరాన్ని బట్టి అట్లా ఖర్చు పెట్టారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ సంవత్సరం ఆయుర్వేదానికి 14 లక్షలు, యునానీకి 16 లక్షలు ఇచ్చారు. అక్కడ స్పెషల్ ఆఫీసరుగా ఉన్న వారు ఆయుర్వేదాన్ని గురించి ఎక్కువ తెలియక, యునానీ ఆయన ఇంట్లో వాడుకొంటూరు కాబట్టి ఎక్కువ ఇస్తున్నారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ :—ఆయనకు ఆయుర్వేదాన్ని గురించి ఎంత తెలుసునో, యునానీ గురించి కూడ అంతే తెలుసు. వారు technical man కాదు. అక్కడి అవసరాలను బట్టి ఖర్చుపెట్టారుగాని ఆయుర్వేదానికి నష్టం చేయాలని కాదు

శ్రీ సి. డి. నాయుడు :—ఆయుర్వేద మందులు తయారు చేయుటకు బంగారం అవసరంగా ఉంటుంది. దానికి pure gold ఇస్తారా ? లేక 14 కేరట్ గోల్డు ఇస్తారా ?

(No answer)

Sanatoria at Mangalagiri and Madanpalli.

1174—

*933 *Q.— Sri K. Guruswamy Reddy (Kanigiri)* :—Wil the hon. Minister for Health and Medical be pleased to state :

(a) the number of persons who have been treated, restored to health and discharged during 1960-61, 1961-62 in the Sanatoria at Mangalagiri and Madanapalli respectively;

(b) the number of them whose cases operation was performed and

(c) the total number ofpatient's now in the sanatoria?

Sri Y. Sivarama Prasad :—

(a)		Mangalagiri.	Madanapalli.
No. of admissions	1960-61	633	1031
	1961-62	748	1061
No. restored to health and discharged	1960-61	605	680
	1961-62	712	690
(b)			
No. of operations performed	1960-61.	Nil	230
	1961-62.	470	264
(c)			
Total Number of patients under treatment		222	322

శ్రీ వి. శ్రీకృష్ణ:— ఈ theoraeic surgery విషయంలో operation theatre 1 లక్షా 14 వేల రూపాయలు పెట్టి మంగళగిరిలో కట్టారు. 15 వేలు ఖర్చుపెట్టి operation table కొన్నారు. కాని అక్కడికి దానికి anaesthesiast ను గుంటూరు జనరల్ హాస్పిటల్‌నుంచి వారానికొకసారి పంపుతున్నారు. అక్కడ పర్మనెంటుగా ఒక anaesthesiast ను ఉంచి ఇతర సిబ్బందిని ఇస్తే ఇంకా ఎక్కువ operations చేయటానికి అవకాశం ఉంటుంది. ఈ విషయమై ఇది వరకు మెమోరాండం కూడ మంత్రిగారికి ఇచ్చారు. త్వరలో శ్రద్ధవహించి ఆ ఏర్పాటు చేస్తారా?

శ్రీ వై. శివరామ ప్రసాద్ :— పరిశీలిస్తాము. అవసరమయితె చేయటానికి అభ్యంతరంలేదు.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి:—అనేకమంది T. B. Patients నుంచి బెడ్స కొరకు అప్లికేషన్సు వేస్తున్నారు. సంవత్సరాల తరబడి సీట్సు రాకుండ ఉంటున్నారు. కొందరికి చనిపోయిన తరువాత సీట్సు వచ్చే సందర్భాలు ఉన్నవి. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? తొందరగా సీట్సు దొరికే మార్గాలు చూస్తారా ? కొందరు పేదలు సీట్సురాక బయట out patients గా ట్రీట్‌మెంట్ చేయించుకో లేకుండా ఉన్నారు. తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సులో నైనా inpatients గా చేర్చుకొని ట్రీట్‌మెంటు ఇస్తారా ?

శ్రీ వై. శివరామ ప్రసాద్ :— స్థలం లేక సీట్సు దొరకుట లేదు. జిల్లా హాస్పిటల్సులో బెడ్స్ ఉంటున్నాయి. ధనం ఉన్నప్పుడు సీట్సు ఎక్కువచేసి రోగులనందరినీ తీసుకొనుటకు ప్రయత్నం చేస్తాము.

Treatment to the T. B. Patients.

1175—

* *Q.— Sri S. Vemayya* :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) whether there are proposals with the Government to expand the scheme of treating T. B. Patients on domiciliary basis in the State now; and

(b) if so, the amount allotted for the scheme in 1962-63?

Sri Y. Sivarama Prasad :—

(a) The answer is in the negative.

(b) Does not arise.

శ్రీ యస్. వేమయ్య :— ప్రయత్నంచేసి చూడకూడదా ? కొన్ని చోట్ల లాభం ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

శ్రీ వై. శివరామ ప్రసాద్ :— అంత expand చేయుటకు ఉద్దేశం లేదు. ధనం లభ్యతను చూసి చేయాలని ఉద్దేశం ఉన్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపు రెడ్డి (మిడ్తూరు):— T. B. Patients కు domiciliary basis పైన ఏవి హాస్పిటల్సులో ఇప్పుడు treatment ఇస్తున్నారు ?

శ్రీ వై. శివరామ ప్రసాద్:— వేరేప్రశ్న పంపించండి.

Registration of the Degree-Holders of Sri Rama Mohan Ayurvedic College as 'A' Class Practitioners.

1176—

* 2750 *Q.— Sri Tenneti Viswanatham* :—Will the hon Mintster for Health and Medical be pleased to state :

(a) have the Government received a memorandum, dated 15th March 1962 from the students of Sri Rama Mohan Ayurvedic

College requesting that the degree-holders of the college should be registered as 'A' Class practitioners;

(b) whether the Government examined the same; and

(c) what steps the Government propose to take in the matter?

Sri Y. Sivarvma Prasad :

(a) The answer is in the affirmative.

(b) Yes.

(c) The Board of Ayurveda, Andhra has been requested to offer their advice.

Exports in the State.

1177—

* 2242 *Q.— Sri K. V. Narayana Reddy* :—Will the hon.Minister for Industries be pleased to state :

(a) whether any directive was given to Andhra Predesh Government by Government of India to become export conscious by offering incentives for the commodities; and

(b) if not, the incentives proposed to be given by the Government to manufacturers to promote export business for earning foreign exchange?

The Minister for Industries (Sri M. N. Lakhiminararayya) :—

(a) Under the directive of the Government of India, the State Government have constituted the State Export Promotion Committee in 1960 with a view to coordinate export permition activities of the State with those of the Director of Export Promotion in the Ministry of Commerce and Industry, Government of India, to find solutions of various difficulties faced by the exporters of the State of Andhra Predesh and to create export consciouoness in the State. With a view to give side representation, the Government have recently reconstituted the committee and have included some more non-officials in the committe.

(b) Does not arise.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి ;—ఏమైనా పరిశ్రమలు వర్గీకరించే సర్వే చేశారా ? మనం ఎగుమతి చేసే commodities ఏవి ? పబ్లిక్ సెక్టరులో, ప్రైవేట్ సెక్టర్‌లో, విదేశీద్రవ్యమారకం ఎంత వస్తోంది ?

Dr. M. N. Lakshminarasayya:—Valuable materials such as iron-ore, ferro-manganese, vegetable oils, oil seeds, tobacco, hides and skins, palmyrah fibre these are raw materials apart from these, manafactured goods like sugar, engineering goods, Narsapur laces, carpets, textiles, hand-loom cloth, silks and other handicrafts. ఇవన్నీ చేయబడుతున్నాయి.

† Q. No. 1178 (* 195)

Anti-prohibition Activities of the prohibition staff of Gudivada.

1179—

* 2679 Q.—*Sri G. Rama Rao* :—Will the hon. Minister for Excise and Prohibition be pleased to state :

(a) whether it was fact that a report was made on 4th August 1962 to Government by Sri S. Chinnabbai and others of Gudivada town against the prohibition staff of Gudivada for antiprohibition activities and accepting illegal gratification;

(b) if so, the action taken thereon;

(c) whether any enquiry was conducted;

(d) if not, the reason for the delay in conducting the enquiry?

Sri M. R. Appa Rao :—

(a) Yes. Two petitions from Sri S. Chinnabbai and others dated 31-7 1962 and 1-8-1962 have been received.

(b), (c) and (d) The District Prohibition Officer, Krishna, enquired into the matter after issuing notices to some of the importent signatories of the petition Sri Chinnabbai and recorded statements includingfrom them Sri Chinnabbai refused to appear before the enquiry. The enquiry revealed that the petition was a forged one and the contentions raised therein are not true.

---

† Not put and not answered in the House. Hence the question and Answer are included in the proceedings at the end of the Question Hour.

Octroi Tax.

1180—

* 991 *Q.—Sarvasri G. C. Kondaiah (Nellore), P. Rajagopal Naidu and S Vemayya* :—Will the hon. Minister for Municipal Administration be pleased to st.te:

(a) whether the Government propose to introduce the control of Octroi Tax in all Municipalities in Andhra area of Andhra Predesh;

(b) the names of municipalities where this tax has already been imposed in Andhra Predesh; and

(c) the municipalities wherein the Government propose to introduce this tax ?

The Minister for Municipal Administration (Sri A. Venkata Ramayya :—

(a) The answer is in the affirmative.

(b) The only Municipal Committee that levied Octroi for the first time is the Nizamabad City Municipal Committee during 1961-52. It is not levying now.

(c) No provision exists under Andhra Pradesh (Andhra area) District Municipalittee Act., 1920 for the levy of Octroi by the Municipalities in Andhra area. In the integrated Municipal Bill, provision has been made for the levy of Octroi by Municipalities with the prior sanction of Government·

(ఎ) ఉద్దేశిస్తున్నది,

(బి) 1961-62 లో మొట్టమొదటి సారిగా ఈ ఆక్ట్రాయ్‌పన్ను నిజామాబాద్ నగర మునిసిపల్‌కమిటీ విధించిరి. ఇప్పుడది విధించటం లేదు.

(సి) ఆంధ్రప్రాంతంలో మునిసిపాలిటీస్ ఆక్ట్రాయ్‌పన్ను విధించటానికి 1920 ఆంధ్రప్రాంతపు జిల్లా మునిసిపాలిటీస్ చట్టంలో ఎట్టి నిబంధనగాని లేదు. ప్రభుత్వము వారి పూర్వాను మతితో మునిసిపాలిటీలు ఆక్ట్రాయ్‌పన్ను విధించటానికై ఏకీకరణ చేయుబడిన మునిసిపాలిటీస్ బిల్లులో నిబంధన ఒకటి చేయబడింది.

Small Savings Certificates For Land Revenue Payment.

1181—

*1925 Q.— *Sri K. Rajamallu (Put by Sri K. Satyanarayana)*:—Will the hon. Minister for Religious and Charitable Endowment be pleased to state:

(a) whether the Government propose to issue orders to Revenues Officials for accepting the small savings Certificates instead of cash for land revenue and

(b) if so, when?

(The Minister for Religious and Charitable Endowments. (Smti. T. N. Sadalakshmi) :—

The proposal is under consideration of the Government, and a decision will be taken shortly.

Land prices in Hyderabad City.

1182—

* 2230 *Q.—Sri K. V. Narayana Reddy:*—Will the hon. Minister for Religious and Charitable Endowments be pleased to state:

whether there is any proposal before the Government to check the rising prices of land near and around the city of Hyderabad since it has become un-economical and very difficult for setting up industries or constructing dwelling houses?

Smt T. N. Sadalakshmi: No, Sir,

Manufacture of Scfoters.

1165—

* 1928 *Q.—Sri K. Rajamallu (Chinnoor)*:—Will hon. the Chief Minister be pleased to state:

whether there is any proposal before the Goernment to establish a factory for the manufacture of Scooters in Hyderabad during the Third-Plan period?

A: No, Sir.

Housing fecilities for the Hanijrns of Gopalpet Village.

178—

* 195 (1479) *Q.—Sri P. Mahendranath* :—Will the hon. Minister for Excise and Prohibition be pleased to state :

(a) whether it is a fact that during the time of the existence of Gopalpet Estate, the land bearing survey number 672 has been acquired for the purpose of providing housing facilities for the Harijans of Gopalpet village, Nagarkurnool taluk, Mahboobnagar district; and

(b) if so, the reason for not allowing the house construction by the Harijans in the said survey number so far?

A—

(a) The land bearing S. No. 672 was not acquired for providing house sites to Harijans but was set apart to be utilised for compost pits.

(b) Does not arise.

Condolence Resolution
re : Death of Sri Lakshminarayana Reddy, former M.L.A.,

The Chief Minister (Sri N. Sanjiva Reddy :)—With the permission of the Chair, I beg to move the following resolution:—

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Lakshminarayana Reddy, former Member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

Mr. Speaker :—Resolution moved.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— అధ్యక్ష మహాశయా, లక్ష్మినారాయణరెడ్డి గారు మీకు బాగా తెలుసును. నేను చదువుకొంటున్న రోజులనుండి కూడ-నా చిన్నప్పటినుండికూడ-వారు నాకు తెలుసును. ఆయన ఉదారమైన గుణము కలిగిన యువకుడు- ఉత్సాహవంతుడు. వారింత తొందరగా మనలను వదలిపెడతారని అనుకోలేదు. అది ఊహకుకూడ అందలేదు. ఈ టొంబాసిస్ జబ్బు ఎక్కడనుండి వస్తుందో-అది డాక్టర్లకు అతీతమైన వ్యాధిగా పరిణమించింది. చిన్న

వాళ్ళకుకూడ యీ వ్యాధిరావటం విచారకరం. ఈ వ్యాధికి గుర్తై, ఇంత చిన్న వయసులో 40 ఏళ్ళుకూడ పూర్తికాకముందే మిత్రుడు అందరిని వదలి పోవటం విచారకరమైన విషయము. ఈ సభ-వారి మరణానికి సంతాపాన్ని వెలిబుచ్చవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీమతి ఎ. కమాలాదేవి(ఆలేరు):—అధ్యక్షా, లక్ష్మీనారాయణరెడ్డిగారు 1955 ఉపఎన్నికలలో స్వతంత్రసభ్యులుగా నిలబడి కమ్యూనిస్టుపార్టీ యొక్క సపోర్టుతో శాసనసభకు ఎన్నుకోబడిన సంగతి అందరికి తెలిసినదే. వారు స్వతంత్ర సభ్యులైనప్పటికీ, ఎల్లప్పుడు రాజకీయంగా ఆర్థికంగా కమ్యూనిస్టుపార్టీ వెనక ఉండేవారు. వారింతచిన్న వయసులో అకస్మాత్తుగా మరణించటం చాలా విచారకరమైన విషయము వారి కుటుంబానికి మా పార్టీతరఫున సానుభూతి తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ సి. బాల్‌రెడ్డి :— లక్ష్మీనారాయణరెడ్డిగారి మరణవార్త విని చాల విచారపడుతున్నాము, వారు పత్తికొండ తాలూకానుండి వచ్చినవారు. వారు చాలా కాలంనుండి మాకు తెలుసు. వారింత చిన్న వయసులో మనందరిని వదలిపెడతారని మేము తలంచలేదు యు. డి. ఎఫ్ తరఫున మేము మా విచారాన్ని ప్రకటిస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :— కీర్తిశేషులు లక్ష్మీనారాయణరెడ్డిగారు ధనిక రైతుకుటుంబంలో జన్మించినారు. వారు పుట్టింది ధనికరైతు కుటుంబంలో అయినప్పటికీ, ఆయన ఆచారవ్యవహారాలు, అలవాట్లుచూస్తే. సామాన్యరైతులతో వారు మెలిగే విధానంచూస్తే-అచ్చంగా ఆయన రైతులోకాన్ని ఉద్ధరించటానికి ఉన్నట్లు అనిపిస్తుంది. వారు కర్నూలు జిల్లా రైతుసంఘ అధ్యక్షులుగా పని చేశారు. రాష్ట్రరైతుసంఘ కార్యవర్గసభ్యులుగా పనిచేశారు. వారు అకాలంగా, చాలా చిన్నవయస్సులో చనిపోవటం రాష్ట్రరైతు లోకానికి, ప్రత్యేకంగా కర్నూలు జిల్లాకు తీరని లోటని చెప్పకతప్పదు. వారు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు కాకపోయినా, వారికిమార్క్సిస్టు పరిజ్ఞానం చాలా మెండు. చాలామంది నాయకులకు అర్థము కానటువంటి సమస్యలుకూడ చాలా మార్క్సిస్టు పరిజ్ఞానంలో

చెబుతుండేవారు. ఆయన కమ్యూనిస్టుపార్టీ సభ్యులు కాకపోయినప్పటికీ మార్క్సిస్టు తత్వం చాలా జీర్ణించుకొన్న వ్యక్తి. వారు చాలా చిన్నతనంలో మరణించటం చాలా బాధాకరంగా ఉంది. వారి కుటుంబానికి నా సానుభూతి తెలుపుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— రైతుసంఘ కార్యకర్తగా లక్ష్మీనారాయణరెడ్డిగారితో నాకు చాలా సన్నిహిత సంబంధం ఉంది. వారు మదనపల్లిలో మన ముఖ్యమంత్రిగారితో, నాగిరెడ్డిగారితో కలిసి చదువుకొని దేశభక్తి కార్యక్రమాలతో చాలా ముందంజ వేశారు, అతివాద అభిప్రాయములతో ఒక పార్టీలో చేరకుండా స్వతంత్రులుగా కమ్యూనిస్టుపార్టీ సపోర్టుతో అసెంబ్లీ సభ్యులుగా వచ్చారు. ఆయన చాలా ఉదారహృదయుడు. ఎవరికైనా, ఏదైనా సహాయం చేయటంలో వారెప్పుడూ ముందు ఉండేవారు. వారు బాక్వర్డు ఏరియా నుండి వచ్చినప్పటికి, తానుమాత్రం సంపన్నుడే. ఆ సంపన్నత తనకోసం కాకుండా, దేశానికి ఉపయోగపడటానికి, పేద వ్యవసాయ కార్మికులకు సహాయపడటానికి ఎక్కువ కృషిచేశారు. ఆ జబ్బు అంత యవ్వనంలో రావటం-చాలా బాధాకరమైన విషయము. ఆ జబ్బు యువకులకు వస్తే-ఇక మనదేశం పరిస్థితి ఏమవుతుంది అన్నది తలచుకొన్నప్పుడు చాలా బాధాకరంగా ఉంటుంది. వారి కుటుంబానికి నా సానుభూతి తెలుపుతూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

Sri C. D. Naidu :—Mr. Speaker, Sir. I express our deep sense of sorrow at the demise of Sri Lakshiminarayana Reddy, on behalf of the Swatantra Party. I associate myself with the sentiments expressed by our Hon. Chief Minister and other hon. Members of our Assembly.

May his soul rest in peace.

మిస్టర్ స్పీకర్ :— సభా నాయకులు, గౌరవ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. లక్ష్మీనారాయణరెడ్డిగారు అసెంబ్లీ సభ్యుడుగా ఎన్నుకోబడిన తర్వాత వారితో నాకు పరిచయము కలిగి పలుమారులు వారిని కలుసుకొంటూ ఉండేవాడిని. వారు మంచి సంపన్నమైన కుటుంబానికి చెందినవారు. ఒక రోజు జీపులో ప్రయాణంచేసి రాత్రికి వారి స్వగ్రామం చేరుకొని

పడుకొని, వెంటనే అకస్మాత్తుగా చనిపోయారని విని చాలా విచారపడ్డాను. వారు చాలా చిన్న వయసులో అకస్మాత్ మరణానికి గురికావటం చాలా విచారకరమైన విషయము. గౌరవ సభ్యులు ఒక నిముషము సేపు వారి గౌరవార్థం లేచి నిలబడాలని కోరుతున్నాను.

Mr. Speaker :—The question is :

"That this House places on record its deep sense of sorrow at the demise of Sri Lakhiminarayana Reddy, former member, Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family".

The resolution was passed *nem con* all members standing.

Paper laid on the Table.

re :—Amendment to the Andhra Predesh Mica Rules.

The Minister for Industries (Dr. M. N. Laxminarasaiah) : I beg to lay on the Table a copy o. the amendment to the Andhra Pradesh Mica Rules, 1957, made in excercise of the powers conferred by sub-sections (1) and (2) of section 32 of the Andhra Predesh Mica Act, '57 (Andhra Pradesh Act VII of 1957) and published at page 375 of part 1 of the Rules supplement of Andhra Pradesh Gazette dated the 31st September, 1962.

Mr. Speaker :—Paper laid on the Table.

శ్రీ యన్. వేమయ్య :—Table మీద పెట్టాను అన్నారు ఇక్కడ ఎక్కడ వెతికినా కనబడటంలేదు. అవి supply చేస్తారా ?

శ్రీ యమ్. యన్. లక్ష్మీనర్సయ్య :—ఉన్నాయి.

శ్రీ యస్. వేమయ్య :—ప్రక్కన, చూచాము కూడాలేవు.

మిస్టర్ స్పీకర్ :—చూస్తాము.

Leave of absence to Sri P. Rajagopal Naidu, M.L.A.,

Sri Ramachandra Rao Deshpande : I beg to move :—

"That under rule265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted to Sri P. Rajagopal Naidu, MLA, as he is ill"

Mr. Speaker :— otion moved

(Pause)

Mr. Speaker :—The question is :

"That under rule 265 of Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted to Sri P. Rajagopal Naidu, MLA, as he is ill".

The motion was adopted.

General Discussion on the Annual Financial Statement (Budget) for the year 1963-64

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— అధ్యక్షా, General discussionలో మేము ఏమైన విమర్శనాపూర్వకమైన వాక్యాలుగాని, లేక ఆంధ్ర దేశానికి సంబంధించినది ఏదైన విషయంగాని ఆంధ్ర దేశం అని పేరు చెప్పి చెప్పినట్లయితే మాకు ఎవరికీ wider out look లేదు అనే భావం ఎవరూకూడ ఉంచుకోవద్దని నేను మనవి చేస్తున్నాను. ఇండియా దేశం అంతటిలో మాకు కూడ హక్కు ఉన్నది. మేము మాట్లాడేదంతా ఇండియా దేశం యొక్క శ్రేయస్సు కోసమే. ఏ రాష్ట్రానికి అభివృద్ధి కావలసినప్పటికీ అది ఇండియా దేశంయొక్క అభివృద్ధే అని మేము ఆలోచిస్తూ ఉంటాము. ఏ దేశం వెనకబడి పోయినప్పటికి ఇండియాయే వెనుకబడి పోతున్నదనే ఉద్దేశ్యంతోనే ఈ విషయాలు చెపుతున్నాము. కాబట్టి మా దృష్టి వైశాల్యత తక్కువ అని మాత్రం ఎవరూ అనుకోవద్దని వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఒకప్పుడుUnited Nations కు మన Prime Minister జవహర్ లాల్ నెహ్రూగారు వెళ్ళి Asiatic countries బాగా వెనుకబడి పోయిన దేశాలు అని చెప్పినప్పుడు పాశ్చాత్యులం డా- జవహర్ లాల్ నెహ్రూగారికి చాల narrow out look ఉన్నది. Asiatic out look ఉన్నది wider out look లేదు అని విమర్శించారు. సదుద్దేశ్యంతో మాట్లాడుతున్నప్పుడు "మీకు wider out lookలేదు" అని ఎవరైన అంటేచాల కష్టంగా ఉంటుంది. శాసనసభలో అందరు సమా ప్రతిపత్తితో యిక్కడఉన్నప్పుడు ఒకరికి narrow out look ఉన్నదని ఒకరికి *wider out look* ఉన్నదని మనలోమనం ఎవరము అనుకోవద్దని,ఆంధ్రదేశం యొక్క ప్రయోజనాలవిషయమైచెప్పినట్లయితే

ఇండియా దేశం యొక్క out look లేదని ఎవరూ అనుకోవద్దని మనవి చేస్తున్నాను. Emergency వచ్చిన తరువాత Statesలో budget యొక్క ప్రాముఖ్యత తగ్గిపోయింది దానికి కారణం మనకు బ్రహ్మాండమైన ఖర్చు ఉన్నది ఏ ప్రయోజనం విషయమైనా, merits పైన మాట్లాడుకునేందుకు కూడ అవకాశం లేదు శాసన సభలో గట్టిగా విమర్శించడానికి మనకు హక్కు ఉన్నదని అనుకుంటే ఎవరూ ఏమి అనరు. Defence of India Rules అడ్డంరావు. కాని అలా చేసినట్లయితే మన ఆలోచనంతా చాల కష్టంగా ఉంటుంది. తప్పు ఉద్దేశ్యంతో చెప్పడంలేదు. Emergency అనేది మనపైన ఉండడంవల్ల, దేశం యొక్క సంరక్షణ ఏ విధంగా ఉంటుంది అని ఆలోచిస్తూ ఉండడంవల్ల మన Budget విమర్శ చేసుకొని సరిగా మాట్లాడు కొనేందుకు కూడ యిబ్బంది అవుతుంది. ఒకప్పుడు తప్పుకొనేందుకు కూడ అవకాశం వస్తుంది. ఏమైన లోటు పాట్లు ఉన్నవి సర్దుకోవలసిందని చెపితే యిది emergency period అని తప్పుకునేందుకు వీలు అవుతుంది తప్పుకోవడం దురుద్దేశ్యమని కాదు. Emergencyలో అటువంటి మనోతత్వం ఏర్పడుతుంది. ఈరోజున యిక్కడ జరిగే budget విమర్శనలన్నీ ఇండియా budget యొక్క విమర్శనలతో సరిపోల్చి చూచినట్లయితే, కొంతవరకు ప్రాముఖ్యత వహించడం కూడ చాల కష్టం. అయినప్పటికి సంవత్సరం పొడుగునా మన జీవితం మనం నడిపించుకోవాలి. మనకు ఏదో కొంత ఆదాయం రావాలి. కొన్ని ఖర్చులు పెట్టుకోవలసిన అగత్యం ఉన్నది తప్పదు. వాటి విషయం మాట్లాడానికి అప్పుడు ఈ budget చర్చలో పాల్గొంటున్నాము. క్రిందటి సంవత్సరం మాట్లాడుతున్నప్పుడే యిటుప్రక్కనున్నటువంటి యావన్మంది పన్నుల భారం చాల హెచ్చు అయిపోయిందని మనవి చేసుకున్నాము. మోయగలిగినటువంటి భారాన్ని చూసుకొని, ఏవర్గం వారు ఎంత భారం మోయగలరో జాగ్రత్తగా ఆలోచించి పన్నులు వేయడం అనేది పన్నుల యొక్క విధానం అని క్రిందటి పర్యాయం మనవి చేసుకున్నాము. ఇప్పుడు మరీ హెచ్చుగా మనవి చేసుకుంటున్నాము. 20 కోట్ల రూపాయల వరకు మనం సర్దుకోవాలి. 9 కోట్ల రూపాయలు ఏ విధంగానైనా యిప్పుడు సంపాదించాలి. ఈ సంవత్సరం 27 కోట్ల రూపాయలు అప్పు తీర్చుకునేందుకు కూడ ఏర్పాటు చేసుకోవాలని ముందుగానే ఆర్థిక మంత్రిగారు మనకు చెప్పి ఉన్నారు. Emergency పేరున యింత భారం

వచ్చినదని, యింత ఖర్చులు, లోటు తీర్చుకోవలసిందని చెప్పినప్పటికి ఈ పన్నులు వేయడంలో జాగ్రత్తగా ఆలోచించి వేసుకోక పోయినట్లయితే పన్నుల భారం వల్ల క్రుంగిపోయి అసలు పన్నులు యిచ్చుకునే మనుష్యులు కూడ ఉండరని మనవి చేస్తున్నాను. రాజ్యం రెండు ఉద్దేశ్యాలతో నడిపిస్తాము. దేశం యొక్క సంరక్షణ కావాలి. దేశంలో ఉన్నటువంటి ప్రతి వారిమీద ఎంత వరకు వారు బాధ్యత వహించగలరో, ఎంతవరకు తమ భారం తాము వహించగలరో అంత వరకు వారిపైన భారం పెట్టే బాధ్యత ప్రభుత్వంపైన ఉంటుంది. క్రిందటి సంవత్సరం జరిగింది తమకు జ్ఞాపకం ఉంటుంది. Land Revenue (Additional Assessment) Bill వచ్చినప్పుడు ఈ ప్రక్కన ఉన్నటువంటి వారంతా కోరినప్పటికి లేదు. మేము చేసినది రైటేనని వాదించి జూన్ జూలై నెలలో Bill pass చేశారు. మూడు, నాలుగు నెలలు అయిన తరువాత అందులో తప్పు గ్రహించారు. నా అనుమానం ఏమిటంటే— అసలు మొదట చర్చలు జరుగుతున్నప్పుడే తప్పు అనివారు గ్రహించి నప్పటికీ ఒకరు చెప్పిన మాట మనం వినడమా అనే ఉద్దేశ్యం వారి మనస్సులో ఉన్నదనుకుంటాను. అప్పుడు మానివేసి తరువాత మేము దేశమంతా తిరిగాము. కష్టమంతా చూశాము. కాబట్టి పద్ధతి మారుస్తున్నాము అన్నారు. Tax burden తగ్గించాము అన్నారు. అసలు పద్ధతే మార్చుకోవలసి వచ్చింది. మంచి పనే చేశారు. నామటుకునాకు రెండో బిల్లుసంతృప్తికరంగాలేకపోయినప్పటికీ, యిందులోకూడ చాలలోటుపాట్లు ఉన్నప్పటికీ, యిందులోకూడ భరించలేనటువంటి భూమిపైన భరించలేనటువంటి మనుష్యులపైన హెచ్చుభారం ఉన్నప్పటికీ, మొత్తంమీద మొదటిబిల్లులోకన్న రెండవబిల్లులో కొంత యిబ్బంది తక్కువగా ఉన్నదని చెప్తున్నాను. Budget సందర్భంలో, మానియోజకవర్గాలగురించి మాప్రాంతమువిషయమై చెప్పినట్లయితే మాకు దూరదృష్టిలేదని అనుకోకూడదు. ఈ ప్రక్కనున్నటువంటివారు ఆప్రక్క నున్నటువంటివారు వారివారి నియోజక వర్గాలసంగతిచెప్పుకుంటారు. మాజిల్లాల సంగతి మాకా చెప్పుకుంటాము. వీళ్ళకు wider out look లేదు. State interestతో చూస్తున్నాము అనేటట్లయితే చాల కష్టంగా ఉంటుంది. ప్రతి జిల్లా అభివృద్ధి అయితేనే State కూడా అభివృద్ధి అవుతుంది. ప్రతి State అభివృద్ధిఅయితేనే ఇండియా దేశంఅభివృద్ధిఅవుతుంది. ఇండియాదేశం అభివృద్ధి అయితే మనం సంపాదించి నటువంటి స్వాతంత్ర్యాన్ని చక్కగా నిర్వహించుకొని ధన్యత పొందడానికి అవకాశం ఉంటుంది. కొత్త పన్నులు వేయ

గలచున్నారు. ఒకటి Sales Tax revision అంటున్నారు. ఇంకా అనే మోస్తర్లుగా పన్నులు వేస్తామని ఏదో అనేశారు. Sales-tax ఒకటి సూచించారు. 9 కోట్లరూపాయల ఇంకా తేవాలి. 5 కోట్లు Electricity Board వారు అప్పుచేస్తారు మనం 11 కోట్లు అప్పుచేస్తాము. కాని మనం చేస్తున్నటువంటి అప్పు ప్రయోజనంలేదు. Co-operative Society లో మోస్తరుగానే పాత అప్పు పిలయించి క్రొత్తగా అప్పు తీసుకువస్తారు. వారు యిచ్చినటువంటి పాత అప్పు తీర్చి మళ్ళీ 20 కోట్లు తీసుకువస్తాము. 27 కోట్లు మనం తీర్చుకోవాలి. కాబట్టి ఇది ఏమి లాభించదు అని చెప్పారు. అందుచేత మనయొక్క బాధ్యత మరీ హెచ్చు అయింది. పన్నులు హెచ్చుగా వసూలు చేయవలసిందే. ఇవ్వగలిగిన వారిదగ్గరనుంచి, యివ్వగలిగిన వస్తువులపైన బాగా వసూలుచేయండి. అందుకు మేము ఎంత దోహదం అయినాచేస్తాము. కాని దానికికూడ ఒక limit ఉంటుంది. పెద్దవాళ్లు అయినా సరే, చిన్నవాళ్లు అయినాసరే అందరిమీద పన్నులు విధించే సమయంలో కొంతవరకు ఆలోచించి జాగ్రత్తగా చేస్తారని నేను మనవి చేసుకుంటున్నాను. లేకపోయినట్లయితే 5, 6 ఏండ్లు అయినతరువాత రాష్ట్రంలో పరిస్థితులు యావత్తు మారిపోతాయి మొట్టమొదట Budget ఆరంభిస్తూ మన economic conditions అన్నీ యిదివరకే కష్టంగా ఉన్నాయి. ఈ సంవత్సరం మరీ కష్టంగా ఉన్నాయి అన్నారు. economic conditions కష్టం అనేటటు వంటిది మనుష్యులకుకష్టం హెచ్చుఅయినకొద్దీ యింకా హెచ్చుకష్టంఅవుతాయని నేను మనవిచేస్తున్నాను. అందుచేత వాళ్లయొక్క జీవనోపాధి వాళ్లు సంపాదించు కొని, అందులోనుంచి దేశసంరక్షణ కోసమని. మిగిలినటువంటిది రాష్ట్రసంరక్షణ కోసమని, ఎంతవరకయితే పన్నులు యివ్వగలరో అంతవరకుమనం తప్పకుండా వసూలు చేయవలసిందే. కాని వారు భరించలేరు అని మేము ఎవరైనా యిక్కడ చెప్పినట్లయితేఉలేదు. Opposition వారు ఏదో ఒకటి మాట్లాడక తీరుతుందా, వాళ్ళు అందుకోసమే వచ్చారు అనే ఉద్దేశ్యంలో ప్రభుత్వంవారు ఉన్నట్లయితే చాల యిబ్బంది అవుతుంది. ఈ యిబ్బంది ఒక్కరిపైనే పడదు. ప్రభుత్వంపై, యీ తరం ప్రజలపై, రానున్న తరాలపైకూడ పడుతుంది. మన రాష్ట్రం అభివృద్ధి చెందడం అంటే అన్ని వర్గాలవారు సమాన స్థాయిలో అభివృద్ధిచెందడం అన్నమాట. అంటే అన్ని వర్గాలవారు సంతోషంగా, సంతృప్తిగా జీవనం సాగించే పరిస్థితులు ఏర్పడాలన్నమాట. రాబడి—ఖర్చు అనే రెండు ఐటమ్స్

మాత్రమే ముఖ్యమైనవి కాదు. మరో ముఖ్యమైన ఐటమ్ వున్నది. అది ప్రజా సంతృప్తి. అదికూడా బడ్జెట్‌లో ఒక ముఖ్యమైన ఫాక్టర్‌గా మనం గమనించాలి. ఇది రెవిన్యూ పరిపాలనలో అంకెల్ వెనిజం వుంటుంది. ఒక చిత్రము వెనకు కేన్వాసు ఏవిధంగా వుంటుందో, అలాగే రాబడి—ఖర్చు అనే విషయాల వెనుక ప్రజల సంతృప్తి, అసంతృప్తి అనే కేన్వాసు వుంటుంది. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గూర్చి మేము చెబితే అపోజిషన్ వారు ఎప్పుడూ యిలాగే చెబుతారు అని తోసివేయడం జరుగుతుంది. అది సరియైన విధానం కాదు ప్రజలు ఏవిధంగా వున్నారు? దీనిని తెలుసు కొనడానికి గీటురాయి ఏమిటి? గత పది సంవత్సరాలలో కాస్ట్ ఆఫ్ లైఫ్ ఎంత పెరిగిందో చూడండి. సామాన్యజీవితం ఎంత దుర్భరముగా తయారయినదో చూడండి. ప్రజలు సంతృప్తికరంగా బ్రతుకు తున్నారా, అసంతృప్తితో బ్రతుకుతున్నారా, అనేది తెలుసుకొనడానికి ప్రైస్ ఇండికేటర్‌ను గమనించండి. రిజర్వుబ్యాంకు వ్యవహారాలకు సంబంధించి వారు ఎకానామిక్ ఇండికేటర్‌ను గమనించి నట్లే ప్రజల పరిస్థితిని తెలుసు కొనడానికి కాస్ట్ఆఫ్ లైఫ్ ఇండక్స్‌ను గమనించ మని చెబుతున్నాను. వర్కింగ్ క్లాస్ ఏవిధంగా బ్రతుకుతున్నదో గమనించమని చెబుతున్నాను. ధరలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇది రాను రాను ప్రజలలో తీవ్రమైన అసంతృప్తికి దారి తీస్తుంది. అప్పుడు ఇంక ఎవరికొరకు దేనికొరకు మనమీ రాజ్యపాలన చేస్తామనే ప్రశ్న ఉదయిస్తుంది. కనుక ప్రభుత్వం యీ విషయాలన్నీ జాగ్రత్తగా గమనించాలి. ఎమర్జెన్సీ వ్యవహారాలకు అవసరమైన డబ్బు యివ్వడం అలా వుండగా, మనం మన ఖర్చులకు అవసరమైన పన్నులను వేయడంగూర్చి చాలా నిదానంగా, నలుగురు చెప్పందీ విని త్వరపడకుండా వ్యవహరించ వలసినదిగా ప్రభుత్వానికి చెబుతున్నాను. నలుగురు చెప్పిందీ మంచీ, చెడ్డ విన్న తరువాత తమకు తోచిన విధంగా చేస్తే ఫర్వాలేదు. కాని వీరు ఎప్పుడూ యిలాగే చెబుతూ వుంటారు, వీరు చెప్పింది వినవలసిన అవసరం లేదు అని చేతిలో కలం, అధికారం వుంది కాబట్టి తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే కష్టం కలుగుతుంది. ప్రజలయొక్క కష్టసుఖాలను గూర్చి చెప్పుకొనడానికి ప్రతినిధులుగా వచ్చినవారు యిటువైపు కూడ కొంతమంది వున్నారనే విషయం మరచిపోకూడదని వినయపూర్వకంగా ఆర్థిక మంత్రిగారికి మనవిచేస్తున్నాను. అయితే, యిది అంతా ఆర్థిక మంత్రిగారి దోషంవలన జరుగుతున్నదని నేను చెప్పడంలేదు. పూర్వ

కాలములో అయితే ఆర్థిక మంత్రి కొన్ని వివరాలు కాబినెట్ ముందు పెట్టడం అప్రూవ్ చేయమనడం, చేయకపోతేనే నీఉద్యోగం చేయలేను అనిచెప్పడంవుండేది. ఇప్పుడు ఆవిధంగా కాదు. కాబినెట్ అంతా కూర్చుని డిస్కస్ చేస్తుంది. కాబినెట్ అంతాఅధికారము వహిస్తుంది. అందువలన తొందరపడి ఏమీ చేయవద్దని మనవి చేస్తున్నాను. తొందరపాటుకు సంబంధించి గత జూన్‌లో చేసిన వ్యవహారాన్ని ఉదాహరణగా యింతకుముందు మనవిజేశాను. తొందరపడి ఏమీ చేయవద్దు ఆ తరువాత తొందర పడ్డామని గమనించి దిద్దుకొనడానికి యిప్పుడు అవకాశం లేదు. దానివలన అనేక నష్టాలున్నాయి. అనేక యిబ్బందులున్నాయి. ప్రజలలో తీరనిఅసంతృప్తి కలుగుతుంది. కనుక ఆవిధంగా రాకుండా చేస్తారని ఆశిస్తున్నాను. ఈనాడుప్రజలపై హెచ్చు భారమున్నది. సేల్సుటాక్సు భారం సామాన్య ప్రజలపై ఎక్కువగా ఉంటుంది. ఇంగ్లండ్‌లోగాని, ఫ్రాన్స్‌లోగాని, అమెరికాలోగాని వారి నేషనల్ ఇన్‌కం హెచ్చుగా వుండడం వలన సేల్సుటాక్సు పెంచినప్పటికి వారు దానిని బర్డెన్‌గా ఫీల్ కారు. కాని, ఇక్కడ మన పర్ కాపిటా ఇన్‌కం చాలా తక్కువగా వుండడం వలన సేల్సుటాక్సు ఏమాత్రం పెరిగినప్పటికి అది ప్రజలకు చాలా భారంగా పరిణమిస్తుందని మనవిజేస్తున్నాను. ఆర్థిక మంత్రి గారు యీ విషయాన్ని తప్పకుండా దృష్టిలోకి తీసుకుంటారని ఆశిస్తున్నాను. మోడరేట్ టాక్సేషన్ ఎప్పుడూ మంచి పద్ధతి. టాక్సేషన్ ఎప్పుడూ మితి మీరిన విధంగా వుండకూడదు. మోడరేట్ టాక్సేషన్ వలన దేశంలో మొరాలిటీ కూడ దెబ్బ తినకుండా వుంటుంది. ఎక్సెస్ టాక్సేషన్ వలన ప్రజలలో మొరాలిటీ దెబ్బతింటుంది. స్టాండర్డ్స్ పడిపోతాయి. ఇవేజన్ వస్తుంది, కరప్షన్ పెరుగుతుంది, హెరస్‌మెంట్ వస్తుంది. ఇంకమనంఎవరికొరకు ఎందుకొరకు ఈ రాజ్యపాలన చేస్తున్నామనే ప్రశ్న వస్తుంది. ఇవేజన్‌కు, హెరాస్‌మెంట్‌కు, కరప్షన్‌కు మనమెప్పుడూ అవకాశమివ్వకూడదు. స్టాండర్డ్స్, మొరాలిటీ దెబ్బతినే విధంగా మన పన్నులు వుండకూడదు. అందువలననే మోడరేట్ టాక్సేషన్ ఎప్పుడూ మంచి పద్ధతి అని నేను యింతకుముందు మనవిజేశాను. ఎక్సెస్ టాక్సేషన్ వలన యివన్నీ తప్పకుండా వస్తాయి. టాక్సేషన్ పద్ధతులు ఎప్పుడూ దూరదృష్టితో అమలు జరపవలసి వుంటుంది ఎక్స్‌ట్రార్డినరీ అవసరాలేమైన వస్తే వాటి కొరకు టెంపొరరీగా సర్‌చార్జి కలెక్షన్స్ వంటివి జరుపవచ్చు. కానిని దానిని పర్మినెంట్ మెజర్‌గా అమలుజరుపకూడదు,

పర్మినెంట్‌గా చేసినట్లయితే దానినుండి మనము తిరిగి విడివడని పరిస్థితులు ఏర్పడుతాయి. ఒకసారి టాక్సేషన్ పెంచినట్లయితే వెంటనే అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్‌ను కూడ పెంచవలెయుననే భావం పుడుతుంది. 1960-61వ సంవత్సరాన్ని ఒకసారి గమనించండి. ఆ సంవత్సరములో ఎక్సెస్ టాక్సేషన్ వలన ఏడు కోట్ల రూపాయలు వచ్చాయి. వెంటనే దాని మేరకు అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్ కూడ పెరిగిపోయింది. ఆవిధంగా సివిల్ అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్ పెరగడం అసలు దాని యొక్క లక్షణమే అవుతుంది. ఒకసారి యీ సివిల్ అడ్మినిస్ట్రేటివ్ కాస్ట్‌గనుక పెరిగినట్లయితే దానిని యింక ఎప్పటికీ తగ్గించలేము. డెమొక్రాటిక్ సొసైటీలో మనం మసులుతున్న యీ సమయములో ప్రెషర్స్ ఎప్పటికప్పుడు పెరుగుతాయిగాని తగ్గవు అనే విషయం గుర్తించాలి. కనుక వేసే ప్రతి అడుగును మనం జాగ్రత్తగా, అన్ని విషయాలు గమనించి, దూరదృష్టితో వేయవలసి వుంటుంది. లేకపోతే మనమెప్పటికీ యీ విషస్ సర్కిల్ నుండి బయటపడలేని ప్రమాదము ఏర్పడుతుంది. ఈ విషయాలను నేను దియొరెటికల్ పాసిబులిటీస్‌గా చెప్పడం లేదు. గత పది సంవత్సరాలలో ఢిల్లీలో అయితేనేమి, ఇక్కడ అయితేనేమి జరిగిన చరిత్రను చూసి చెబుతున్నాను. అయితే ఏవిధంగా వీటిని మనం తగ్గించుకోనవచ్చునని వారు ప్రశ్నించవచ్చును. ముందు తగ్గించడానికి మనసు వుంటే తప్పకుండా తగ్గించుకొనవచ్చునని నేను మనవిజేస్తున్నాను. అందుకు అనేక పద్ధతులున్నాయి. నలుగురి సలహాలనుతీసుకోనడం, నలుగురితో సంప్రదించడం అనేమనప్రభుత్వం ముందుగాఅలవరుచుకోవాలి, ఇప్పుడు సంప్రదించడంలేదా, సమావేశాలు ఏర్పాటు చేయడం లేదా అనవచ్చును. చేస్తున్నారు. ఈ నాడు ఢిల్లీలోగాని, యితర చోట్ల గాని సమావేశాల సంఖ్య పెరిగినది. అయితే వారిలో వారే సంప్రదింపులు జరుపు కుంటున్నారు. తప్ప ఇండిపెండెంట్ ఒపీనియన్‌కు అవకాశం యివ్వడం లేదు. ఆపద్ధతిని మార్చుకోవాలి. కొత్త పద్ధతులను అలవరుచుకోవాలి. ఇతరులు అవలంబించకపోతే ముందరగా కొత్త పద్ధతులను మనం అమలు జరుపుదాము, ఎప్పుడైతే టాక్సేషన్ మోడరేట్‌గా మితిమీరకుండా వుంటుందో అప్పుడు ప్రజలలో నైతిక బలం పెరుగుతుంది. ఒడుదుడుకులు వస్తే సర్దుకునే శక్తి వస్తుంది. నేషనల్ స్టామినా హెచ్చు అవుతుంది. సంతృప్తి వస్తుంది. అప్పుడే ప్రభుత్వం కూడ సక్రమంగా పరిపాలన చేయడానికి అవకాశం కలుగుతుందని మనవిజేస్తున్నాను.

ప్రజలలోని ప్రతిరక్తపు అణువు, ప్రతి బొట్టు ఎంతవరకు తీయగలమో అంతవరకు తీసుకొని—ప్రతి దమ్మిడీ ప్రభుత్వమే తీసుకొని వ్యవహారం చేస్తామనుకుంటే దానివల్ల ప్రభుత్వానికి నష్టమే వస్తుంది కాని సత్తువ మాత్రం రాదని మనవి చేస్తున్నాను. ఇది కేవలం ఒక్క హైదరాబాదు విషయమేకాదు. ఢిల్లీ ప్రభుత్వం వారు కూడ గమనించవలసిన అవసరం వున్నది. గత పది సంవత్సరాల నుంచీ కూడ ఎకనామిక్ పాలసీస్ అన్నీ కూడ చాలవరకు యిబ్బంది స్థితిలోనే వుండడానికి కారణం లాంగ్ రేంజ్ దృష్టి ఎక్కడాకూడ లేకుండా, ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం అప్పో ఏదో చేసేసి ముందుకు పోదామనే పద్ధతిలో చేస్తుండడమే, మేము క్రిందటి సంవత్సరం కూడ చెప్పాము. తిరిగి యిప్పుడు కూడ చెబుతున్నాము. వేస్టేజ్ లేకుండా చేయడానికి ప్రభుత్వం యత్నం చేసున్నదా అని అడుగుతున్నాను. వేస్టేజ్ చాలా జరుగుతోంది. ఇంత, అంత కాదు, చెప్పడానికి వీలులేనంతగా వేస్టేజ్ జరుగుతున్నది. దీనికి అనేకమైన తార్కాణాలున్నాయి. ఎస్టిమేట్స్ కమిటీల రిపోర్టులు, పబ్లిక్ అక్కౌంట్సు కమిటీల రిపోర్టులు చూస్తే తెలుస్తుంది. కొంతవరకు ఒక పని చేస్తారు, కాదనుకుంటే, అప్పటికి కొంతవరకు ఖర్చు చేసినా సరే. మానేస్తారు. రామచంద్రపురం హెవీ ఎలక్ట్రికల్ ప్లాంట్ గురించి కొంత డబ్బు ఖర్చుచేశారు. తరువాత మానేస్తామన్నారు. ఢిల్లీ ప్రభుత్వానికి ఎక్కడా యీగ కొట్టినట్టుకూడ కనుపించడం లేదు ఇక్కడ పెద్ద ఆందోళన వచ్చింది, దానితో తిరిగి యిస్తామంటున్నారు. దీనినిబట్టి వారి మనస్సులో వేస్టేజిని ఆపుదామనే ఉద్దేశం ఎక్కడా వున్నట్లు కనుపించదు ఏదో చేశారు. తిరుచినాపల్లి వారినుంచి కొంత ప్రెషర్ వచ్చింది. సరే యిది స్క్రాప్ చేదాం అన్నారు. అదెట్లా అంటే లేదు యిక్కడే వుంచుతాము అన్నారు. మళ్లదీనికి కాన్ఫరెన్సులు, ట్రావెలింగ్ అలవెన్సులు—ఇవన్నీ వారికి చిన్న మొత్తాలుగా కనుపిస్తాయిగాని అనేక విషయాలలో యీ మాదిరిగా జరుగుతూంటే మనం దానిని వేస్టేజి అంటాము. ఆ టెండెన్సీ టు వేస్టేజి—ఆ లక్షణం తగ్గించకపోతే డబ్బు యిచ్చినా ప్రయోజనం లేదు. ప్రజలు బాధలు పడుతున్నారనే సంగతి నాకెంత తెలుసునో అంత మంత్రి గారికి కూడ తెలుసు. అయితే, యిది ప్రభుత్వం ధర్మం, ప్రభుత్వమైన తరువాత డబ్బు వసూలు చేయాలి అంటారు. మంచిదే, వసూలు చేయాలి కాని రెండవ ధర్మాన్ని కూడ ప్రభుత్వం పాటించాలి. ప్రభుత్వం ప్రజలనుంచి తీసుకున్న

డబ్బు నీతిగా, వేసేజి లేకుండా ఖర్చు అవుతున్నదా అనేది కూడా చూడాలి. 20 ఏండ్లకోసం వేసిన సిమెంటు రోడ్డుగాని, 80—90 ఏండ్లకోసం వేసిన బిల్డింగ్స్ మంచి స్పెసిఫికేషన్స్‌తో, హైయస్ట్ కాంట్రాక్ట్ రేట్స్ యిచ్చిన తరువాత ఆ బిల్డింగ్స్ బిల్డింగ్స్‌గా వుంటున్నాయా, రోడ్డులు పాడై పోకుండా వుంటున్నాయా డామ్స్ డామ్స్‌లా వుంటున్నాయా అనేదికూడ చూడాలి. డబ్బు వసూలు చేయడం ఒక ధర్మం దానిని సద్వినియోగం చేయడంకూడ అంతకు ద్విగుణీకృతమైన ధర్మమని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం యీ ధర్మాన్ని బిద్ధకించి వదిలేస్తే తప్పు మార్గాలు ఏర్పాటై, దేశం అధోగతి పాలవుతుందని వేరే చెప్పనక్కరలేదు. అయితే నేను ఏదో సూత్రాలమాదిరిగా చెబుతున్నానని వారు అనవచ్చు. ప్రతిరోజు ఉదయం ప్రభుత్వంలోవున్న ప్రతివారు యీ నాడు అందరూ ఒప్పుకుంటున్న కరప్షనును తగ్గించడానికి ఎంతవరకు యత్నం చేశాము అని చూచుకోవాలి. ప్రభుత్వంలో దుబారా ఖర్చును తగ్గించడానికి ఎంత ప్రయత్నం చేశామో ఒక డైరీమాదిరిగా వ్రాసుకొని ప్రతి రోజు చూచుకోవలసియున్నది. మన ఎంగేజిమెంట్ షెడ్యూలు ఉన్నమాదిరిగా వ్రాసుకొని యత్నం చేసినట్లయితే 3 ఏండ్లకైనా ఒక వరవడికి వస్తుంది. ఇప్పుడు ఆర్థికమంత్రిగారికి ఒక విషయం చెబుతాను దేశంలో పబ్లిక్ వర్క్స్‌మీద హెచ్చుగా ఖర్చు—60 పర్సంట్-70 పర్సంటు వరకు వుంటున్నది. ఇంజనీర్లను క్వార్టర్లీ సేట్‌మెంట్ ఆఫ్ ప్రోగ్రెస్ యివ్వమని అడగండి. మేము ఇదివరకు అడిగాము. అప్పుడు మాకు సత్తువలేదు. వారు ఇవ్వలేదు. ఇప్పుడు వారు సత్తువైన ప్రభుత్వంలో వున్నారు కాబట్టి తప్పకుండా క్వార్టర్లీ స్టేట్‌మెంట్ ఆఫ్ ప్రోగ్రెస్ ఆఫ్ వర్క్స్ అడుగవలసియున్నది, ఎంత డబ్బు వచ్చింది, ఎంత మెటీరియల్ వచ్చింది. ఎంత డిస్బర్స్ చేశాము అనేవి చూచినట్లయితే తెలుస్తుంది. అక్కౌంటు-జనరల్ చాలబాధపడి అడిగారు. అప్పుడు ఇంజనీర్లు యివ్వడానికి యిష్టపడలేదు, యిస్తే మేము పని చేయలేము. మా మీద యీవిధంగావుంటే మేము ఎక్కడ పని చేస్తాం అన్నారు. ఇట్లాగే అయితే దేశం అంతాకూడా తప్పుడుమార్గములోకి వెడుతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు మంచి పటుత్వంగల ప్రభుత్వం వుంది కాబట్టి పూర్వకాలంలో అక్కౌంటు జనరల్ చెప్పిన పద్ధతి ప్రకారం క్వార్టర్లీ స్టేట్‌మెంట్ ఆఫ్ ప్రోగ్రెసు తప్పకుండా తెప్పించుకోవాలి. ఇదేమీ మహా కష్టమైన పనికాదు. ప్రతిరోజు వారి అక్కౌంట్సు వుంటూనే వుంటాయి. క్వార్టర్లీ

సేటుమెంట్సు యిచ్చినట్లయితే చెక్ చేసుకోడానికి మనకూ, వారికీకూడ వీలవుతుంది. చెకింగ్ లేకపోవడం వల్ల ఏమి జరుగుతుందో—పాతదే అయినా—ఒక ఉదాహరణ చెబుతాను. 1951 ఏప్రిల్ — ప్రిపార్టిషన్ డేస్‌లో తుంగభద్రకు ఖర్చు ఎంత అని ఫైనల్ ఎస్టిమేటు అడిగితే మద్రాసు సైడున 17 కోట్ల రూపాయలన్నారు. 1953 లో పార్టిషను అయిన తరువాత 23 కోట్లు అన్నారు. రెండేళ్లలో వర్కు అంతా కంప్లీటు అయిపోయినతరువాత 5 కోట్లు ఎట్లా పెరిగిందో జవాబు లేదు. చెకింగ్ ఎక్కడా జరగటం లేదు. ఇప్పుడుకూడ దగ్గర దగ్గర అదేవిధంగా జరుగుతోంది. ఇయర్లీ ప్రోగ్రెసు కాదు క్వార్టర్లీ ప్రోగ్రెస్ రిపోర్టుకోసం తప్పకుండా మంత్రిగారు అడగవలసియున్నది. అట్లాచేస్తే అవి తప్పకుండా మనకు డివిడెండ్సు పేచేస్తాయి. వారు కొద్దిమంది గుమాస్తాలు ఎక్కువ కావాలంటే — అసలు అక్కరలేదు — కొద్దిమందిని అదనంగా వేసి అయినా సరే యీ పని చేసినట్లయితే బాగుంటుంది. మనం ఒక రూపాయి ఖర్చుచేస్తే పది రూపాయల మిగులు కనుపిస్తుందని మనవి చేస్తున్నాను. దుబారా ఆపడం కోసం నాకు తోచిన విధంగా మనవి చేశాను. మనకు ఎంత ఆస్థి వున్నది. ఆస్థికి తగిన అప్పులు చేస్తున్నామా లేదా అనేదికూడ చూచుకోవాలి. మేము చూస్తున్నాము. అకౌంటు—జనరల్ వున్నాడు, ఫైనాన్సు డిపార్టుమెంటు వున్నది అంటారు. కాని వారిదృష్టికి మా దృష్టికి దూరం ఏర్పాటైవున్నది. 311 కోట్లు రూపాయాలే కదా. ఏమీ ప్రమాదంలేదు, 118 కోట్లు యీ సంవత్సరం వస్తుంది. పెద్దకష్టంలేదు అని వారు అనుకోవచ్చు. కాని మనం ఈ సంవత్సరం యిచ్చుకోవలసిన 27 కోట్లు యిచ్చుకోలేక పోతున్నాము. సర్‌ప్లస్‌నుంచి అప్పుతీర్చుకోడానికి వీలులేకపోతుంది పన్నులవల్లవచ్చినఆదాయంలో అప్పులో 50 శాతం అయినా తీర్చుకోలేకపోతే అప్పుభారం హెచ్చు అవునదనే సంగతి గ్రహించాలి. ఇక్కడేకాదు, ఢిల్లీలోని వారుకూడా గ్రహించవలసియున్నది. లేకపోతే మనం రాను రాను జాతిని—ఇక్కడ అందరికీ తెలిసిన మాటే అయినా కఠినమైన మాట వాడడం యిష్టంలేక—కలలో పెట్టుతున్నామని మనవిచేస్తున్నాను. శ్రీరామమూర్తిగారు చక్కటి ఉపన్యాసం చేశారు. మనకువున్న రాబడి. బాక్‌వర్డ్‌నెస్ గురించి చెప్పారు. యిటు మా మిత్రులు శ్రీకృష్ణ వర్మగారుకూడ చెప్పారు. ఇప్పుడున్న టాక్సేషన్ పెర్‌హెడ్ చూచినట్లయితే పాపులేషన్ బేసిస్‌పైన బడ్జటు ఫిగర్‌డివైడుచేస్తే 35 రూపాయ

లని తేలుతోంది. ఆల్ ఇండియా యావరేజి 24—25 రూపాయలుంది. ఏవరేజి కంటె మన రాష్ట్రంలో ఎక్కువవుంది. మనది ఎక్కువ వుంది, చాలవిలువైన రాష్ట్రం అవవచ్చు. కాని యీ పన్నుల భారం భరించడం చాలకష్టం, పర్ కాపిటా ఇన్‌కం తక్కువ అయిపోయినప్పుడు—1962లో నేషనల్ ఇన్‌కం పర్ హెడ్ 327 రూపాయలని వ్రాశారు. 1948 లెక్కల ప్రకారం 292 రూపాయలు. మనకు 200 రూపాయలు కూడా లేదు, రాబడి అటువంటప్పుడు ప్రతి దమ్మిడీ టాక్సుకూడ భారం అయిపోతుంది. ఉదాహరణకు పల్లెటూళ్ళకు వెళ్ళిచూసి నట్లయితే గోడలు పడిపోతూవున్న యిళ్ళసంఖ్య చాలవుంది, ప్రజలు బాగు చేయించుకోలేక పోతున్నారు. పెద్దవారికోసం వచ్చేకొద్దిమంది తెల్లగుడ్డలు వేసు కొని వుంటారు.

(*Mr. Deputy Speaker in the Chair*)

జన సామాన్యం లోకి పోయిచూస్తే, విశాఖపట్టణం పల్లెటూర్లకు వెళ్లితే పడి పోతున్న ఇళ్లు, ఖాళీ అయిపోతున్న ఇండ్లస్థలాలు చాలహెచ్చుగా ఉంటున్నాయని మనవి చేస్తున్నాను. ఇంతేకాక క్రొత్త ఇండ్లు వేస్తున్నప్పటికీ కొంచెము పెద్ద వైన పాత ఇండ్లను maintain చేసుకోలేక crumble అయిపోతున్న ఇండ్లు పట్నవాసాలలో చాలా కనిపిస్తున్నాయి. రాబడియెప్పుడైతే తక్కువవుతుందో పన్నుభారం ఏ మాత్రం హెచ్చు అయినా భరించడం కష్టమవుతుంది. ప్లానింగు కమీషనులోని ఆర్థిక శాస్త్రజ్ఞులు చాల హెచ్చుగా వ్రాశారు. అమెరికాదేశంలో 11% వరకు taxation ఉంది. ఇండియాలో 8% మాత్రం ఉంది. కాబట్టి హెచ్చు చేయవలసినదని వ్రాశారు. వారికేం వారు వ్రాస్తారు. ప్లానింగు కమిషనువారు పెద్ద బిల్డింగులలో కూర్చొని 11% వరకు పెంచండి అని వ్రాస్తారు. ఆర్థిక గ్రంథాలు ఏమి చూసినప్పటికీ 10% of the national property పన్ను క్రింద పోవడం హెచ్చు, భరించలేరని వ్రాస్తారు ఆధునిక శాస్త్రజ్ఞులు. ఢిల్లీలో ఉన్నవారంతా 11% ఏమిటి, 15 వరకు వెళ్ళిపోవాలని అంటారు. వారిమాట నమ్మవద్దని మనవి చేస్తున్నాను. మనం కొంచెం ధైర్యంగా ఉండాలి. ప్లానింగు కమీషనువారు తాత్కాలికంగా ఒత్తిడివల్ల వేరే అవసరాన్ని బట్టి వ్రాస్తూ ఉంటారు. దానిని నమ్మితే ఇదిగో ఇప్పటి యీ స్థితిలోకే వస్తాం. అప్పులపాలై, రాబడి హెచ్చుకాకుండా ఉంటాం. ప్రపంచంలో బంగారం అంతా తమ దగ్గర ఉంచుకున్న అమెరికా దేశంలోని తలసరి రాబడిని లెక్క వేసుకుని ఇండియాలో

పన్ను చాలా తక్కువగా ఉందని చెబుతారు. 7.8% ఉన్నదానిని హెచ్చుచేయడం వల్ల యిబ్బంది అవుతుంది. ఆంధ్ర ప్రదేశ్ వారే కాక అన్ని రాష్ట్రములలోని ఆర్థిక మంత్రులు మూావన్మంది కలిసి చర్చ చేసి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెస్తారని ఆశిస్తాను. దూరదృష్టితో వ్యవహరించకపోతే, cost of living హెచ్చు అయితే బ్రతకడం కష్టం అయిపోతుంది. పన్నులు హెచ్చువేస్తే ఎక్కడెక్కడ ఏ దెబ్బ తగులుతుందో తాత్కాలికంగా ఎవరయినా చెప్పినదానిని బట్టి ఏదయినా చేస్తే రిపర్కషన్సు ఏమి వస్తాయో తెలుసుకొన్నవారు చాలతక్కువ. "ఇంక మీకేనా తెలుసును ?" అంటారు. మాకూ తెలియదు. కొంతమందికి కొన్నిసంగతులు తెలుసును. అందుచేతనే మనం సమావేశమై ఒకరితో ఒకరం సంప్రదింపులు చేసుకోవడం. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయిగారు ఇండియాలోని గోల్డు అంతా నాశనం చేశారు. పూర్వం దండకుడు అనే వాడు సస్యశ్యామలమైన భూమిని అరణ్యం కమ్మని శపించాడట. అది దండకారణ్యం అయిపోయింది. ఏమయినా ఇది ఆలోచించి చేసినదా ? ఎవరైనా బంగారంయొక్క క్వాలిటీని రెడ్యూసు చేసుకుంటూరా ? అయితే దీని విషయమై వేరే డిస్కషను ఉంది కాబట్టి అట్టే దీనిలోకి వెళ్ళడంలేదు. ఒక ఆర్డరు పాసు చేసేసరికి నగల క్రింద ఉన్న బంగారం డెవలప్‌మెంటుకి పనికి వస్తుందనే slogan తీసుకొనిచేస్తే ఏమి అవుతుంది ? ఇటుపైన గోల్డు ఉండదు. ప్రతిష్ట ఉండదు. అమెరికాకి ఉన్నప్రతిష్ట ఏమిటి ? వారివద్దనున్న తుపాకులు, ఎయిరోప్లేనులు, ఫైటింగు ఫోర్సులు, అస్త్రాలు యివేమీ కానేకావు. వారిని back చేస్తున్న గోల్డు కారణం. ప్రపంచంలో ఉన్న గోల్డులో సగానికి పైగా వారికి ఉంది. అందుచేత ప్రతిష్ట ఉంది. ఒకఆర్డరు ఆర్థిక మంత్రి పాసుచేస్తే కోటిమంది ఆర్టిసాన్స్‌కి జీవనోపాధి లేకుండా చేశారు. ఎమర్జెన్సీలో ఉన్న లక్షణమే అది. ఎమర్జెన్సీ సరిగా బుద్ధిని వెళ్లనీయదు. బుద్ధి వెళ్ళనీయని రోజులలో తొందరపాటు ఆర్డర్సు పాసుచేసే యిప్పుడున్న యిబ్బందిలో ఉన్నారు. బీగంపేటలో 100 మంది ఉపవాసం చేస్తున్నారు. జీవనోపాధి లేదని. అందుచేత ఆర్థికమంత్రిగారు పన్నులను వేసుకుంటూపోతే social effect ఏమిటని ఆలోచించాలి. Purse effect ఒకటే చూసుకుంటే లాభం లేదు. సోషలాజికల్ దుర్గుణాలు ఏమి వస్తాయని ఆలోచించితే అందరికీ సమంజసముగా ఉంటుంది. దేశానికి శ్రేయస్కరంగా ఉంటుంది.

Public debt విషయమై ఆర్థికమంత్రిగారు చెప్పారు. ఈ సంవత్సరం కంటె వచ్చే సంవత్సరానికి 311 కోట్లకు వెళ్లుతుంది. Public debt హెచ్చు అవుతున్నది. దీనికి పద్ధతి ఎలాగో తెలుసుకోవడం చాలకష్టం. Public debt భారం తగ్గించడానికిచేసే స్కీములు re-productive గా ఉండాలి. Economic schemes అమలు చేసుకుంటే భారం తగ్గించడానికి వీలుంది. Productivity లేకపోతే డెమోక్రాటిక్ పెర్సిషర్సుకు లోనైపోయి ఆర్థికసూత్రాలను పాటించక పోతే దెబ్బ తింటాం. Economic schemes అంటే capital, working charges 4% interest, ఇవన్నీ కలుపమని పూర్వ మోస్తరుగా చెప్పడం లేదు కాని maintenance charges, interest అయినా pay చేయలేని స్కీములు వేస్తే ఈ రోజున మిత్రులకు సంతోషం కలుగచేసిన వారం అవుతామేమో గాని మొత్తం దేశానికి నష్టం అవుతుంది. ప్లానింగు కమీషనువారు మన irrigation potentiality ని వాడుకోవడం లేదన్నారు. మనకు రిసోర్సెస్ వున్నప్పుడు సరిగా వాడుకుని రాబడివచ్చేటట్లు చేసుకోవాలి. Unproductive schemes వేసుకొని వెనుకబడిన ప్రాంతం కదా అని చేస్తున్నామంటే వెనుకబడిన ప్రాంతం ఇప్పుడు బాగా ఉన్నప్రాంతం రెండూకూడా వెనుకబడిపోతున్నాయి. బాగా వున్నప్రాంతంలో బాగా పండించి చౌకగా అవతలవారికి యిస్తే అది లాభిస్తుంది. తరువాత రానురాను కొంతవరకు పుష్టివచ్చిన తరువాత వెనుకబడిన ప్రాంతంలో uneconomic schemes అయినా పెట్టవచ్చు. కాని రెండూ వెనుకబడిన ప్రాంతాలుగాచేసే economics గాని ప్లానింగుగాని అనుసరిస్తే యిప్పుడున్న అవస్థ యింతకంటె పదింతలు దురవస్థ అయిపోతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు public debt లో నాగార్జున సాగర్ interest కలిసినదని interest amount లో చెప్పారు. నాగార్జునసాగర్ interest ఎంతో చెప్పలేదు. అది నాలుగైదు సంవత్సరాలు ఆలోచించారు. ఇంత శాతమని పెటిలు చేశారు. ఎంత శాతము నిర్ణయించారో వ్రాస్తే బాగుండేది. ఆరంభంలో "The economic conditions in the country which are already difficult since the beginning of the Third Five Year Plan have been rendered very acute due to the declaration of national emergency" అన్నారు. తరువాత పేజికి వచ్చేసరికి optimism

"However it may be briefly stated that the general economic situation during the year 1962 in Andhra Pradesh was satisfactory'' అక్కడ difficult అని యిక్కడ satisfactory అంటే difficult గా ఉండడమే satisfactory అనడం ఎలా వ్రాసారో, ఎంత వరకు satisfaction వచ్చిందో కొంతవరకు జవాబులో explain చేస్తే సంతోషం. వ్యవసాయోత్పత్తి బాగా అభివృద్ధి చెందినదని వ్రాసారు. 1960-61 సంవత్సరంకంటె 1961-62 సంవత్సరంలో మూడు లక్షల తొంభై యారువేల ఎకరాలు హెచ్చు సాగయినదని లెక్కలు చెప్పారు. అందులో పండినది లక్ష టన్నులు మాత్రమే. మామూలుగా ఎకరానికి టన్ను అక్కరలేదు. ½ టన్ను అయినా రాకుండా ఉంటే మనంపెట్టిన డబ్బు అంతాదండుగ అయిపోతుంది. ప్లానింగు శాఖవారు వ్యవసాయశాఖవారు కనిపెట్టినట్లు మూడులక్షల తొంభై యారువేల ఎకరాలకు లక్ష టన్నుల ధాన్యం అభివృద్ధి చేశామంటే అది చాల కష్టమైన వ్యవహారం. పూర్వకాలం pre-partition రోజులలో ఆంధ్రప్రాంతంలో ఎకరానికి 800 పౌండ్ల ధాన్యంకంటె రాదనే వారు. ఇప్పుడుకూడా అదే స్థితిలో ఉంటే ఖర్చు అంతావ్యర్థం అవుతుంది. వ్యర్థమైన ఖర్చు క్రింద అప్పులు చేస్తున్నాం. వడ్డీలు యిచ్చుకుంటున్నాం. ఇటువైన ఆ వ్యర్థం చేయకూడదని మనవి చేస్తున్నాను. Pesticides గురించి మాట్లాడుతూ దేశంలో చాలవరకు పంటలు తగ్గిపోవడానికి pests కారణమనీ 25 వేల ఎకరాల మీద pesticides వేశామని వ్రాశారు. అంటున్నారు. 25 వేల ఎకరాలు చాలబాగా కనిపిస్తవి. కాని Rice క్రింద ఎన్ని లక్షల ఎకరాలున్నవో ఆలోచించండి. గోదావరి దగ్గర 11 లక్షల ఎకరాలు. కృష్ణాదగ్గర 12 లక్షల ఎకరాలు మిగిలిన చోట్లతో కలిపితే దగ్గర దగ్గర కోటి డెబ్బది యైదు లక్షల ధాన్యం పంటఉంది. ఇంత పెద్ద పంటలో 25 వేల ఎకరాలకే pesticides వేశామంటే అది హెచ్చు కాదని మనవి చేస్తున్నాను. నీటిసప్లయి లేక, late rains వల్లకానీయండి pests వల్ల కూడా పంట తగ్గిపోతుందని అందరికీ తెలుసును. ప్రాముఖ్యత తెలియదని కాదు. కాని చాల complacent గా ఉన్నారని మాత్రం మనవి చేస్తున్నాను. 4 లక్షల ఎకరాలకు ఒక టన్ను పంట మాత్రమే పెరిగినట్లయితే మనము చాలా ఇబ్బంది అయిన స్థితిలో వున్నామన్న మాట. జనాభా బాగా పెరుగుతోంది. ఈ విషయములో శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. నూతులస్కీముయొక్క అభివృద్ధి గురించి చెప్పారు. బాగానే వుంది. ఇది వరకు 750/- లు ఇస్తున్నారు. అసలు ఇందులో

ఎంతరైతుకు పెడుతున్నది. నిజముగా ఎంత వినియోగిస్తున్నదీ మంత్రిగారికి తెలుసు. వారికి రిపోర్టులు వస్తూవుంటాయి. స్నేహితులు వచ్చిచెప్తూ వుంటారు. అయితే రు 750/లు చాలదు అని రు 2000/-లకు హెచ్చు చేస్తామని అంటున్నారు. రు 750/- లు చాలలేదని, రు 2000/- లు ఖర్చు అయినదని, నుయ్యి finish కాలేదు. అందుచేత write off చేయవలసినదిగా aplications రావడము చేత డిపార్టుమెంటువారు భ్రమించి 2 వేలకు హెచ్చుచేస్తేబాగుంటుంది. న్యాయముగా వుంటుందని భావించివుంటారు. ఆసలు ఈ రు 2000 ఖర్చు అవుతున్నదా, అసలు ఈ రు 2000/ లు రైతుకు అందడము లేదు. రు. 750/ లు ఇచ్చిన చోట రు 500/- ల కంటె ఎక్కువ వెళ్ళడము లేదు. అందరికి తెలిసిన open secret కాబట్టి ఆ విధముగా కాకుండా మరొక విధముగా ఇచ్చే ఏర్పాటు చేయించి 2 వేలు రైతుకు ఇవ్వండి నిజముగా ఈ డబ్బు రైతుకే వెళ్ళినట్లయితే రు 2000/- లు అక్కరలేదు. రు 1500/— సరిపోతుంది. ఇచ్చిన డబ్బుతో త్రవ్వే మోస్తరు గాను త్రవ్విన నుయ్యి ఉపయోగపడే విధముగాను ప్రభుత్వము ఏర్పాటు చేస్తే ఈ డబ్బు దండుగ అవదు. కాని బడ్జెటు సమయములో మిత్రులు సంతృప్తి కరముగా ఇంటికి వెళ్ళడము కోసము ఈ proposals పెడుతున్నాము అని సంతృప్తి పడవద్దని మనవి చేస్తున్నాను. బడ్జెటును వ్రాసుకొనడములోకూడ కొన్ని వింతలు వుంటూవుంటాయి. Land Revenue కి సంబంధించి 1961-62లో రు 10 కోట్లు అని వున్నది. 1962-63 లో రు 12 కోట్లుపై చిల్లర వస్తుందని వ్రాశారు. Land Revenue enhancement bill మన దగ్గర వుంటూవుండగా 2 కోట్లు హెచ్చు అవుతుందని వ్రాశారు. కాని 5 కోట్లు హెచ్చుఅవుతుందని అక్కడక్కడ చెప్పాము కదా అని అన్నారు. బడ్జెటులో ఎందుకు వ్రాయలేదు, రెవెన్యూ బడ్జెటులో వ్రాయడము మానివేసి miscellaneous account లోకి తీసుకొని పోయారు. అది గమనించాలి. Land revenue enhancement వల్ల వచ్చే 5 కోట్ల రూపాయలు కలపకుండా 52 వ demand క్రింద miscellaneous లో వ్రాశారు. అది ascertain చేయలేము కాబట్టి miscellaneous లో చూపించాము అని అంటారు. Ascertain చేయలేకపోతే ఇంత foresee చేస్తున్నాము అని బడ్జెటులో కలపాలిగాని ఇలా చేయడము న్యాయము కాదు .Land revenue అనేది important item. గత సంవత్సరం చర్చలు వచ్చినవి. కాబట్టి చూశాను కాబట్టి బడ్జెటును వ్రాసేవారు జాగ్రత్తగా వుండాలని మనవి 5 కోట్లు పన్నులు వేస్తున్నాము. కాబట్టి 10 కోట్లనుంచి 15 కోట్లు వేస్తున్నాము.

ఇంత మొత్తాన్ని foresee చేశాము అని వ్రాయాలి. ఈ వ్రాయడము మరొక డిమాండులో వ్రాశారు. Land revenue ని విడిచిపెట్టి మంత్రిగారికి ఫరవా లేదనుకోండి. వారికి కాగితాలు సరిగా వస్తూవుంటాయి. మాలాంటి వారకిచాల కష్టమవుతుంది. ఈ బడ్జెటు చదువుకొనడము చాల చిన్న వ్యవహారములాగ కన్పిస్తోందని మనవి చేస్తున్నాను. పుస్తకాలు మాకు చాలా ఇస్తారు. దానికి హెడ్డింగ్సు వ్రాయరు. గత సంవత్సరం మనవి చేశాను. ఇక్కడ మాకు ఇచ్చిన టైములో చూసుకొని మా కాలాన్ని వృధాచేసుకోవలసి వుంటుంది అది మంచిది కాదు. Index వ్రాయడము చాల అవసరము. అలాగే administration reports మానివేశారు. మంత్రిగారు చెప్పినది మేము చూసుకోనే దానికి అవకాశము చాలతక్కువగావుంది. ఇటువైన index లు లేని పుస్తకాలు ఎప్పుడూ publish చేయవద్దని ఇది చాలా అనాగరికత అయిన వ్యవహారమని మనవి చేస్తున్నాను. క్రిందటి సమావేశానికి ఈ సమావేశానికి మధ్య 3 విషయాలు జరిగాయి. River water dispute యొక్క పరిణామము గుల్హాటీ కమీషన్ రావడము ఒకటి, Heavy Electricals Factory విషయము ఒకటి. Gold order విషయము ఒకటి. Gold order విషయానికి ప్రాముఖ్యత వచ్చినది కాబట్టి 2 గంటలు చర్చిస్తున్నాము. రామచంద్రపురములోని Heavy Electricals Factory విషయములో ప్రజలు అందరు చాల తంటాలు పడ్డారు. Parliamentary delegation వారు చాలా తంటాలు పడ్డారు. మనకు తెలిసిన వెంటనే నిస్పృహతో కాళ్ళుచేతులు ఆడక వుండిపోయినా Parliamentary delegation శ్రీ. కె. యల్. రావుగారు. బూర్గుల రామకృష్ణరావుగారు మొదలైనవారు ప్లానింగు మినిష్టరు వద్దకుపోయి దీనినంతను అటునుంచి ఇటుతీసుకొని వచ్చిన సంఘటన చాల అపూర్వమైనది అని మనవి చేస్తున్నాను. వారందరికి నా కృతజ్ఞత, ముఖ్యమంత్రిగారు శ్రద్ధ తీసుకొని ప్రధానమంత్రికి వ్రాయడము జరిగింది. వీరిని అభినందించవలసినదే. 1951 అగ్రిమెంటు విషయము చాల కష్టముగా వుంది ఇందాక ప్రశ్నల సమయములో ఆ విషయముపై మాట్లాడుతూ ఉంటేనే కొంతవరకు వేడి ఉత్పత్తి అయినది. అసలు 1951 అగ్రిమెంటు ఏమయినట్లు? అది వుందాలేదా ? మన ప్రభుత్వము గట్టిగా పట్టుపట్టినట్లు తెలిసినది. వారికి నా ధన్యవాదాలు. 1951 అగ్రిమెంటు యొక్క basis ను మార్చదలచు కోలేదని అసెంబ్లీలో ఒక తీర్మానం pass చేయడము జరిగింది. ఆ తీర్మానము ఇండియా

గవర్నమెంటు ముందు వుంటూవుండగా గుల్హాతీకమిషను రిపోర్టు పట్టుకొని మంత్రిగారు ఇక్కడకువచ్చి మిగిలిన రాష్ట్రాలకు వెడుతున్నాము. మన ప్రభుత్వముయొక్క అభిప్రాయం చెప్పండని అడిగారు. గుల్హాతీ కమీషన్ రిపోర్టును publish చెయ్యరు. అసలు మాకు ఏమిటో తెలియదు. మా అందరికి చెప్పకుండా వారే ఆలోచించు కొంటాము అంటే ఇది small pig iron factory లాంటిదా ? నష్టము ఏమైనవస్తే ఆంధ్ర దేశము పోతుంది. ఆంధ్రదేశము పోయింది అన్నట్లయితే భారతదేశము యొక్క ఉదరము పోతుందని మనవి చేస్తున్నాను. ఇది narrow out look. ఇతర states యొక్క interests నాకువుంది అనడముకాదు. అలావున్నట్లయితే 1951 అగ్రిమెంటు మారకూడదు. ఇతర రాష్ట్రాల వారికి తెలియకపోతే బోధ పరచాలి. నచ్చచెప్పాలి. Increased Food supply కోసము 1951లో conference పెట్టారు. దానికోసం ఆ అగ్రిమెంటు పుట్టింది. మహారాష్ట్రులకు, మైసూరు వారికి గట్టిగా చెప్పాలి. దెబ్బలాడండని అనడములేదు. గట్టిగా ఉపన్యాసాలు ఇస్తే వస్తుందా అని అంటారు. రాదు. గట్టిగా కృషిచేయాలి అని మా మనవి. మన ప్రభుత్వము గట్టిగా నిలబడాలని మనవి చేస్తున్నాను. వారు మాటలు చెప్పి పడతోస్తారు. 3 రాష్ట్రాలు వచ్చారు, చూశారు. సంబంధము లేని 4వ రాష్ట్రానికి సంబంధం కల్పించారు. మద్రాసుకు వెళ్ళారు. అక్కడ 5, 6 రోజులలో decision చెపుతున్నాము అని అన్నారు. ఎలా చెపుతున్నారు. ఇది ప్రయివేటు ఆస్తులా ? Report publish కాలేదు. 1951 అగ్రిమెంటు విషయము ఏమి అయినదో చెప్పరు. మన మంత్రిగారు అడిగితే ఏమయినా చెప్పారా ? చెపితే మాకు చెప్పండని మనవి చేస్తున్నాను. 1951 అగ్రిమెంటును ఒప్పుకొంటున్నారా? అదితీసి వేస్తున్నారా? ఆ అగ్రిమెంటు విషయంమాట్లాడకండి అనివారి వాదము అది ఎంతన్యాయముగా వుందో చూడండి.చాల గట్టిగావుండాలి. గట్టి ఉపన్యాసాలు ఇస్తున్నాము అని వెక్కిరించి నందువల్లలాభంలేదు. ఉపన్యాసాల వల్ల గోదావరి, కృష్ణ నదులనీరు మిగలదని మాకు తెలుసు. ఇక్కడ కోటానుకోట్ల ప్రజలు వున్నారు. ఏ విధముగా వచ్చినది అందరికి తెలుసు - గవర్నమెంటు, legislature గట్టిగా లేకపోతే ఆంధ్ర ప్రజలకు strength వుందని మనవి చేస్తున్నాను. ప్రజలందరు మేల్కొని వున్నారు. తీవ్రమైన చర్యలు, ఆవేశాలు అక్కరలేకుండా వ్యవహారము జరగాలి కాని ఎవరూ మాట్లాడకండి. మాట్లాడితే

లాభములేదు. మనము సామరస్యముగా చేద్దాము అనే సామరస్యముగా ఏది చేసి నప్పటికి మనకు నష్టమురాక తప్పదు. మనకు నష్టమంటే ఇండియాకంతకు నష్టము. అసలు 1951 అగ్రిమెంటులో ఇచ్చినది మనకు సగము. సరే, అదికూడసరి పోక మన నాగార్జున సాగర్ ప్లాను 1/3rd wet, 2/3rd dry వేశాము. అటు వంటప్పుడు ఏమి సామరస్యం చేసినప్పటికి అన్నరసం తగ్గిపోతుంది. ఈ తగ్గినది దేశమునకంతకు తగ్గుతుందని మనవిచేస్తూ, గట్టిగా నిలబడాలని మనవిచేస్తూ, అధ్యక్షులవారికి నమస్కారాలు తెలుపుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. పున్నయ్య (పొందూరు):—అధ్యక్షా ! ఆర్థిక మంత్రిగారు తమ ప్రసంగంలోమన రాష్ట్రఆర్థికపరిస్థితిగురించి సమగ్రంగా విపులీకరించారు.దాపరికం లేకుండా మన ఎదుట అనేక విషయాలు చెప్పారు. అందుకు వారికి నా అభి నందనలు తెలియచేస్తున్నాను. మిత్రులు శ్రీకృష్ణగారు మాట్లాడుతూ ఏరియల్ సర్వే అని చెప్పారు. కాని అన్ని విషయాలను చూస్తే వారుచెప్పింది కరెక్టు కాదేమోనని నాకనిపిస్తోంది. ఏరియల్ సర్వేగా వుంటే ఏ విషయమూ చెప్ప కూడదు. ఆధోరణి వేరుగా వుంటుంది. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్పష్టంగా మన ఎదుట పెట్టడం ఏరియల్ సర్వేకాదని, ఫీల్డ్ సర్వే అని నేను చెబుతున్నాను. ఈ విషయాన్ని వారు అంగీకరిస్తారని నా అభిప్రాయం.

ఇక—మన రాష్ట్ర ప్రజలు రక్షణ నిధి విషయంలో బ్రహ్మాండమైన దేశ భక్తిని, త్యాగ నిరతిని ప్రదర్శించటం చాలా సంతోషంగా వుంది. ఒక్క నెలలో మనం అనుకొన్న టార్గెట్ reach అయ్యాము. మా శ్రీకాకుళం జిల్లావంటి వెనుక బడిన జిల్లాకూడా 15 రోజుల్లో 20 లక్షలు వసూలు చేసి దేశ రక్షణనిధికి సమర్పించటం జరిగింది. అన్ని జిల్లాలకు ముఖ్య మంత్రి, ఇతర మంత్రులు తిరిగి ప్రచారం చేశారు, ప్రజలను ఉత్సాహ పరచారు. అదృష్టవశాత్తూ మా జిల్లాకు రక్షణ నిధికోసం ఏ ఒక్క మంత్రి రాలేదు. అయినా అందుకు మేము నిరుత్సాహ పడలేదు. ఆ బాధ్యతను మేమే స్వీకరించాము. ముఖ్యంగా సమితి ప్రెసిడెంటులు, పంచాయితీ ప్రెసిడెంట్లు బ్రహ్మాండమైన కృషి చేశారు, ఐచ్ఛికంగా 26 లక్షలు రక్షణ నిధికి సేకరించటం జరిగింది. లచ్చన్నగారు కూడ నిర్బంధంగా వసూలు చేశారని అనరనే అనుకొంటున్నాను. రక్షణ నిధి వసూలు చేసే సమయంలో వారు ఇతర జిల్లాలలో వున్నవారి మిత్రులు అయినా నిర్బంధంగా

వసూలు చేశారని చెప్పరనుకొంటాను. అందరూ ఐచ్ఛికంగా రక్షణ నిధికి తమ శక్తికొలదీ త్యాగాన్ని చూపించారు. రాష్ట్రప్రజలలో అలాంటి చైతన్యాన్ని కలిగించినందుకు ముఖ్యంగా మన రాష్ట్ర నాయకులను అభినందించవలసి వుంది.

ఇక నదీ జలాల విషయంలో విశ్వనాథంగారు, గోపాలకృష్ణయ్యగారు ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని అప్రమత్తులుగా వుండాలని తెలియచేసినందుకు రాష్ట్ర ప్రజలు సంతోషిస్తున్నారు. ప్రభుత్వంకూడా వారియొక్క సూచనలను, సలహాలను తప్పకుండా తీసికొంటున్నది. అపొజిషన్‌ను మాత్రం ప్రభుత్వం కాన్ఫిడెన్స్‌లోకి తీసికొన్నట్లు కన్పిస్తున్నది. శాసన సభ్యులందరికీ ఈ విషయాలను ఎప్పటి కప్పుడు తెలియచేస్తూవుండాలి. అందుకు అవసరమైన లిటరేచర్, అవసరమైనరిపోర్టులు, రికార్డులు మాఅందరికీ ఎప్పటికప్పుడు అందచేయాలి. మాకా వివరాలు తెలియక పత్రికలలో ప్రకటనలు చూసి ఈ విధంగా వుంది కాబోలు నని అనుకొంటున్నాము. మా అభిప్రాయాలను తెలుసుకొని కేంద్రప్రభుత్వానికి తెలియు చేయాలి. ఈ విషయంలో ఏమరపాటు చెందకుండా ప్రతి రిపోర్టును శాసన సభ్యులందరికీ అందచేసి సభయందు పెట్టాలి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—పున్నయ్యగారు చెప్పిన మాటలలో మంత్రులు మాకు ఏవో విషయాలు చెబుతున్నట్లు మిగిలిన సభ్యులకు చెప్పనట్లు స్ఫురిస్తున్నది. వారు ఈ విషయంలో ఇంపార్షియల్‌గా వున్నారు,

శ్రీ కె. పున్నయ్య :—ఏమైనా అదే అభిప్రాయాన్ని కలిగివున్నాను. వారికే ఎక్కువ అవకాశాలు వున్నాయి. వారితో ప్రతివిషయాన్ని చర్చిస్తున్నట్లు మాకు పత్రికల మూలంగా తెలుస్తున్నది. విశ్వనాథంగారికి ఉత్తరాల మూలకంగా తెలియు చేస్తూ వుంటుందని నా అభిప్రాయం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—శ్రీశైలం ప్రాజెక్టు విషయంలో అపొజిషన్‌తో సంప్రదించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—మాకు ఎవరూ చెప్పలేదు. మేమే వెతుక్కొంటూ వెతుక్కొంటూకాగితాలను బైటకుతీసుకువస్తూ బైటపెడుతున్నాము. మీరు మూసు కొంటున్నారు.

శ్రీ కె. పున్నయ్య :— అన్ని విషయాలు ఎసంబ్లీ ఎదుట పెట్టడం అవసరం. దానికి సంబంధించిన రిపోర్టు, వారుచేసిన రికమెండేషన్సు శాసన సభ ఎదుట పెట్టటం అవసరం. వాటి గురించి గట్టి కృషిచేయాలి. ఈమధ్య దేశీయంగా కొలంబో ప్రతిపాదనలను ప్రధాన మంత్రి పార్లమెంటు ఎదుట పెట్టటం వాటిమీద చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవటం జరిగింది. దానిని ఆదర్శంగా తీసుకొని అలాగే మన ప్రభుత్వంకూడ చేయాలి, జీవన్మరణ సమస్యగా వున్నదీని కోసం అవసరమైతే త్యాగం చేయటానికి కూడా ప్రజలు సిద్ధంగా వున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ శక్తిని వినియోగించు కొనటానికి వెనుదీయరు. వారిదేశ భక్తిని రాష్ట్రి భక్తిని ఎవరూ శంకించటంలేదు. వారు రాష్ట ప్రజలకు ముందుండి ఈ కార్యక్రమాన్ని ముందుకు సాగిస్తారని నాకు విశ్వాసం వుంది. ముఖ్యంగా K. L. Raoగారి సలహాను ప్రభుత్వం స్వీకరిస్తున్నది, స్వీకరించాలికూడ. గుల్హాటి కమీషన్ సందర్భంలో ఒక High Power Commission వేస్తే మాఅందరూ అనేక విషయాలను తెలుసుకొనటానికి అవకాశం వుంటుంది కనుక అటువంటి Commission ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను.

పరిశ్రమల విషయంలో అధికమైన కృషి జరుగవలసి వున్నా మన రాష్ట్రి ప్రజలు ఆశించినంతగా జరగటంలేదు. ఇండస్ట్రియల్ డెవలెప్‌మెంటు కార్పొరేషన్, మైనింగ్ కార్పొరేషన్, ఫైనాన్స్ కార్పొరేషన్ అనే వాటిని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ప్రైవేటు సెక్టారులను ఎక్కువగా ఆకర్షించటానికి. కాని అది ఎలా పని చేస్తున్నాయో ఎవరికీ తెలియకుండావుంది. కనుక వాటి రిపోర్టులు శాసన సభఎదుట పెట్టవలసిన అవసరం వుంది.

ముఖ్యంగా బడ్జెటు సందర్భంలో అటువంటి reports పెట్టినప్పుడే యథార్థమైన పరిస్థితి తెలుసుకోడానికి వీలవుతుంది, అందుచేత ఈ మూడింటి యొక్క reports తప్పకుండా శాసనసభ యెదుటపెట్టినట్లయితే, ఇకముందు మనము చేయవలసినటువంటి కృషి ఏమిటి, ప్రభుత్వము చేస్తున్నటువంటి కృషి ఏమిటి అనేటటువంటిది తెలుసుకోడానికి వీలవుతుంది. వారు ఒక మాట చెప్పారు. Industrial development వారు చాలా licences కొరకు కేంద్రప్రభుత్వానికి apply చేశారని అన్నారు. ఎన్ని licences కొరకు apply చేయడం జరిగింది. ఏ విధంగా కృషి జరుగుతున్నది అనేది యెవరికి

తెలియకుండా ఉన్నది. ఆ విధంగానే Finance Corporation కూడా చేస్తున్నటువంటి కృషిగురించి యెవరికి కూడా తెలియకుండా వున్నది. అందుచేత వాటి యొక్క reports ఈ Budget సందర్భంలో మాకు యిచ్చినటువంటి గ్రంథములతో పాటు అవి కూడ ఇచ్చినట్లయితే, మేము తగినటువంటి సూచనలు చేసేందుకు వీలవుతుంది. అంతేకాదు, మనరాష్ట్రప్రజలు కూడా బ్రహ్మాండమైనటువంటి ఆందోళన సాగించారు. ఈ విద్యుచ్ఛక్తి పరికరాల సందర్భంలో రామచంద్రపురం దగ్గర ఒక factory ఉంచాలని గట్టి కృషిచేయడం బట్టి కేంద్ర ప్రభుత్వముకూడా పరిగెత్తుకొనివచ్చి మన అభిప్రాయానికి అనుగుణంగా చేశారు. అందుచేత ఈ విధంగా రాష్ట్ర ప్రజలయొక్క శక్తి అంతా కూడా వినియోగించుకోడానికి పూనుకోవాలి. ప్రజలు కూడా ఎంతో చైతన్యవంతంగా మనకు జరుగుతున్నటువంటి అన్యాయాల సందర్భంలో వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయం ప్రభుత్వము గమనించాలి.

శ్రీ టి. పోతరాజు (విజయవాడ—సౌత్) :— అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి ఈ బడ్జెటు ఏ దృక్కోణం నుంచి చూడాలనేది ఆలోచించవలసి యుంటుంది. మనము సోషలిస్టుతరహా సమాజనిర్మాణపథంలో నడుస్తున్నామని మన నాయకులు చెప్పుతూవున్నారు. ఇప్పటికి 16 సంవత్సరాలు ఈ మార్గాన నడిచాము. రెండు ప్రణాళికలు పూర్తి అయినాయి. మూడవ ప్రణాళిక మధ్యభాగములో ఉన్నాము. ఈ సందర్భంలో ఈ బడ్జెటు మన ముందు ఉంచబడిందంటే సహజంగా ప్రజలు సామ్యవాద దృక్కోణం నుంచి దీనిలో ఏమైనా మార్పు వస్తున్నదా అని పరిశీలించడం జరుగుతుంది. అలా చూచినప్పుడు ఈ బడ్జెటు పనికిమాలిన బడ్జెటుగా తోస్తుంది. అసలు సోషలిస్టు బడ్జెటు కాదు కదా, సామాన్య ప్రజలకు వాళ్ళ జీవితం భారముగా చేసేటటువంటి బడ్జెటుగా ఉన్నట్లు ఈ అంకెలుచూస్తే అర్థం అవుతుంది. ముఖ్యమంత్రిగారు నెల్లూరులో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ సోషలిజమునుగురించి "చాలా ఉపన్యాసాలు ఇస్తున్నాము, కాని ఒక అడుగుకూడా ఆవైపున ముందుకువెళ్ళలేక పోయినాము. ఈ విషయాన్ని గుర్తుకు తెచ్చుకొంటే, మా అంతటమాకే సిగ్గుగా ఉన్నది. మా ఉపన్యాసాలు మాకే శూలముగా గుచ్చుకొంటున్నా"యని చెప్పారు "అంతేకాదు, రానురాను పరిస్థితి చూస్తూఉంటే, సోషలిజం వైపున

మాకు మరెంత విశ్వాసము ఏర్పడుతున్న"దని చెప్పారు. మన రాష్ట్రములో ఉన్న వాస్తవమైన పరిస్థితిని వారు చెప్పారని నేను అనుకొంటాను. కాని మన ఆర్థిక శాఖామాత్యులు మాత్రం మనం సామ్యవాద సమాజ నిర్మాణం వైపున పురోగ మిస్తున్నామని బడ్జెటు ఉపన్యాస సందర్భంలో చెప్పారు. ఈ రెండు అభి ప్రాయాలు పరస్పర వైరుధ్యంగా ఉన్నాయి. నా దృష్టికి ముఖ్యమంత్రిగారు చెప్పిందే వాస్తవమని ఈ బడ్జెటు అంకెలవల్ల నిరూపణ అవుతున్నది. 1962-63 ఆర్థిక సంవత్సరం అంత్యానికి 18 లక్షల రూపాయలు తరుగుఉన్నది. 1963-64 ఈ financial year ఆఖరుకు వచ్చేటప్పటికి 9 కోట్లు, 78 లక్షలు తరుగు తేలబోతున్నది. అలాగునే 1962-63 ఆర్థిక సంవత్సరం ముగిసేటప్పటికి మనకు ఉన్న అప్పులు 291 కోట్లు. కాని ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి అయ్యేటప్పటికి ఈ అప్పులు అంటే ప్రజా ఋణము 311 కోట్లు, 35 లక్షలు పెరిగిపోతున్నదన్న మాట. అంటె ఈ సంవత్సరంలో దాదాపు 10 కోట్ల రూపాయలు తరుగున్ను, 20 కోట్ల రూపాయల ఋణభారం పెరుగుతున్నదన్న మాట. ఈఒక్క విషయం చూస్తేనే అసలు మనము ఎటువైపు పోతున్నామో, సోషలిజం వైపు పోతు న్నామో లేకపోతే దిగజారి అసలు దివాళా తీసేటటువంటి పరిస్థితిలోకి వెళ్లు తున్నామో మనకు అర్థం అవుతుంది. సోషలిస్టు ఆర్థిక విధానమంటే, అభివృద్ధి కరమైన విధానముగా ఉండాలి గాని దిగజారే విధానముగా ఉండకూడదు అనేది చెప్పవలసియున్నది. అయితే దీనికి కారణం ఏమిటి. ప్రజలు సరిగా పన్నులు చెల్లించడం లేదా, లేక మన ఆదాయం తగ్గుతూ వస్తున్నదా? మన ఆర్థికమంత్రిగారు ఇచ్చిన లెక్కలలోనే, 1961-62 financial year లో మనకు మొత్తం revenue 85 కోట్లు చిల్లర ఉన్నది. కాని 1963-64 లో ఈరెండు సంవత్సరములలోనే అది 118 కోట్లు, 35లక్షల వరకు పెరిగింది. అంటె దాదాపు 40 per cent 2 సంవత్సరాలలో మనము పన్నుల భారము వివిధ రూపాలలో ప్రజలమీద వేసి రాబట్టడ మనేది జరిగిందన్న మాట. ఇంత పెద్ద ఆదాయం రాబట్టినా, చాలా ఎక్కువ మొత్తాలు మనము అప్పులుచేసినప్పటికి కూడా మనయొక్క ఉత్పత్తి పెరిగిందా లేకపోతే ప్రజలయొక్క జీవితంలో మార్పు వచ్చిందా అని చూడవలసి యుంటుంది. మన ఉత్పత్తి విషయంలో గత సంవత్సరం మన ఉత్పత్తి "satisfactory" అని ఆర్థికమంత్రిగారు చెప్పారు. కాని ఈ technical పదాలయొక్క అర్థం మనకు అనుభవంలో తెలుసు.

ఉత్పత్తి సరిగా లేదన్నమాట. మొత్తంమీద అభివృద్ధి దిగజారిపోయింది. కనీసం స్థంభించి పోయింది పారిశ్రామిక రంగములో గాని, వ్యవసాయకరంగములోగాని, ఒక రకంగా మన అభివృద్ధి స్థంభించినదని చెప్పవలసి యుంటుంది. 1963-64 financial year అంత్యం అయ్యేటప్పటికి ఈ రెండు రంగాలలో మన ఉత్పత్తి పడి పోయిందనే విషయంలో నాకు సందేహంలేదు. గత మూడు సంవత్సరాలలో ప్రభుత్వ లెక్కలను బట్టి, Employment Exchange లో నమోదు అయిన వారి సంఖ్య దాదాపు 113 లక్షలు ఉంటే, ఉద్యోగాలు దొరికిన వారి సంఖ్య 75 వేలు తేలుతున్నది. అంటే, one percent మందికికూడా మనం ఉద్యోగాలు కల్పించలేక పోయినా మన్నమాట. అంటే, ఇది పట్టణాలలో, అందులో Employment Exchange లో నమోదు కావాలని తెలిసిన వాళ్ల సంఖ్య మాత్రమే. ఇక గ్రామసీమలలో Employment Exchange లో న మో దు చేయడం అనేది ఉండదు. మరి అక్కడ ఎంత పెద్ద సంఖ్యన నిరుద్యోగం వ్యాపించిందో వేరే చెప్పవలసిన పనిలేదు. పట్టణాలలోకూడా, Employment Exchange లో కూడా విశ్వాసము లేకుండా ఉండేవారి సంఖ్య చాలా హెచ్చుగా ఉన్నది. మనకు రెండు ప్రణాళికలుపూర్తి అయి, మూడవప్రణాళిక peak year లో మనము ఉన్నప్పటికీ, ఎంత దుస్థితిలో నిరుద్యోగం ఉందో చూడండి. మరి మనం ఏ రకమైన అభివృద్ధిని సాధించినట్లు అని అడుగుతున్నాను. ఆ లా గే ధరలు పెరుగుదల, గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి పోల్చిచూచినట్లయితే, దాదాపు 10 per cent పెరుగుదల కన్పడుతుంది. ఏటేటా 5 per cent, 6 per cent, 10 per cent పెరుగుతున్నది. విశ్వనాథంగారు నాకంటె, ముందు మాట్లాడుతూ ఆదాయం తరుగుతున్నదని చెప్పారు. మొత్తంమీద ప్రజల జీవన పరిస్థితులు నానాటికి క్షీణిస్తున్నాయని, దుర్భరంగా మారుతున్నాయని మనకు తేలుతున్నది. మరి ఈలాటి చిక్కు సమస్య ఎందుకు రావలసినటువంటి అవసరం ఉన్నదని నేను అడుగుతున్నాను. దీనికి ముఖ్యమైన కారణం మనం నిర్మించే టటువంటి వ్యవస్థ సోషలిస్టు ఆర్థిక వ్యవస్థకాదనేది. దానికి భిన్నమైనటువంటి మార్గంలో మనము నడుస్తున్నామని చెప్పడానికి విచారిస్తున్నాను. ఎందువల్ల ఇటువంటి పరిస్థితులు యేర్పడుతున్నాయి ? ముఖ్యంగా ఎందువల్ల నంటె. అసలు పాలక పక్షములో (Ruling party లో) సోషలిస్టు భావాలు కలిగినటువంటి. సోషలిస్టు సమాజాన్ని నిర్మించాలనే టటువంటి కాంక్ష: పట్టుదల

ఉన్నటువంటి శక్తులకంటె, దానికి భిన్నమైనటువంటి, అభివృద్ధిని అరికట్టేటటువంటి శక్తుల యొక్క ప్రాబల్యమే యెక్కువగా ఉన్నదని నాకు అనిపిస్తున్నది. ప్రభుత్వయంత్రాంగములోగాని లేక పాలక పార్టీలోగాని మితవాదుల ప్రాబల్యం పెరిగేటప్పటికి అభివృద్ధికర పథకాలను, అభివృద్ధికరమైన ఆర్థిక విధానాన్ని కొనసాగించటానికి అడుగడుగునా అడ్డు తగులుతున్నది. అదే కాంగ్రెసు పార్టీలో ఉన్నటువంటి సోషలిస్టు భావాలు కలిగినవారు మితవాదశక్తుల ప్రాబల్యం నుంచి కాంగ్రెసుపార్టీని, ప్రభుత్వయంత్రాంగాన్నికూడ బయటపడవేయాలి. అది జరుగుటలేదు. ఉదాహరణకు చెబుతాను. మనది వ్యవసాయిక దేశం. మనం సోషలిస్టు వ్యవస్థ వైపు పురోగమించాలంటే ముఖ్యంగా భూసంస్కరణలు తీసుకురావాలి. అందుకు ఒక చట్టం ప్యాస్‌చేశారు; భూమికి సీలింగ్ పెట్టారు. కాని గ్రామములలో చూస్తే ఏ ఒక్క రైతు నైనా అడిగితే తెలుస్తుంది. అటువంటి పేద రైతాంగానికి ఏ భూస్వామినుంచి అయినా కుంట భూమి దొరికిందా ? ఎవరికైనా ఒక సెంటు భూమి ఇచ్చిన ఉదాహరణ ఉన్నదా ? మరి ఈ సంస్కరణల పర్యవసానం ఏమిటి ? మొట్టమొదట భూసంస్కరణలు వస్తాయని కంగారుపడిన భూస్వాములకు ఈ చట్టంబూరెలబుట్ట అందించినట్లు తయారైనది, ఎంతో ఆశతో లొట్టలు వేసుకుంటూ భూసంస్కరణలువస్తే భూమి దొరుకుతుందని ఎదురు చూచిన వారికి ఏమీ దొరకలేదు ; పైగా వారికి బొగ్గులబుట్ట మాత్రమే దొరికింది. ఈ విధంగా పర్యవసానముంటే భూమిమీద వత్తిడి ఎట్లా తగ్గుతుంది ? 80% జనాభాగా ఉన్న వారియొక్క ఆర్థికవిధానం ఏ విధంగా బాగుపడుతుంది. వారి కొనుగోలుశక్తి ఎలా పెరుగుతుంది ? ఇప్పుడు national emergency వచ్చింది. జాతి అంతా ఐక్యం కావలసి యున్నది. అన్ని వనరులు కేంద్రీకరించుకొని మన ఉనికిని కాపాడుకొనవలసిన అవసరం ఏర్పడినది. అది ఏ విధంగా చేయాలి ? ప్రజలమీద పన్నులభారం విపరీతంగా వేసినా భరిస్తున్నారు. ఎంత డబ్బు కావాలన్నా N. D. F. కు ఇచ్చారు. కాని ఈ బడ్జెటు ప్రతిపాదనలలో చూస్తే 1,43 లక్షలు జమిందార్లకు నష్టపరిహారంగా యివ్వటానికి కేటాయించటం మహాపాతకం అవునోకాదో అభివృద్ధికర భావాలు ఉన్న కాంగ్రెసు మిత్రులు ఆలోచించాలి. అది ఎందుకు వాయిదా వేయకూడదు ? వారికి రక్షణ పత్రాలు ఎందుకు ఇవ్వకూడదు ? ఈ ఎమర్జెన్సీ అంతం అయ్యేవరకు అటువంటి పెద్ద మొత్తాలు—మన బడ్జెటులో ఎక్కువ తొట్టిపెట్టే పద్దులను తొలగించటానికి ఎందుకు చర్యలు తీసుకోలేదు ? సామాన్యప్రజానీకంమీద పన్నులువేసి వసూలుచేయటానికి ముందుకు

రావటం ధనిక వర్గాల విషయంలో వారిపని సాఫీగా నడిచే విధానం అనుసరించటం జరుగుతోంది. ఇది పాలక పక్షములో ఉన్న అభివృద్ధి నిరోధకశక్తుల ప్రాబల్యం వల్లనే జరుగుతున్నది. ఇది ఒక ఉదాహరణగా చెబుతున్నాను.

మనరాష్ట్రం సోషలిస్టు వ్యవస్థవైపు పురోగమించాలంటే భూసంస్కరణతో బాటు parallelగా పారిశ్రామీకరణ జరగాలి. అందుకు మన రాష్ట్రములోచెప్పుకో తగిన భారీ పరిశ్రమలు తెచ్చామా ? పారిశ్రామీకరణ చేయుటకు తగిన ప్రయత్నాలు చేశామా ? ప్రభుత్వంలోనే తగిన incentive లేనట్లు కనబడుతోంది. సోషలిస్టు వ్యవస్థ వైపుకు పురోగమించటానికి సోపానం వేసేమార్గంలో ప్రభుత్వం నడుస్తోందా ? ఆ విధంగా లేదని అనుమానంగా ఉన్నది. అభివృద్ధి కాముక శక్తులు ఈ విషయాలను పరిశీలించి మన దేశంలో వ్యవసాయ భూసంస్కరణలు సక్రమంగా అమలుజరిగేటట్లు అదేకాలములో ప్రతిపక్షాలు, ప్రభుత్వపక్షం అనే తారతమ్యంలేకుండ అందరూ ఏకమై మనరాష్ట్రాన్ని పారిశ్రామిక రాష్ట్రంగా అభివృద్ధి అయ్యేటట్లు చేయటానికి కృషిచేయవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను.

అభివృద్ధి నిరోధక శక్తులయొక్క, మితవాద వర్గాలయొక్క ప్రాబల్యం ఉన్నదా ? అంటే మన దేశంలో అత్యవసర పరిస్థితులు ఏర్పడిన తర్వాత కమ్యూనిస్టు పార్టీ అన్ని పార్టీలకంటె ముందుండి నిలబడి ఒక స్పష్టమైన తీర్మానం ఆమోదించి దేశభక్తి యుతమైన కర్తవ్యాన్ని నిర్వహించటానికి ముందుకు వస్తే, హిమాలయా పర్వతాల సరిహద్దుల సంఘటనలతో మన రాష్ట్రానికి హిమాలయా పర్వతాలతో సంబంధం లేకున్నా ఒక తీర్మానం ఉన్న తరువాత దానిని ఆధారంగా తీసుకొని జాతిని ఐక్యపరచి ముందుకు నడిపి మన రాష్ట్రంలో ముఖ్యమైన శక్తిగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ అనుచర ప్రజానీకాన్ని సమీకరించే స్తోమత, శక్తి కలిగినటువంటి ముఖ్యమైన నాయకత్వాన్ని—సుందరయ్య గారికి గాని, నాగిరెడ్డి గారికి గాని—తీసుకవెళ్ళి జైల్సులో పెట్టవలసిన అవసరం ఎందుకు ఏర్పడింది ? ఏమి ప్రమాదంవచ్చింది? అది మితవాద వర్గాలను సంతృప్తి పరచే చర్యతప్ప లేకపోతే అవసరంలేదు. పైపెచ్చు ఇది ఎమర్జెన్సీ శక్తివంతంగా ఎదుర్కొనుటకు నష్టం కలిగించే విధానం తప్ప ఉపయోగకరమైన విధానంకాదు. తక్షణం వారిని విడిపించాలని కమ్యూనిస్టు పార్టీనుంచియే కాకుండ, కాంగ్రెసు వైపునుంచి కూడ అభివృద్ధికరంగా

ఆలోచించే మిత్రులు అందరూ ఈ విషయం పరిశీలించి వారి విధులకు సహాయ పడాలని మనవి చేస్తున్నాను.

ఈదృక్కోణంనుంచి ఈబడ్జెటును పరిశీలించినప్పుడు ఇది ప్రజలకు వ్యతిరేకమైనదిగాను, సామాన్య ప్రజల జీవితానికి భారం కలిగించేదిగాను రూపొందించబడిందని తమద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఇందులోనుంచి బయట పడటానికి మార్గాలు ఏమిటి ? అనేది ఆలోచిస్తే మనం ఈ మూడవప్రణాళిక peak year లో ఉన్నాము. ఇంకా 148 కోట్లువచ్చే రెండు సంవత్సరాలలో ఖర్చుపెట్టాలి; ఈ సంవత్సరం ఖర్చులు కూడ కలిపి 157 కోట్లు ఖర్చుపెట్టితే వ్యవసాయరంగంలోను పారిశ్రామిక రంగంలోను అభివృద్ధి ఇంచుమించుగా శూన్యం. ఇతర సదుపాయాలు కూడ కల్పించలేదు. విద్య, వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులో లేవు. రాబోయే రెండుసంవత్సరాలలోనైనా 3 వ ప్రణాళిక పూర్తి అయ్యేనాటికైనా అభివృద్ధి గోచరిస్తుందా అంటే, అప్పులభారం మాత్రం కనబడుతోంది. రెండు సంవత్సరాలుపూర్తి అయ్యేటప్పటికి ఏటా 74 కోట్లు ఖర్చుపెట్టే శక్తి ఉన్నదా ? అంటే ఈ సంవత్సరం peak year లో 55 కోట్లు ఖర్చుపెట్టుటకు తలక్రిందులైతే, ఏటా 20 కోట్లు అదనంగా ఎట్లా ఖర్చుపెట్టగలం ? మనప్లాను 305 కోట్లలో చాలాముఖ్యమైన కత్తిరింపు జరిగే ప్రమాదం ఉన్నదని, అభివృద్ధి ప్రణాళికలు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని ట్రెజరీ బెంచెస్ వైపునుంచియే విమర్శ వచ్చింది. ఈ లోటు పరిదిద్దుకొనుటకు రాబోయే రెండు సంవత్సరాలలో ఏమీ మార్పు వచ్చే అవకాశం కనబడుట లేదు. వీటన్నింటిని బట్టి రాష్ట్రం పురోగమించే అవకాశాలు తక్కువ ఉన్నవి. అన్ని పక్షాలలో ఉన్న అభివృద్ధికాముక మిత్రులకు విజ్ఞప్తిచేస్తున్నాను. పాలకపక్షంలో ఉన్న సోషలిస్టుభావాలు కలిగిన శాసనసభ్యులకు, అనుచరవర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను—కమ్యూనిస్టు వ్యతిరేక అంధత్వంలో కొట్టుకుపోవద్దు; దేశంలో ప్రమాద పరిస్థితులు తలెత్తుకున్నాయి. మితవాద వర్గాలు కమ్యూనిస్టు పార్టీకే వ్యతిరేకంకాదు, నెహ్రూ మూల విధానాలకు, సోషలిజమునకు, అభివృద్ధికర విధానాలు అన్నింటికి వ్యతిరేకంగా ఒక పెద్ద యుద్ధం ప్రకటించి కొనసాగిస్తున్నారు. అభివృద్ధికాముక శక్తులు, ముఖ్యంగా సోషలిజం కోరేశక్తులు ఐక్యంగానిలబడి మితవాద వర్గాల ప్రాబల్యాన్ని కాంగ్రెసు లోపల వెలపల,

ప్రభుత్వ యంత్రాంగంలోపల, వెలపల, తీవ్రంగా ప్రతిఘటించాల్సిన పరిస్థితి ఉన్నదని మనవిచేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు :—అధ్యక్షా, మన ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటు ప్రతిపాదనల సాధారణచర్యలో పాల్గొంటూ స్థూలముగా నాలు గయిదు మాటలు చెప్పాలని ప్రయత్నిస్తున్నాను. బడ్జెటు సాధారణచర్యలో గత సంవత్సరం యొక్క ఆర్థిక సామాజిక పరిస్థితులు ఎంతవరకు యదార్థంగా చిత్రించబడినవి, గతసంవత్సరం సాధించిన విజయాలు అభ్యున్నతికి ఎంతవరకు చేయగలిగినది అనేదానికి ఇది ప్రతిబింబంగా తీసుకుంటే ఈ బడ్జెటులోకొన్ని భావాలు కనబడుతున్నాయి. గతసంవత్సరంలో ప్రజానీకం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారిని వరించి తెచ్చుకొన్నప్పుడు మనం సమర్థవంతమైన పటిష్టమైన దక్షతతోకూడిన సుపరిపాలన ఆశించాను. దేశంతో పాటు మన రాష్ట్రం అన్ని రంగాలలో ముందడుగు వేయాలని ఆశిం చారు. ముఖ్యమంత్రిగారి నాయకత్వంక్రింద మన రాష్ట్రంలో అన్ని రంగాలలో ఏమైనా అభ్యున్నతి సాధించబడిందా అన్నది చూస్తే, మన దేశాన్ని, సమాజాన్ని ఎదుర్కొంటున్న గడ్డు సమస్యలనుండి మన రాష్ట్రాన్ని కొంతవరకు ప్రశంసా పాత్రంగా ముఖ్యమంత్రిగారు నడిపించారనేది ఒప్పుకోకతప్పదు. ఇరుగు పొరుగు రాష్ట్రాలతో తలెత్తిన వివాదాలను, సమస్యలను సామరస్యధోరణిలో, ఇచ్చిపుచ్చు కోనే ధోరణిలో, ఒక ప్రత్యేకమైన విశిష్టమైన ధృక్పథంతో పరిష్కరించటానికి కృషిచేయటంలో మన ముఖ్యమంత్రిగారు చాలా గట్టివారని అనిపించుకొన్నారు. వారు సీలేరు విషయంలో పట్నాయక్ గారితో మాట్లాడి ఏవిధంగా సమస్యను పరిష్కరించారో గౌరవసభ్యులకు తెలుసు. అంతేకాకుండా ఇటువంటి సమస్యలు పరిష్కరించే సందర్భంలో వారు విశిష్టమైన ధృక్పధాన్ని ప్రదర్శించ గలిగారు. అది ప్రజలకు, రాష్ట్రానికి కూడ కలిసివచ్చింది. అది సంతోషకరమైన విషయము. ఇంతకుముందు మాట్లాడిన గౌరవసభ్యులు మనం తృతీయ పంచవర్షప్రణాళికలో 300 కోట్ల రు. లు ఖర్చుపెట్టవలసినపుడు—ఇప్పటివరకు యీ మూడు సంవత్స రాలలో 105 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారని, తక్కినది యీ రెండు సంవత్స రాలలో ఎలా ఖర్చుపెట్టగలరని అడిగారు. అది సబబైన ఆక్షేపణలాగా కనుపిస్తు న్నది. ఈ మూడు సంవత్సరాలలో—ప్రతి సంవత్సరము మనం అంచనాలు

వేసుకొన్నదానికంటె తక్కువ ఖర్చు పెట్టారు. 305 కోట్లు ఖర్చు పెట్టవలసిఉంటే, 105.47 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టినపుడు, రాబోయే సంవత్సరాలలో సంవత్సరానికి 75 కోట్ల రు. ల చొప్పున ఖర్చుపెట్టటం అన్నది ఎట్లా వీలవుతుందో దానిని గురించి ఏమి ఆలోచించాలో తెలియదు. కాని ఒక విషయంమాత్రం కీడులో మేలులాగా కనుపిస్తున్నది. ఈ సంవత్సరం 49 కోట్లకు మాత్రమే అంచనామొదట వేయబడినప్పటికి, ప్రస్తుతం ఎమర్జెన్సీ దృష్ట్యా 52 కోట్లవరకు పెంచి, ఆరు పెద్దపెద్ద పద్దులు వేయటంవల్ల మనకు ఒక మూడు కోట్ల వరకు కలసి వచ్చినట్లు కనుపిస్తున్నది. అది సంతోషకరమైన విషయము.

వ్యవసాయ రంగంలో ఉత్పత్తిగురించికూడ మన ఆర్థికమంత్రిగారు కొన్ని కొన్ని అభిప్రాయాలు వెలిబుచ్చారు. పంట చాలాసంతృప్తికరంగా ఉందని, ప్రతి చోట పంట సక్రమంగా పండినట్లు చెప్పారు. కాని అది యదార్థంకాదు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్యాకేజ్ స్కీము అమలులో ఉంది. దానిని రైతులందరు సద్వినియోగం చేసుకొన్నారు. పంట చాలా బాగా పండుతుందని ఆశించారు. కాని దురదృష్టవశాత్తు ప్రకృతి మనకు కలసి రాలేదు. మొట్టమొదట తొలకరి ఆలస్యంగా అయింది. అందువల్ల గరువంతాపోయింది. పంట వచ్చేటప్పటికి అతివృష్టి వల్ల పంట పోయింది. ఈ రకంగా, ఇటు మెరక పంట, అటు పల్లపుపంట రెండూ కూడ పోయాయి. సాలుకు 20 బస్తాలు పండే ఎకరంలో యీ సంవత్సరం 6 బస్తాలుకంటె మించి పండలేదు అని చెప్పటంలో అతిశయోక్తి ఏమీ లేదు. ఈ రకంగా యీ సంవత్సరం పంట తగ్గిపోయింది. పంట ఆశించినంతగా, మన అధికారులు అంచనా వేసినంతగా పండిందని, పంట సంతృప్తికరంగా ఉన్నదని అనుకోవటం న్యాయం కాదు. అది వాస్తవపరిస్థితి కాదని మనవిచేస్తున్నాను. ఈ పన్నులభారం పంపిణీ సమదృష్టితో చేయాలని, ప్రజల తాహతుబట్టి, శక్తిని బట్టి ఉండాలని శ్రీ విశ్వనాథంగారు ప్రతిపాదించిన సూత్రం చాలా మంచిది. ప్రభుత్వం అదనంగా పన్నులు విధించిందని మనం పదేపదే చెప్పుకొంటున్నాము. విధించినమాటకూడా నిజమే ఈ పన్నులభారాన్ని తూకంవేసేటప్పుడు శాతంలో చెబుతున్నాము. అభివృద్ధిహొందిన దేశాల్లో నూటికి పర్ కేపిటా ఇన్‌కమ్ ఎంత ? అందులో ఎన్నోవంతు పన్నులు భారం వేస్తున్నారు ? ఈ దేశంలో పన్నుల భారం 7 నుండి 10 శాతం వరకు పెంచకూడదా ? 15 వరకు పెంచినా ప్రమాదం లేదని చెప్పటం ఒకరకమైన వాదన అయినప్పటికీ—యీ లెక్కలు

శాతంలో చెప్పటంలో ఉన్న తమాషా మనం గ్రహించాలి. ఐశ్వర్యవంతమైన దేశాల్లో ఆదాయం హెచ్చు. జాతీయ ఆదాయం మరింత హెచ్చు. పర్ కేపిటా ఇన్‌కమ్ హెచ్చు. అందుచేత దానిలో చెప్పిన శాతం చాలా తక్కువ అయినప్పటికి ఆదాయం హెచ్చు ఉంటుంది. కాని దారిద్ర్యం ఉన్న దేశంలో, పేద దేశంలో జాతీయ ఆదాయం తక్కువ. పర్ కేపిటా ఇన్‌కమ్ తక్కువ. అందువల్ల పన్నుల భారం శాతంలో చెబితే కొంత హెచ్చుగా కనపడవచ్చును. కాని మొత్తం పన్ను మాత్రం హెచ్చుగా ఉండదు. అది యీ శాతాలలో ఉన్న తమాషా, ఇది శాతంలో ఎటు పడితే అటు చెప్పటానికి వీలున్నదనేది మనం మరచిపోకూడదు. మనం పన్నులధికం చేసుకొన్నాము. ఇటీవల వ్యవసాయభూములపై కూడ అధికంగా పన్ను వేశాము. తప్పనిసరి అయినది. ప్రజల అవసరాలు తీర్చటానికి మన ప్రణాళికలు విజయవంతం చేయటానికి యీ పన్నులు వేశాము. ప్రజలకు నచ్చ చెప్పుకొన్నాము. నిజంగా, సజావుగా ఉన్న ఇబ్బందులను తొలగించటానికి పరువు ప్రతిష్ట అని పెనుగులాడకుండా, నిస్సంశయంగా వీటిని సవరించటానికి పూనుకొన్నాము. ఇందుకు తోడ్పడినవారందరికీ మనం కృతజ్ఞులుగా ఉంటున్నాము. పన్నులు పెంచుకోవటమేకాకుండా, ఖర్చులలో ఎంతో పొదుపు కూడ పాటించాలని శ్రీ విశ్వనాథంగారు చేసిన సలహాను ప్రభుత్వం అక్షరాలా ప్రతి నిత్యం పాటించవలసి ఉన్నది. వారి సలహాను ప్రభుత్వం తప్పనిసరిగా పాటించవలసి ఉన్నది. మనకు వచ్చే రాబడి ప్రతి నయాపైస వసూలుచేయాలి. స్టేట్ సేల్స్‌టాక్స్ గురించి ప్రత్యేకంగా ఆ పద్దు వచ్చినపుడు మనవిచేస్తాను. మనం ఆదాయం వసూలుచేసేటప్పుడు పొదుపుగా ఉంచటం చాలా అవసరం. ఈ సంవత్సరం మన బడ్జెటులో ఒక సంగతి కొత్తగా కనిపిస్తున్నది. మన అప్పులు చేసుకోటానికి వీలులేదు. యావత్ భారత దేశానికి కావలసిన అప్పు కేంద్రప్రభుత్వమే సేకరిస్తుంది గత సంవత్సరం మనం చేసిన అప్పును కొలబద్దగా తీసుకొని, దానినిబట్టి కేంద్రం మనకు అప్పు ఇస్తుందని చెప్పారు. కేవలం గతసంవత్సరం మనం చేసిన అప్పుబట్టి కాకుండా, రాష్ట్రం యొక్క వెనుకబడినతనాన్ని దృష్టిలో పెట్టుకొని, మన అవసరాలను దృష్టిలో పెట్టుకొని యీ అప్పులు పంపిణిచేస్తే బాగుంటుందనేది కేంద్రం గమనించేట్లు మన ప్రభుత్వం కృషిచేయాలని కోరుతున్నాను. కొన్ని పన్నుల విషయంలో కేంద్రప్రభుత్వంనుండి మనకు రావలసిన వాటాల విషయంలో ఎన్నో రకాల ఇబ్బందులు, అన్యాయాలు జరుగుతున్నాయని అనుకొంటున్నాము. ఇన్‌కమ్ టాక్స్ పంపిణి ఇన్సిడెంట్స్ బట్టి, అయా రాష్ట్రాల పాపులేషన్ బట్టి చేస్తున్నారు.

మన రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలే చాలా తక్కువ. ఆ ఉన్న కొద్ది పరిశ్రమల హెడ్ క్వార్టర్స్ ఇతర రాష్ట్రాలలో ఉన్నవి కానివాటి ఇన్ కమ్ టాక్స్ లో వాటా ఆ యా రాష్ట్రాలకు పోతున్నది. కాబట్టి వారికివచ్చు మొత్తం రావటానికి అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వంవారు మనరాష్ట్రంలో పెట్టిన పరిశ్రమలయొక్క హెడ్ క్వార్టర్స్ మన రాష్ట్రంలోనే ఉండేటట్లు అవసరమైన నిబంధనలు పెడితేబాగుంటుంది. సినిమాపరిశ్రమచూడండి. ఇక్కడ స్టుడియోలు లేక, మన తెలుగు సినిమాలు మద్రాసులో తయారవుతున్నవి. కాబట్టి మనం వారికికొంత ఇన్ సెంటివ్ ఇచ్చి, ఎంటర్ టైన్ మెంట్ టాక్స్ యోకొద్దికాలం నడలిస్తే ఆ డబ్బుఅంతా మన స్టేటులోనే ఖర్చవుతుంది. తర్వాత వారివల్ల మనకు ఎంతో లాభం కలుగుతుంది. కాబట్టి ఆ రకంగా మనం ఆదాయం పెంచుకోటానికి ప్రభుత్వం కృషిచేయాలి. కో-ఆపరేషన్ గురించి ఒక విషయం చెబుతాను — coordination గురించి ఒక్కమాట చెపుతాను. మా గ్రామంలోనే నాకళ్ళ ఎదుట లక్షలు ఖర్చుపెట్టి పెద్ద రోడ్డువేశారు. రోడ్డు అయిన తరువాత పగల గొట్టి తూము కట్టడం ప్రారంభించారు. అది వేరే department, యిది వేరే department. కృష్ణా జిల్లాలో barrage కట్టేటప్పుడు railway వారిని అడిగాము. వారు మనం సంప్రదించుకొని యిద్దరికి పనికివచ్చే విధంగా కట్టుకుంటే బాగా ఉంటుందేమో అనుకుంటే వారు కాదన్నారు. మళ్లీయిప్పుడు శంఖుస్థాపన చేశారు. గోదావరిమీద రెండో వంతెన వేయడానికి రైల్వేవారు ప్రతిపాదన చేశారు. Sanction అయిందని తెలుస్తున్నది. దానితోపాటు మన barrage కి కూడ కలిసివచ్చే విధంగాఆలోచించకోడానికి ఏమి అడ్డువస్తుందోనాకుతెలియదు. మన ప్రభుత్వం దాని విషయంలో గట్టిగా కృషిచేస్తే బాగా ఉంటుందని మనవి చేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ యన్. చిన్న అప్పలనాయుడు (పరవాడ):— అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన 1963-64 సంవత్సరం budget ను బలపరుస్తూ కొన్ని విషయాలు మనవి చేయదలచుకున్నాను. గతసంవత్సరం విశాఖ జిల్లాలో అధికంగా కురిసిన వర్షాలవల్ల సుమారు 50-60 లక్షల వరకు నష్టమైనట్లు మంత్రివర్గానికి ప్రజాసీకానికి తెలుసు. ఆ సందర్భంలో రెవెన్యూమంత్రిగారు అక్కడకువచ్చి అక్కడ జరిగిన నష్టాన్ని వారు ప్రత్యక్షంగా చూశారు. అక్కడి ప్రజలు తమ కష్టాలను రెవెన్యూ మినిస్టరుగారికి విన్నవించుకొనగా, ఈ సంవత్సరం తప్ప

కుండా రెమిషన్ ఇస్తామని, ఎన్నో వేల ఎకరాల భూమి మేటవేసినదని, దానికి subsidy గాని loan గాని యిస్తామని చెప్పారు. కాని ఇంతవరకు ఏమి జరగ లేదు. రైతులు ఎంతో దీనావస్థతో బాధపడుతున్నారు. ఈ లోపున మనకు మన దేశానికి ఏర్పడ్డ అవాంతర పరిస్థితులలో మాజిల్లాలకు తగినట్లుగా ప్రజలందరు కలిసి ప్రభుత్వాన్ని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో N. D. F. collections లో మిగతా జిల్లాలకు తీసిపోకుండా ప్రభుత్వం విధించిన targetను పూర్తిచేయ గలిగారు. ఈ లోపున ప్రభుత్వంనుంచి, రెవెన్యూ డిపార్టుమెంటు నుంచి శిస్తులు ఎంతో ఒత్తిడిచేస్తూ వసూలు చేస్తున్నారు. పోయిన సంవత్సరం Additional Assessment Act ద్వారా విధించిన సొమ్ముకూడ ఈ సంవత్సరమే నిర్బంధంగా వసూలు చేయాలని ఒత్తిడి జరుగుతున్నది. అయితేగ్రామాలలో Village Officers యింతవరకు ఏభూమి ఏ classification క్రిందకు వచ్చి నదో తెలియలేని పరిస్థితిలో ఉన్నారు. రైతాంగం కూడ తెలియని పరిస్థితిలో ఉన్నారు. ఇప్పుడు అదరా బాదరాగా ఒక వైపు పంటలు పోగా రెండోవైపున additional assessment కూడ యిచ్చుకోవలసి వచ్చేటప్పటికి రైతులు ఎంతో దీనావస్థలో ఉన్నారు. ఈ సంవత్సరానికైనా దానిని వాయిదా వేయమని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. పోయిన సంవత్సరం ప్రభుత్వం చెరువులు మరమ్మత్తు చేయటానికి, వర్షానికి వచ్చిన నష్టం పూడ్చటానికి చాలవరకు ధనం కేటాయించింది. గాని ఆ ధనం జనవరి ఆఖరువారంలో జిల్లాలలో అందడంచేత పని మొదలు పెట్టటానికి ఫిబ్రవరి మార్చి రెండుమాసాలలే ఉన్నందు వల్ల ఈ మాసాలలో ప్రభుత్వం కేటాయించిన సొమ్మును ఖర్చుపెట్టలేక పోవచ్చు. ఈ డబ్బు మార్చి అంతానికి lapse కాకుండా వచ్చే సంవత్సరంకూడ ఖర్చు పెట్టటానికి ప్రభుత్వం ప్రత్యే కంగా అనుమతి యివ్వ వలసిందిగా కోరుతున్నాను. విశాఖ పట్టణం జిల్లాలో వెనుకబడిన ప్రాంతం అయినందున ఈ సంవత్సరానికి ఏవిధంగా అయితే grants యిచ్చారో ఆదేవిధంగావచ్చే 2, 3 సంవత్సరాలలోకూడ grants Irrigation తగ్గిపోకుండా యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. P.W.D. ఉన్నది. ఇందులో Special Irrigation, investigation, regular అని మూడు డిపార్టు మెంట్లు ఉన్నాయి. దీనిలో ఏ డిపార్టుమెంటు దగ్గరకు వెళ్ళి ఏపని చేయించు కోవాలో ప్రజలకు తెలియదు. ఈ ఆఫీసులు ఎక్కడ ఉన్నాయో అంతకంటె తెలియదు. ఏ departmentకు ఎంతవరకు jurisdiction ఉన్నదో తెలియకుండా

అయోమయ పరిస్థితులలో ప్రజలు ఉన్నారు. ప్రజలు వారిదగ్గరకు వెళ్ళి మాకు ఈపని చేయాలని కోరితే మాదగ్గరకాదు Special వారి దగ్గరకు వెళ్ళండి అంటున్నారు. Special వారి దగ్గరకు వెడితే regular department కు వెళ్ళమని చెప్తున్నారు. ఉదాహరణకు ఒక విషయం మనవి చేస్తాను. నా Constituency లో చింతలపూడి అగ్రహారం దగ్గర పోతికొండనుంచి వెడల్పు గడ్డ అనే వాగు వున్నది. Floods వచ్చినప్పుడు Flood banks అన్నీ was hout చేసింది, ఆ ప్రక్కన ఉన్న భూములన్నీ ఇసుక మేటలు వేశాయి. ఇప్పుడు దానికి Flood banks కట్టాలని కోరితే మాకేమి సంబంధంలేదు. Minor Irrigation వారిని అడగండి, వారు చేస్తారు అని చెప్తున్నారు. Minor Irrigation కు యిచ్చే funds ప్రభుత్వానికి తెలియదనికాదు. Huge amounts P. W. Departmant చేతిలో ఉంటున్నాయి. వాళ్లు చేయవలసిన పనిని, తక్కువ సొమ్ము ఉన్న Minor Irrigation department ఏ మాత్రం చేయలేదు. అందుచేత అటువంటి పెద్దపనులు చేయవలసి వస్తే P. W. D. Irrigation department చేయాలి అని ఆ department కు entrust చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. P. W. D. చేయలేకపోతే వారిదగ్గర నున్న parge amounts పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్ కు transfer చేస్తే వారిదగ్గర ఉన్న technical assistance తో ఈ పనులు చేయగలుగుతారని మనవి చేస్తున్నాను. పూర్వం Blocks ఏర్పాటు చేసేటప్పుడు staffing pattern లో యిచ్చారు. అదే దృష్టితో funds కేటాయించటం జరిగింది. దరిమిలా సమితులు వచ్చినతరువాత Staffing pattern మారిపోయింది. దీనిలో staff ను ఎక్కువచేయడం జరిగింది గాని funds ను ఎక్కువచేయడం జరగలేదు. అదనపు ఇబ్బందికి general fundsలో meet అవమని ప్రభుత్వం చెప్తున్నది. అదే విధంగా యింతవరకు భరించటం జరిగింది. General funds ఎందుకోసం ఉన్నాయి అంటే—ఏ department నుంచి అయినా సరైన timeలో funds రాకపోతే adjustment అయ్యేందుకొరకు general funds లో నుంచి ఖర్చు చేస్తారు. ఆడబ్బు వచ్చినతరువాత reembursement చేసుకోవడం జరుగుతున్నది. ఇక్కడ department సకాలంలో డబ్బు యివ్వకపోవడం మూలంగా general revenueలో నుంచి ఖర్చు పెట్టుకోవడం చాలా యిబ్బంది అవుతోంది. ఇంకొక ముఖ్యవిషయం ఒకటి చెప్పదలచు కున్నాను. P. H. C. maintain

చేయాలంటే రమారమి 38 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ఈ మధ్య రు. 28,000 మటుకే మేము యివ్వగలుగుతాము, మిగతా 10 వేలు general funds లో ఖర్చు పెట్టుకోమంటున్నారు. General fund ప్రతి departmen యివ్వలేని సొమ్ముకు తాత్కాలికంగా ఉపయోగించు కొనడానికే ఉద్దేశింప బడినది. 10 వేల రూపాయలు P.H.C. కి general revenue లోనుంచి meet అవాలంటే సమితులు నడవవలసిన పరిస్థితులలో ఉండవు అని మనవి చేస్తున్నాను. Hospital లో రోజుకు 200 మంది patients ఉండేటట్లయితే అధమం బేడ చొప్పున అయినా patient కు మందు యివ్వవలసి వస్తే సం వత్సరానికి 9 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. Staff జీతాలకు రమారమి 24, 25 వేల రూపాయలవరకు అయిపోతుంది. ఒకరోజుకు అధమం బేడ కిమ్మత్తుగల మందు patientకు యివ్వకపోతే ఆ hospital ఉండడం అనవసర మని మనవిచేస్తున్నాను. ఈఅవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు చెప్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. రంగనాయకులు (అద్దంకి) :— అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు చూచిన తరువాత మా గుంటూరు జిల్లా చాలా దుర దృష్టకరమైన జిల్లాగా పరిణమించినదని అనుకోవలసివచ్చినది. కాంగ్రెసు అని కమ్యూనిస్టు అని, స్వతంత్రులనీ గాకుండా అన్ని పార్టీలకు సంబంధించిన వారు కోరిన దానిని ప్రభుత్వం యీ బడ్జెట్‌లో ఎక్కడా చూపించకుండా వెనక్కు నెట్టివేసినది. అది దగ్గుపాడు హైలెవెల్ చానెల్. గత యిరవై సంవత్సరాలుగా దానికొరకు కృషి జరుగుతున్నది. అక్కడ వున్న అన్ని పార్టీల వారు దాని కొరకు పనిజేస్తూవచ్చారు. ఇది ఒక్క రైతాంగమునకే గాదు, యితర సాధారణ ప్రజానీకమునకు కూడ ఎంతో వుపయోగకరమైనది. ఆ విషయం నేను ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అందరికీ తెలిసినదే. కాని, దాని కొరకు యీ బడ్జెట్‌లో ఏమీ కేటాయించలేదు. ప్రజలందరికీ చాలా నిరాశ కలిగినది. మేము వారికి ఏమి చెప్పుకోవాలో అర్థం కావడంలేదు. దీనిని అసరాగా తీసుకుని ప్రభుత్వం పై ఆరోపణ చేయడం భావ్యం కాదు. కాని ప్రజలకు మేము దీనిని గూర్చి ఏమి చెప్పుకోవాలో మాత్రం అర్థం కావడం లేదు. సరియైన సౌకర్యాలు లేకపోవడం వలన అక్కడ రైతాంగం

వేస్తున్న పొగాకు సువాసనలేదని, కాల్వలేదని సరిగా కొనుగోలు కావడం లేదు. ఈ సౌకర్యాన్ని గనుక అక్కడి రైతాంగానికి కలుగజేసినట్లయితే అధికోత్పత్తి కూడ సాధించడానికి అవకాశం కలుగుతుందని మనవిచేస్తున్నాను. గత బడ్జెటులోనే దీని కొరకు అవసరమైనంత కేటాయింపు జరిగి పూర్తి అవుతుందని ఆశించాము. ఈ సంవత్సరము కూడ దానిని గూర్చి తలపెనే తలపకుండ ప్రజలకు ఎంతో నిరాశను కలింగించారు. అది ఒక్క రైతాంగానికేగాక, సాధారణ ప్రజానీకానికి కూడ ఎంతో అవసరమై వున్నది. సంవత్సరంలో ఏడు మాసాలు మాత్రమే అక్కడ నీళ్లు దొరకుతాయి.తక్కిన అయిదు మాసాలు నీళ్లు దొరకవు. బావులలో ఊరవు. నాలుగైదు మైళ్ళు బళ్లమీద పీపాలు వేసుకొని ఆడవాళ్లుబానలుతీసుకొనివెళ్లి తెచ్చుకొనవలసివస్తున్నది. ఈకాల్వ గనుక వస్తేయీసమస్య కొంతవరకు పరిష్కారమవుతుంది. ఆర్థిక మంత్రిగారు గుంటూరు జిల్లావారు. వారికి నేనీ విషయాలు కొత్తగా, ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. రివైజ్డు ఎస్టిమేట్సులోనైనా దీనికి అవకాశం కలిగిస్తారని ఆశిస్తున్నాను.

ఇంక ఆ ప్రాంతములోని రోడ్ల పరిస్థితిగూర్చి మనవిచేయవలసి వున్నది. ఈ విషయములో యిది చాలా వెనుకబడిన ప్రాంతము. పైనుండి వెల్లవరొంపేరు వరకు వచ్చి రోడ్లు కొట్టుకుపోతున్నాయి. గండ్లు పడిపోతున్నాయి. ప్రభుత్వ బస్సులు నడిచే వీలులేదు. ఇంకొల్లు, చినగంజాం గ్రామాలకు యింతవరకు బస్సులు లేవు. ఇంకొల్లు, కడపకుదురు మధ్య ఎన్నో సంవత్సరాల క్రింద ఆపాయం అనే బోర్డు పెట్టారు. ఇంతవరకు దానిని మళ్లీ చూసిన పాపాన పోలేదు. మార్గం చాలా అపాయకరంగా తయారయింది. అక్కడ ఒక వంతెన కట్టాలి. ఇంకొల్లు మొదలు ఎనిమిదో మైలు వరకు, కడపకుదురు నుండి బాపట్లవరకు మార్గం పరిశీలిస్తే కొంతవరకు అవస్థ తగ్గుతుంది. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రిగారు దృష్టియందుంచుకుంటారని ఆశిస్తున్నాను. అంతేగాదు. ఇంకొల్లు, పర్చూరు, పెదనందిపాడు, సంతరావూరు, వేటపాలెం రోడ్లు చాలా క్లిష్ట పరిస్థితిలో వున్నాయి. ప్రభుత్వం కొంత గ్రాంటు యిచ్చి వెంటనే వాటిని బాగుచేయించడానికి ప్రయత్నించకపోతే మార్గం మరింత ప్రమాదకరంగా తయారవుతుందని మనవిచేస్తున్నాను.

రాజు బంగారు కాల్వ, ఎబలేరు, కాల్వకు సంబంధించి బడ్జెటులో కొంత కేటా యించారు. అందుకు ప్రజలెంతో సంతోషపడుతున్నారు. ఈ సందర్భములో మంత్రిగారి దృష్టికి తీసుకురావలసిన విషయం మరొకటి వున్నది. ఎల్లోలులో పరిస్థితి కూడ చాల ప్రమాదకరముగానున్నది. అక్కడ కృష్ణ కాల్వ వున్నది. ఇమ్మ సముద్రం. ఎల్లవోలుకు సంబంధించి కొల్వకు దొంగ తూములు నిర్మించవలసివున్నది. నేను అద్దంకి నియోజక వర్గమునకు సంబంధించిన వాడను. అద్దంకి పెద్ద ఎబ్-తాలూకా. కాని. అక్కడనుండి టెలిగ్రాంగు యివ్వడానికిగాని టెలిఫోన్ చేసుకోడానికిగానిసౌకర్యం లేదు అక్కడినుండిబంగోలు లుకు26 మైళ్లుఒక హైస్కూలువుంది. తహసిల్దారువున్నాడు. యం.బి బి.యస్.డాక్టర్లు రైదుగురున్నారు. పెద్ద వ్యాపారస్థలము. నెలూరు జిల్లా దర్శి తాలూకాకు సంబంధించి వుంది. మధ్యలో వెనుభూతంవలె గుళ్ళకమ్మ వుంది. రెండుఫర్లాంగులు ఇసకతో నిండి వుంటుంది. బండ్లు వెళ్ళలేక చాలా యాతన పడవలసి వస్తున్నది. అక్కడ ఒక సత్తా కట్టవలసి వుంది. ఆ ప్రాంతములో ఎవరికి ఏ అవాంతరమైన పరిస్థితి వచ్చినా 25 మైళ్ళ దూరం తాలూకా హెడ్ క్వార్టర్సుకు వెళ్ళి టెలిగ్రాం యివ్వవలసి వస్తున్నది. తిరిగి దానికి జవాబు మూడు రోజుల తర్వాతగాని రాదు. ఈ సౌకర్యాన్ని కూడ కలిగించవలసిందిగా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ సమయములో విద్యుచ్ఛక్తిని గూర్చి కూడ చెప్పవలయుననుకుంటున్నాను. అక్కడంతా మెట్టభూములు. దున్నపోతులు, ఎద్దులతో సాగుచేయలేక రైతులు చాలా యిబ్బంది పడుతున్నారు. విద్యుచ్ఛక్తి సరఫరా చేసి అధికోత్పత్తికి సహాయపడవలసినదిగా విజ్ఞప్తి చేస్తూ యింతటితో తమవద్ద సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. రామస్వామిరెడ్డి (పెదకూరపాడు) :— అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు ఎంతో ఉత్సాహకరంగా వున్నది. అనుకోకుండా వచ్చిన యీ అత్యవసర పరిస్థితి దృష్ట్యా అధిక పన్నులు వేయవలసిన అవసరం ఏర్పడినప్పటికి, మంత్రిగారు బడ్జెటులో అధిక పన్నులేమీ ప్రతిపాదించకుండా తయారు జేసినారు. ఇప్పుడు మనం నాలుగు కోట్ల రూపాయలు అదనంగా సంపాదించుకొనవలసివున్నది. నీరా షాపుల ద్వారా యీ

మొత్తాన్ని సంపాదించుకొనవచ్చుననే సూచన వున్నది. అధికపన్ను లేమీ యిప్పుడు ప్రతిపాదించక పోవడం రైతుకు ఒక సంతోషకరమైన విషయమని మనవిజేస్తున్నాను.

మనకు డబ్బు కావాలి. ప్రణాళికాలక్ష్యాలు కుంటుపడకుండా చేసుకోవాలంటే పన్నుల ద్వారా డబ్బు రాబట్టుకోవాలి. నీరా షాపు లున్నాయి. నీరా పథకాన్ని సరిగా అమలు చేయలేక పోతున్నాము. ఎంత సక్రమంగా చేద్దామనుకొన్నా ప్రజా సహకారం, ఉద్యోగస్థుల సహకారం లేకపోతే సాంఘిక దురాచారాలను అరికట్టలేము. నీరా త్రాగితే తప్పులేదు. ఆరోగ్యానికి మంచిదని సైంటిస్టులు నిర్ణయించారు అందులో యీస్టు అనబడే పదార్థం వుంది. మంచి మేలు చేస్తుంది. అనుకున్నప్పుడు దానికి పరిమితి ఎందుకుండాలి ? ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ప్రజలు కావాలని కోరిన చోట్లల్లా నీరా షాపులు యిస్తే మంచిది కదా ? ఎందుకు వెనుదీయాలి ? అయితే, నీరా కల్లుగా మారకుండా చూచుకోవలసిన అవసరం వున్నది. ప్రతి గ్రామానికి నీరా షాపులు యిచ్చి, పన్నులభారం అదనంగా తీసుకోకుండా, చేసుకుంటున్నందుకు సంతోషించవలసి యున్నది. ఆంధ్రప్రదేశ్‌లో Heavy Electrical Plant, గుర్హాతి కమిషన్ వ్యవహారం ప్రజలలో చాల ఆందోళనకు కారణాలయ్యాయి. ముక్కోటి ఆంధ్రులు, అన్ని రాజకీయ పార్టీలు ఏకోన్ముఖంగా యీ సమస్యల నెదుర్కొన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పట్టుదలతో, దీక్షతో, నిరసనతో తెలియజేసి కేంద్రాన్ని ఒక దారికి తెచ్చి, హెవీఎలక్ట్రికల్‌ను దక్కించుకొన్నందుకు అభినందించక తప్పదు. మనం భయపడుతున్న నదీజలాల విషయం కూడ సౌమ్యంగా పరిష్కరించుకొంటామనే ఆశ కూడ నాకున్నది. అధిక వర్షాల కారణంగా ముఖ్యంగా డెల్టా ప్రాంతంలో మెట్ట ప్రాంతాలలో అనుకున్నంతగా పంటలు పండలేదు. పంటలో కనీవినీ ఎరుగని లోటు వచ్చింది. కృష్ణా డెల్టా క్రింద మాగాణి చాల దెబ్బతింది. మాగాణి పంట అక్కడ ప్రారంభించి దాదాపు 100 సంవత్సరాలైనా యింత తక్కువ వరి పంట ఎప్పుడూ పండలేదు. రకరకాల

తెగుళ్లు, వాతావరణ పరిస్థితుల మార్పులు వల్ల ఎకరానికి 10 బస్తాలు పండు తుందనుకొనే చోట 2, 5 బస్తాలు కూడ కొన్నిచోట్ల వచ్చాయి. రాష్ట్ర శాసన సభలో ఆమోదించిన నీటి తీరువ పన్ను, డిఫెన్సు ఫండు మున్నగు వాటి మూలంగా రైతాంగం బాధపడుతోంది. శిస్తు బకాయిలున్నాయి. ఇవన్నీ ఒకే సారి రావడం మూలంగా మెట్ట మాగాణి అనకుండా, అందరు రైతులు యిబ్బంది లకు గురవుతున్నారు. వడ్డీమీద అయినా సరే, యిప్పుడు నిర్బంధం మీద వసూలు చేయకుండా మరుసటి సంవత్సరం వసూలుచేసే ఏర్పాటు చేయాలి. పంటల భీమా పథకం అమలు చేసుకోవాలని గత 5-6 సంవత్సరాల నుంచి రైతులలో ఆందోళన వున్నది. ప్రభుత్వం ఆలోచనలోవుండి కూడ దానికి ఒక స్వరూపంతెచ్చి అమలు చేయడం జరగడంలేదు. ఆ స్కీమును యీ సంవత్సరమే అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. మన ప్రభుత్వానికి ఆర్థిక బలం లేకపోయినా కేంద్రం ద్వారా అయినా, లేక ప్రపంచ బ్యాంకు ద్వారా నైనా వారిని సంప్ర దించి తప్పని సరిగా తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. అగ్రికల్చర్ యూని వర్శిటీ ఎమర్జన్సీ వలన గాని, యితర కారణాలవల్ల గాని వస్తుందో రాదోననే భయం వున్నది. వ్యవసాయశాఖామాత్యులు భయపడవలసిన అవసరంలేదు. సాధించుకుంటాం అని ఒక ప్రకటన చేశారు. మనం తప్పనిసరిగా సాధించుకో వలసి యున్నది. 3 వ ప్రణాళికలో నాగార్జున యూనివర్శిటీ గాని, అమరావతి యూనివర్శిటీగానీ ఒక క్రొత్త యూనివర్శిటి స్థాపించుకోవాలనుకున్నాము. దీనినికూడ విడువకూడదు. సాధించుకోడానికి ప్రయత్నం చేయాలి. అవసరమైతే అన్నిరాజకీయ పార్టీలనుసమావేశపరచిఅందరిసమ్మతితో indirectగా పన్నులువేసుకొనిఅయినా యీబృహత్తర ప్రణాళిక సాధించుకోవాలి. ఇంకా backward class అనీ, depressed class అనీ separate చేసుకుంటూ భావ సమైక్యతలేకుండా చేయడం జరుగుతోంది. దేశంలో నూటికి 90 మంది వెనుకబడ్డ వారున్నారు. బస్తీలలో ఒకరిద్దరు లక్షాధికార్లు తప్ప అంతా backward గానే ఉన్నారు. Backwardness అనేదానికి social గానే గాక, economic position ను బట్టి నిర్ణయించాలి. జాతి ఘర్షణ కలుగకుండా ఆర్థిక స్థితిని బట్టి వెనుకబడ్డ తనం నిర్ణ యించాలి.

مسٹر سلطان صلاح الدین اویسی (پتھر گٹی) ۔ جناب صدر ۔ آج جو بجٹ ہمارے سامنے آیا ہے اُس کے سلسلہ میں سب سے پہلے یہ عرض کروں گا کہ وزیر مالیہ نے جو بجٹ کی تقریر فرمائی اُس کا انگلو ترجمہ تو فراہم کیا گیا ہے لیکن افسوس ہے کہ اُس کا اُردو ترجمہ نہیں دیا گیا ۔ حالانکہ آندھرا پردیش بننے کے بعد اُردو کو یہاں کی علاقائی زبان قرار دیا گیا ہے ۔ اخبارات اور اسپیچس میں تو ہم سنتے ہیں کہ اُردو کو اس کا جائز مقام دیا گیا ہے ۔ لیکن عملاً کوئی کام اس کے لئے نہیں کیا جاتا ۔ دوسری چیز یہ ہے کہ یہ جو بجٹ بنایا گیا ہے وہ ہنگامی حالات میں بنایا گیا ہے ۔ لیکن دفاع کے تعلق سے اس میں ایسی کوئی رقم مختص نہیں کی گئی ۔ جس کی بنا پر عوام یہ سمجھ سکیں کہ ہماری ہمت افزائی کی جا رہی ہے یا یہ کہ ملک کی فلاح کا خاص طور پر خیال رکھا گیا ہے ۔ تیسری چیز یہ ہے کہ مرکزی اور ریاستی حکومتوں نے یہ طے کیا تھا کہ عوامی قرضہ سنٹرل گورنمنٹ وصول کرے گی لیکن الیکٹریسٹی بورڈ نے ۵ کروڑ کا قرضہ جاری کیا حالانکہ وہ بھی ریاستی حکومت کا جز ہے ۔ زمینات پر ٹیکس لگانے کے تعلق سے خاص طور پر حیدرآباد میں پڑتی زمینات پر ٹیکس لگانے کے تعلق سے جو کہا گیا اُس سلسلہ میں میں یہ کہوں گا کہ حیدرآباد میں غریب لوگوں کے پاس چھوٹی چھوٹی زمینات ہیں، حالیہ بارش میں جو مکانات منہدم ہو گئے وہ بھی زمینات خالی ہیں ۔ ایسی صورت میں اگر اُن پر بھی ٹیکس لگایا جائے تو سختی کا باعث ہوگا ۔ کیونکہ وہ لوگ مکانات منہدم ہونے کے بعد اپنے مکانات کی دوبارہ تعمیر یا ترمیم تک نہیں کرا سکتے ۔ پھر وہ یہ ٹیکس کیسے ادا کر سکیں گے ۔ یہ چیز اُن کے لئے ناقابل برداشت ہوگی ۔ البتہ یہ کیا جا سکتا ہے کہ جن لوگوں کے پاس بڑی بڑی زمینات ہیں اُن پر یہ ٹیکس لگایا جا سکتا ہے ۔ لیکن جو لوگ اپنا مکان تک نہیں بنا سکتے اُن کی اراضی پر یہ ٹیکس لگایا جائے تو ناقابل برداشت ہو جائے گا ۔ دوسری چیز یہ ہے کہ ہر سال موازنہ میں دس لاکھ روپیہ بیروزگاری دور کرنے کے لئے رکھے جاتے تھے ۔ لیکن اس سال شہر حیدرآباد سے بیروزگاری دور کرنے کے لئے وہ رقم موازنہ میں نہیں رکھی گئی ۔ ہونا تو یہ چاہئے تھا کہ گذشتہ سال جو رقم اس کے لئے رکھی گئی تھی اُس میں اضافہ کیا جاتا

لیکن اس کے برخلاف اس سال وہ رقم ہی نہیں رکھی گئی۔ گذشتہ سال بھی جو رقم بیروزگاری دور کرنے کے لیے رکھی گئی تھی اس کا صحیح مصرف نہیں ہوا۔ اور نہ بیروزگاری دور ہوئی۔ اس رقم میں سے ایسے لوگوں کو قرضے دیئے گئے جنہوں نے اس کا صحیح استعمال نہیں کیا۔ اور جو بھی کارخانے اس رقم سے قائم کئے گئے وہ بعد میں بند ہو گئے۔ نتیجہ یہ ہوا کہ بیروزگاری میں کمی نہیں ہوئی۔ افسوس کی بات یہ ہے کہ اس طرف کوئی توجہ نہیں کی گئی۔ ہیوی الکٹریکلس کے تعلق سے کہا گیا وہ قائم کی جائے گی۔ اور ملک میں جو بیروزگاری پھیلی ہوئی ہے اس کو دور کرنے کی کوشش کی جائے گی۔ لیکن یہ کب قائم ہوگا معلوم نہیں۔ بلدیہ کے تعلق سے میں یہ عرض کروں گا کہ بلدیہ کو ہر سال (۱۰) لاکھ روپے کی مدد دی جاتی تھی۔ لیکن اس سال یہ رقم بلدیہ کے لئے موازنہ میں نہیں رکھی گئی۔ آندھرا پردیش بننے کے بعد حیدرآباد اس کا پایہ تخت بنا۔ کیونکہ آپ کو حیدرآباد کو پایہ تخت بنانے کی دعوت دی تھی۔ آپ خود تشریف لائے اور اس کو پایہ تخت بنایا۔ اس سلسلہ میں سنٹرل گورنمنٹ نے ۴ کروڑ روپے آپ کو دئیے تھے تاکہ وہ رقم آپ یہاں خرچ کریں۔ لیکن اس رقم کو آپ نے یہاں پر خرچ نہیں کیا۔ حیدرآباد کے عوام اتنے بڑے بوجھ کو برداشت نہیں کر سکتے تھے۔ یہاں پر آندھرا پردیش بننے کے بعد کئی کالونیز بنائے گئے۔ جس کا نتیجہ یہ ہوا کہ بجلی کا صرفہ زیادہ ہو گیا۔ شہر میں بلدیہ کی جو آراضیات تھیں وہ ختم ہو گئیں نقصان کا بار بلدیہ برداشت نہیں کر سکتی۔ اس لئے میں کہوں گا کہ اس کا خاص خیال رکھا جائے۔ اور بلدیہ کو کافی مدد دی جائے۔ اور شہر حیدرآباد کی بے روزگاری دور کرنے کے لئے جلد از جلد کوشش کی جائے۔ اس کے بعد ہمارے سامنے یونیورسٹی کا مسئلہ آتا ہے۔ حال ہی میں وہاں جو ہنگامے ہوئے ان سے پتہ چلتا ہے کہ بعض لوگ یا بعض عناصر ہمارے قومی اتحاد کو ختم کرنے کی کوشش کرنا چاہتے تھے۔ بظاہر تو ایسا معلوم ہوتا تھا کہ طلباء کا آپس میں لڑائی جھگڑا ہے۔ لیکن آپ اس واقعہ کی تہہ میں پہونچ کر دیکھیں تو معلوم ہوگا کہ بعض اساتذہ کا آپس میں اختلاف تھا۔ جنہوں نے یہ ہنگامہ کر دیا۔ بعض لوگ یہ چاہتے تھے کہ چیف پروکٹر کو ہٹا کر ان کی جگہ پروکٹر کو چیف پروکٹر بنایا جائے۔ اس طرح ہمارے اتحاد کو دھکا پہونچانے کی کوشش کی گئی۔ یہ ایک انتہائی بری بات تھی۔

ڈیفنس فنڈ کے تعلق سے میں یہ کہوں گا کہ یہاں پر بھی ایک کمیٹی بنائی گئی تھی۔ اس میں صرف ایسے لوگوں کو لیا گیا جن کا تعلق برسر اقتدار جماعت سے تھا۔ میرے حلقہ کی حد تک تو مجھ سے کہا گیا کہ آپ

ڈیفنس فنڈ وصول کریں لیکن پھر آپ نے خود جا کر یہ فنڈ وصول کر لیا اور مجھے بدنام کرنے کی کوشش کی۔ دوسری چیز یہ ہے کہ ملازمین سرکار کی سہولت کی خاطر کو آپریٹو سوسائٹیز بنائی گئی ہیں جن کے ذریعے سستے داموں پر غلہ وغیرہ دیا جائیگا۔ اس سلسلہ میں میں یہ کہوں گا کہ وظیفہ یاب ملازمین کو بھی اس میں شریک ہونے کا موقع دینا چاہیئے۔ پڑاؤ زمینات کے تعلق سے میں کہوں گا کہ جو بڑی بڑی زمینات ہیں اُن کو حکومت اپنی نگرانی میں لے لے۔ لیکن اس کے ساتھ ساتھ جو لوگ پریشان حال ہیں۔ جن کے مکانات گر گئے ہیں اُن کو قرض دے کر حکومت سہولت فراہم کر سکتی ہے۔ ملازمین سرکار کے وظیفہ کی عمر میں اضافہ کے تعلق سے یہ عرض کروں گا کہ اکثر ریاستی حکومتوں نے اس کو قبول کر لیا ہے۔ آندھرا پردیش میں بھی آئی۔ اے۔ ایس عہدہ داروں کی حد تک اس کو تسلیم کر لیا گیا ہے۔ لیکن دوسرے ملازمین کی حد تک اس کو ابھی تک قبول نہیں کیا گیا۔ اس وقت بہت سے ملازمین سرکار ایسے ہیں جو آئندہ دو تین سال میں وظیفہ پر علیحدہ ہو جائیں گے۔ اگر اس کو تسلیم نہیں کیا گیا تو بہت سے مسلم ملازمین کو وظیفہ پر علیحدہ ہو جانا پڑے گا۔ اس لئے میں یہ عرض کروں گا کہ وظیفہ کی عمر میں اضافہ کی جو تحریک ہے۔ اس کو قبول کر لیا جائے۔ تاکہ ملازمین سرکار کی ہمت افزائی ہو سکے۔ اس میں ہمارے ملک کا فائدہ بھی ہو گا۔

فوجیوں کے تعلق سے میں یہ عرض کروں گا کہ جو لوگ محاذ جنگ پر ہیں اُن کو کافی سہولتیں دی جائیں اور اُن کی اراضیات کے مقدمات جو مختلف عدالتوں میں زیر دوران ہیں، اُن کا جلد از جلد تصفیہ کرنے کے لئے ہدایت دی جائے۔ اس کے علاوہ اُن کے افرادِ خاندان کو غلہ وغیرہ سستے داموں پر حاصل کرنے کی سہولت دی جائے۔ تاکہ اُن لوگوں کو سکونِ قلب حاصل ہو سکے۔

श्री रामचन्द्रराव देशपांडे (नारायणखेड): अध्यक्ष महोदय आज हमारे सामने वित्तीय आय-व्यय का विवरण है, इस सम्बन्ध में मैं यह कहने पर विवश हूँ कि यह उत्तेजन देनेवाला नहीं है बल्कि यह एक अवास्तववादी और अंकों की जादूगरी वाला बजेट है। मैं इसको इसके सिवा और कुछ नहीं कह सकता। इसी के साथ साथ मैं आपके द्वारा यह कहना चाहता हूँ कि इस सभा में भाषण देनेवालों के तीन दर्जे हाते हैं। एक तो वह सदस्य हैं जो टैक्सेशन के सिद्धांतों पर चर्चा करते हैं। दूसरे वे हैं जो अपने अपने नियोजिक वर्गों के बारे में अपना विचार प्रकट करते हैं और तीसरे वह हैं जो अन्य कार्यों के बारे में और भिन्न भिन्न बातें यहाँ कहते हैं। यहाँ कहने का उद्देश्य यह होता है कि सरकार कम से कम उन कामों की ओर ध्यान दे और यह महसूस करे कि उन कामों को करने की आवश्यकता है। जाहेर है कि जो काम भिन्न भिन्न नियोजक वर्गों में होगा वह पूरे देश की प्रगति के लिए ही होगा। लेकिन हम यहाँ यह देखते हैं कि जब कोई सूचना यहाँ इस साइड से आती है तो इसको इस दृष्टि से देखा जाता है कि वह अपोझीशन की ओर से आई है। यह बात ठीक नहीं है। इन सूचनाओं पर रचनात्मक दृष्टि से विचार किया जाना चाहिए।

इसके बाद मैं यह कहूँगा कि हमारे संमाननीय मंत्रीजी ने जो वित्तीय भाषण दिया उसमें कृषि के उत्पादान को बढ़ाने की ओर बहुत जोर दिया गया। यह भी कहा गया कि माइनर एरिगेशनसोरसेस (Minor Irrigation Sources) के लिए लगभग ५ करोड़ रुपये की रक़म रखी गई है। और यह कहा गया कि चूंकि हमको कृषि उत्पादन बढ़ाना है इसलिए हम इस बारे में हर प्रकार का प्रयत्न करेंगे। लेकिन मुझे बड़े खेद के साथ यह कहना पड़ता है कि जिन साधनों के द्वारा उत्पादन बढ़ाया जा सकता है उनकी ओर पूरा ध्यान नहीं दिया जाता। मेरी दृष्टि में कई ऐसे तलाब हैं जिनका सरवे १९५४, १९५५, १९५६ में हुआ जिसको आज पांच साल से अधिक का समय होता है। लेकिन सरकार की ओर से आज तक उनकी दुरुस्ती या मरम्मत का कोई प्रयत्न नहीं किया जाता। इनकी files तो बड़ी बड़ी बनती हैं लेकिन काम कुछ नहीं होता। मैं मंत्रीजी से यह पूछना चाहता हूँ कि क्या सिर्फ फाइल्स बनाने से या ज्यादा से ज्यादा सरवे कर लेने से उद्देश्य पूरा हो जाता है। यदि तालाब न बनें तो क्या इसी तरह से हमारा एगरिकलचरल उत्पादन बढ़ेगा। मैं आपके सामने उदाहरण रखना चाहता हूँ। मेदक जिले में ज़िला

परिषद ने नारायणखेड़ और जहीराबाद के ताल्लुक मे लिस्ट बनाई है जहाँ ऐसे सैकड़ों तलाब हैं जिनका सरवे हो चुका है, इसको चार पाँच साल का समय हो चुका है लेकिन आज तक उसपर कोई एकशन नहीं लिया जाता। मैं यह कहूँगा कि जब सरकार भी उत्पादन बढ़ाने का ध्येय रखती है तो जल्द से जल्द इन तालाबों की दुरूस्ती का प्रबन्ध कर दिया जाये।

इसके बाद मुझे मीडियम और माइनर इरिगेशन के ताल्लुक मे कुछ कहना है। मीडियम इरिगेशन के ताल्लुक मे यह बताया गया था कि दूसरी पंचवर्षीय योजना में जो योजनाएँ थीं उनके अनुसार नारायनखेड़ का नल्लावागू योजना भी थी। इसके तहत सात हजार एकड़ भूमि सेराब होती है और यह २४ लाख रुपये का स्कीम था। यह १९५४ में अंडर एगज़ामिनेशन (Under examination) था और इसको दूसरे पंचवर्षीय योजना में पूरा हो जाना चाहिए था। मैं यह कहूँगा कि यह एक ड्राट एरिया (drought area) है, वहाँ सब खुशकी जमीनात हैं। और उन्हें डेवलप करने की अत्यन्त आवश्यकता है। इसको दूसरे प्लान में रखने के बावजूद अब डिसम्बर में हमको यह जवाब दिया जाता है कि (Waiting echnical tclearance) मैं यह पूछना चाहता हूँ कि अगर टेकनिकल किलयरेन्स के लिए इस तरह कई कई साल लेते जायें तो क्या यह स्कीम अमल में आयेंगे भी या नहीं। यदि ऐसा हो तो हमारा उत्पादन किस तरह से बढ़ेगा। इसी तरह मांजरा नदी की योजना भी थी। वहां लिफ्ट इरिगेशन स्कीम (Lift irrigation scheme) पामपाड की थी जिसके तहत दो हजार एकड़ भूमि आती है। इसके तहत एक हजार एकड़ हेवी इरिगेशन और एक हजार एकड़ लाइट इरिगेशन का अन्दाजा था। और इसके बारे में यह भी कहा गया था कि (It is a feasable and remunerative scheme) इसके सिवा नवनूर की स्कीम ड्राप करने के बावजूद इस स्कीम को आज तक नहीं लिया गया। वहाँ एक अमेरिकन एक्सपर्ट कोल (Cole) भी आये थे और उन्होंने यह राय प्रगट की है कि तेलंगाना की स्कीम्स में इस स्कीम पर सबसे अधिक जोर देना चाहिए। लेकिन इसको भी आज तक नहीं लिया गया।

लैंड रेवेन्यु के सम्बन्ध मैं मुझे यह कहना है कि हमारे पास नया लैंड रेवेन्यु एसेसमेंट बिल आया है। इसकी रोशनी में बाकी एडीशनल रेवेन्यु टेक्सेस नहीं लेना चाहिये। मैं आपको उदाहरण बताऊँगा। अन्दाज में यह कहते हुए कि अभी रेवेन्यु

असेसमेंट नहीं हुआ है पुरानी धाराएँ ही है, इसलिये कास्ट को मीट करने के लिये खुशकी जमीनात पर दो आने और तरी जमीनात पर चार आने लगाये गये। इसके बाद यह कहकर कि यह तीस साल पहले के धारे हैं स्पेशल लेवी लगाई गई। लेकिन इसके साथ भी वह एडीशनल टेक्स लिया जा रहा है। यह कोई नीति है? मैं कहूँगा कि इसमें कोई न्याय नहीं है। इस पर ध्यान देने की आवश्यकता है। यह कहा जाता है कि उत्पादन बढ़ायें। लेकिन हमारे पास अतिवृष्टि और अनावृष्टि के कारण फस्लें खराब हो जाती हैं। ऐसी सूरत में किसानों को क्या सुविधा दी जाती है। मैंने माल मत्री जी के सामने ऐसे कई केसेस लाये थे। लेकिन आज तक उनपर कोई अमल नहीं होता।

अब लैंड एंड आरडर के सम्बन्ध में कुछ कहने की जरूरत समझता हूँ। पोलिस एड-मिनिस्ट्रेशन पर बजेट में करोड़ों रुपये नज़र आते हैं। लैकिन मैं यह कहने पर मजबूर हूँ और अखबार देखनेवालों को भी यह मालूम होगा कि सिर्फ ज़हीराबाद में एक साल में २६ मरडर होते हैं लेकिन उन पर आज तक कुछ नहीं हुआ।

यह क्यों हो रहा है। नारायणखेड में कोई महीना ऐसा नहीं जाता जिसमें कोई मरडर नहीं हुआ हो, कोई डाका न पड़ा हो, कोई राबरी न हुई हो। मेरे पास इस बात का रेकार्ड और एविडेंस मौजूद है कि वही पोलिस जिसपर लैंड एंड आरडर की जिम्मेदारी है वही मरडर और राबरी करवाती है। मेरे पास उदाहरण हैं। डकैती के ऐसे भी केसेस हैं जिन में पोलिस स्टेशन से बदूक दिये गये। और इनमे पोन लाख और दो दो लाख के डाके होते हैं लेकिन इस बारे में आज तक कुछ नहीं होता।

Mr. Deputy Speaker: Did you bring it to the notice of the Minister?

श्री रामचन्द्रराव देश पांडे: हां। मैं इस बात को सम्बन्धित मंत्री जी की दृष्टि में लाया हूँ। इनक्वाइरीज होती है लेकिन नतीजा कुछ नहीं निकलता। एक और सब इनस्पेक्टर का मकान है, एक और कांस्टेबल्स के मकान है, एक और सी० आई० डी० के आफीसर के मकान है और बीच में चोरियाँ होती है, लेकिन आज तक कुछ नहीं हुआ क्यों? आज ला एंड आरडर की यह हालत है। मैं कहूँगा कि लोगों के जान और माल की रक्षा की व्यवस्था होनी चाहिये।

इतना कहते हुए मैं अपने विचार खत्म करता हूँ।।

శ్రీ సి. కె. నారాయణరెడ్డి (పీలేరు) :— అధ్యక్షా, అదనపు భూమి శిస్తు చట్టమువల్ల 3rd class మరియు 4th class sources వున్న ప్రాంతాల లోని రైతాంగము మీద ఎక్కువ భారము పడినది. వారికి జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వము గమనించలేదు. డెల్టా ఏరియాలలో saline lands, tail end lands కి వేరే తరము రేటు నిర్ణయించారు. కొంచెమయినా న్యాయము కలుగచేశారు. కాని ఈ రైతాంగానికి న్యాయము కలుగచేయలేదు. దీనివలన రు 2/- లు కట్టే రైతు ఈ నాడు రు 6/- లు రు 9/- లు కూడ ఒక్కొక్కచోట కట్టవలసిన పరిస్థితి ఏర్పడు తున్నది. కరువు ప్రాంతాలలోని రైతాంగమునకు ఎక్కువ భారముగా వుంది. దీనిని గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఈ నాడు విద్యుచ్ఛక్తికి యూనిట్ కి 6 నయాపైసలు కట్టుకొనేది 8 నయాపైసలు కట్టుకొనే పరిస్థితి ఏర్పడినది. దీనివల్ల కూడ రైతాంగము చాల నష్టపడుతున్నది. Tariff rate కూడ Horse Power ఒకటింటికి రు 20/- లు వుండేది. రు 45—లకు పెంచారు. ఇది చాల ఎక్కువగా వుంది. Contracted load 10 Horse Power వుంటుంది. కాని నూతిలో నీరు తక్కువగా వున్నందువల్ల తక్కువ Horse Power గల motors ను పెట్టుకుంటారు. Connected load కు కాకుండా contracted load కి ఈ tariff rate నిర్ణయించారు. దీనివల్ల ఎక్కువ భారము పడుతోంది. ఇది గమనించి ఈ విద్యుచ్ఛక్తి చార్జీలు ఎక్కువచేయకుండా ఇప్పుడున్న పద్ధతిగానే వుంచాలని మనవి చేస్తున్నాను. రైతాంగానికి కలుగచేసే సదుపాయాలలో కూడ లోటు పాట్లువున్నవి. Land Mortgage Banks లో అప్పులకోసము అప్లికేషన్సు పెట్టి వున్నారు. 1½ సంవత్సరము నుంచి అప్లికేషన్సు pending లో వున్నవి. అవి sanction కాలేదు. అంతలోగా అప్పులు తీర్చేదానికి loans ఇవ్వవద్దని, అభివృద్ధి పనులకే డబ్బు ఇవ్వాలని ఆర్డర్సు ఇచ్చారు అని తెలుస్తున్నది. ఇది చాల అన్యాయము, రైతాంగము పాత అప్పులు తీరిస్తేనే ఉత్సాహముతో అధికోత్పత్తి కోసము కృషి చేస్తారు. కాబట్టి ఈ విషయము ఆలోచించాలని కోరుతున్నాను. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఒక ఫార్సుగా తయారయినదని చెప్పక తప్పదు. ఒక్కొక్క టీచరు 60 మంది పిల్లలు అని ration fix up చేశారు. దీనివల్ల చాలమందికి నిరుద్యోగ పరిస్థితి ఏర్పడుతున్నది. పెద్దవారు తమ పిల్లలకు tut'ons చెప్పించుకొంటున్నారు. మిగిలిన వారందరికి అన్యాయము జరుగు తున్నది. ఈ విషయముపై రైతాంగానికి చాల నిరసన వుంది. అసంతృప్తివుంది.

మా ఏరియాలో కప్ప మడుగు గాజులేరు అనే ప్రాజెక్టు వుంది 7. సంవత్సరాల నుంచి investigation జరుగుతున్నది. మొన్న ఒక ప్రశ్న వేస్తే investigaton stage లో వుందని మంత్రి గారు చెప్పారు. ఎప్పటికి finalise అవుతుందో అర్థముకాకుండా వుంది. Investigation తొందరగా పూర్తి చేయించి పని ప్రారంభింపచేయాలని కోరుతున్నాను. మంత్రులు ఆయా ప్రాంతాలకువచ్చినప్పుడు మెమోరాండములు ఇస్తూవుంటాము. మెమోరాండములు ఇచ్చినప్పుడు వెంటనే investigation కొరకు పంపిస్తారు. దానితో తృప్తిపడే స్థితిలో లేరు ప్రజలు. Investigation జరిగి 5-6 సంవత్సరాలయినప్పటికీ ఏమీ ఉపయోగము కలుగుటలేదు. కాబట్టి పనులు తొందరగా చేయాలని కోరుతున్నాను. Employment విషయంలో Highways Employees పరిస్థితి చాల అధ్వాన్నముగా వుంది. 10, 15 ఏళ్ళ సర్వీసు వున్న వారిని పర్మనెంటు చేయక retrench చేస్తున్నారు. ఆడిపార్టుమెంటును అడిగితే జిల్లాపరిషత్తులకు యీఇండ్లు కేటాయించాము అని చెబుతున్నారు. జిల్లా పరిషత్తు వారిని అడిగితేనే అమలు జరపడము వారి వంతు అంటున్నారు. ఈ డిపార్టుమెంట్సులో coordination లేక ఈ employees కి తీరని నష్టము కలుగుతోంది. దీనిని సవరించాలని కోరుతున్నాను. ప్రభుత్వముచేసే చట్టాలను ప్రభుత్వమే నెరవేర్చడములేదు. అలా retrench చేసినపుడు వారికి compensation ఇవ్వవలసిన అవసరం ఉంది. అదేవిధముగా Highways employees విషయములో అనుసరించలేదు. Laboyr act ప్రభుత్వము అనుసరించేదలేదు. 240 దినాలు ఒక ఉద్యోగి పని చేస్తే permanent చేయవలసిన అవసరము ఉంది. ఒక uniform policy లేదు. కొన్ని రోడ్డు జిల్లా పరిషత్తు క్రింద కొన్ని రోడ్సు highways క్రింద ఉన్నవి. అన్ని రోడ్సు highways క్రిందనే పెట్టి సరిగా maintain చేయవలసిన అవసరం వుంది. ఈ విషయాలను ప్రభుత్వము వారు గమనించి వీరికి న్యాయము కలుగచేయాలని కోరుతున్నాను. ఇక హాస్పిటల్సు చాల అధ్వాన్న పరిస్థితితో వున్నది. అక్కడ మందులు ఉచితముగా దొరికే పరిస్థితిలేదు. ఈ విషయములో కూడ శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను- Pilot projects అని చెప్పి 11 తాలుకాలలో తీసుకొన్నారు. సెంట్రల్ గవర్నమెంటు 8 కోట్ల రూపాయల వరకు sanction చేసినామని అన్నారు. 5 కోట్ల 64 లక్షలు sanction చేసినట్లు పత్రికలలో చూశాము దీని విషయము బడ్జెటులో ఏమీలేదు. ఈ డబ్బు కరువు ప్రాంతాలలో ఖర్చు పెట్టే దానికి పథకాలువేసి తొందరగా వచ్చేటట్లు చేయాలని కోరుతూ ఈ అవకాశము ఇచ్చినందుకు ధన్యవాదాలు తెల్పుతూ విరమిస్తున్నాను.

re: change in the order of demands to be taken up for discussion

Mr. Deputy Speaker :— I have to announce the following changes in the decisions of the Business Advisory Committee held on the 20th February, 1963

Discussion on Demand No. XX - Agriculture, Fisheries and Animal Husbandry, Forest department, Capital outlay on schemes of agriculture improvement and research, Capital Outlay on Forests will be taken up only on one day on 6-3-1963 instead of 2 days as announced earlier.

Discussion on Demands No. XXV, XXVIII - Community Development Projects, National Extension Service and Local Development Works, Other Miscellaneous Social Developmental organisations will be taken up on two days, i. e., 7th and 8th March, 1963 instead of one day as announced earlier.

Discussion on Demands No. XXI - Administration of Justice, and No. XXII - Jails, will be taken up only on one day on 22nd March, 1963 instead of 2 days announced earlier.

Discussion on Demand No. XXIII - Cooperation will be taken up on 23rd March, 1963.

(*Mr. Speaker in the Chair*)

Discussion on a Matter of urgent Public Importance under Rule 70.

re:—Distress caused to Goldsmiths consequent on the implementation of the Gold Control Order.

Mr. Speaker:—Several members have given notice under several rules of the Assembly Rules requesting that discussion may be allowed either under Rule 70 or at least Rule 74 etc. Members Sarvasri Vanka Satyanarayana, Ramachandra Rao, Seetharamayya, Pitchaiah, K. Narayanareddy, P. V. Ramana, K. Govindarao have given notice of adjournment motions and all of them have been disallowed.

Under Rule 74 notice has been given by Sarvasri T. V. Chalapathi Rao, Vavilala Gopalakrishnayya, Tenneti Viswanadham, A. Sarveswara Rao, Seshavataram, Vanka Satyanarayana, K. L. Narasimha Rao, Potharaju and Smt Kamaladevi. This also has been disallowed.

Discussion on a matter of urgent public importance under rule 70 re: Distress caused to goldsmiths consequent on the implementation of the Gold Control Order

Under Rule 70, Sarvasri Vavilala Gopalakrishnayya. Tenneti Viswanadham, Ramireddy, Potharaju, Vajravelu Chetty, Chenchayya, Govindarao, Ramana, Seetharamayya, G. C. Venkanna have given notice. I have decided to allow two hours discussion under Rule 70. All members may not get an opportunity of speaking. I will call at least 8 or 10 members and I would request them to be as brief as possible, each not taking more than 5 or 6 minutes.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, దేశంలో వచ్చిన అత్యవసర పరిస్థితుల కారణంగా, దేశంలోని ఆర్థిక విధానములో వచ్చిన మార్పుల కోసం, ద్రవ్య సేకరణ కోసం బంగారం మీద కంట్రోలు ధర నిర్ణయించారు. డిఫెన్స్ ఆఫ్ ఇండియా యాక్టు క్రింద. బంగారం మీద కంట్రోలు నిర్ణయించటంలో ఉద్దేశం హోర్డింగ్ పట్టుకోవాలని. అంతవరకూ ఎవరికీ అభ్యంతరం లేదు. కాని తుపాకి బెట్టి పులిని కాల్చబోయేటప్పటికి మేక చచ్చిపోయిన పద్ధతిలో ధనవంతులు దాచుకొన్న బంగారాన్ని ఇతర దేశాలకు స్పెక్యులేషన్‌తో పోకుండా అరికట్టటానికి ప్రయత్నిస్తే సాధారణ జీవనంతో గడుపుతున్న స్వర్ణకారులకు నిరుద్యోగం ఏర్పడి అవస్థల పాలౌతున్నారు. వారు ఉపవాసాలు చేస్తున్నారనటం న్యాయం కాదు. ఉద్దేశ పూర్వకంగా చేసింది ఉపవాసం అవుతుంది. విధిలేక చేసింది లంఖణం అవుతుంది. వారి జీవితం అంతా లంఘణాలతో నడిచే స్థితి ఏర్పడింది. అనేక చోట్ల ఆత్మహత్యలు కావలసివస్తున్నది. అతను పని చేస్తేనే ఎవరైనా పని ఇస్తారు, ఇల్లు ఇస్తారు. కాని ఈ నోటీసు ఇచ్చిన తరువాత పనిలేక పోవటంవల్ల ఇండ్లు ఖాళీ చేయమంటున్నారు. తిండి లేక బజార్లలో తిరుగుతూవుండే పరిస్థితి కలుగుతున్నది. ఒక సామెత కూడా వుంది. వారికి మధ్యాహ్నం వరకు కరువు సాయంకాలానికి తిండి అని. వారు నిరుద్యోగులుగా వున్నారని చెబితే కేంద్ర ఆర్థిక మంత్రిగారు దేశంలో వున్న నిరుద్యోగులందరకూ ఉద్యోగాలు క్రియేట్ చేయలేము కనుక వీరికి కూడా చేయలేమని చెప్పారు. అది నిజం కావచ్చు, దానంతట అది వస్తే అలాగనే అనుకోవచ్చు. కాని మనం చేసిన దానివల్ల కలిగిన ఫలితం కనుక మనం కొంతవరకు రిలీఫ్ ఇవ్వకపోవటం న్యాయం కాదు. 14 క్యారెట్లకు మించిన బంగారంతో వస్తువులు చేయకూడదని అంటున్నారు. భద్రత కోసం సామాన్య జనం బంగారాన్ని వాడుకొం

టూవుంటే దీనివల్ల వారికి ఆ భద్రత లేకుండా పోతుంది. 14 క్యారెట్ల బంగారంతో వస్తువులు చేయిస్తే వాటికి ఆ మెత్తదనం రాదు, ఆ పాటవంరాదు, ఆ కళా కారత్వం రాదు. కనుక ఎవరూ చేయించుకోరు. అందువల్లవారికి నిరుద్యోగం ఏర్పడింది. అందువల్ల వారికి కనీసం రిహాబిలిటేషన్ క్రింద వంద రూపాయలో, రెండువందల రూపాయలో వెంటనే ఇచ్చి వారికి కొంత సహాయం చేయాలి. ఇండ్ల నుండి వెళ్ళగొట్టుతున్నారు కనుక వారికి గవర్నమెంటు స్థలాలు ఇవ్వాలి. అందరికీ గవర్నమెంటు సహాయం చేయలేక పోవచ్చును. అందరికీ అన్ని రకాలుగా సహాయ పడవచ్చును కదా. ఇవాళ గడియారాలు మొదలైన సున్నితమైన వస్తువులు తయారు చేయటానికి గవర్నమెంటు ఫ్యాక్టరి పెడుతున్నది. దానిలో క్వాలిఫైడ్ పీపుల్ కావాలని అంటున్నారు. స్వర్ణకారులలో చాలా నైపుణ్యం కలవారు వున్నారు. అటువంటి వారికి సహాయం చేయాలి.వారికోసంస్మాల్ స్కేల్ ఇండస్ట్రిమాదిరిగాకాని,కాటేజ్ ఇండస్ట్రి మాదిరిగా కాని గవర్నమెంటే పెట్టివారికిసౌకర్యాలు కలుగచేయకపోతే వారు నిరాధారులై తిండికి లేక మాడిపోవలసివస్తుంది. గవర్నమెంటు పాలసీలో వున్న ఓల్డేజ్ పెన్షన్ వారికి ఇవ్వవలసివుంది. వెండి మీద కూడ నిషేధం వచ్చింది. దాని వల్ల వారి పరిస్థితి మరింత తలక్రిందులయ్యే ప్రమాదం వుంది. బంగారంలో మరో పదార్థం కలుప వచ్చుకదా అంటారు. కలిపితే ఇత్తడి, రాగి కలుపుతారు. రాగి కలిపేది ఆంధ్రలో వాడతారు. ఇత్తడి కలిసింది తెలంగాణాలో వాడతారు. 14 క్యారెట్లపైన దానికి తెలుపు రావాలన్నా, ఎరుపు రావాలన్నా వాటిలో ఏ మార్పు చేయకుంటూ వుండటం కష్టం. తెల్లవారేసరికి ప్రకటన వచ్చేసరికిఅంతా తిండిలేని - పరిస్థితిలో మిగిలిపోయారు. బంగారంవుండేవారికి యీ ప్రమాదం లేదు.వారికి టైమ్ ఇచ్చారు. సర్దుకోటానికి వీలు కలిగింది. కేంద్రప్రభుత్వ ఉద్దేశం స్వర్ణకారులను ఇబ్బంది పెట్టాలని కాదు. కాని ఆ ఫలితం వారికి తగిలింది. అలా నష్ట పడిన వారికి రక్షణ కలుగచేయకపోతే వారు చాలా కష్టాలు పడవలసివస్తుంది కనుక వారికి వెంటనే సౌకర్యాలు కలుగచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. వీరభద్రరావు (రాజమండ్రి) :— అధ్యక్షా, చైనా మనదేశం మీద దండెత్తిన తరువాత అనేక అత్యావసర పరిస్థితులు ఏర్పడటం, దాని

వల్ల స్వర్ణకారులకు నిరుద్యోగం కలిగి తిండికి లేకుండా ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఏర్పడిన మాట నిజమే. రాజమండ్రిలో చూస్తే వారు తిండికి ఇబ్బంది పడటంవల్ల అక్కడి సంఘాలు చందాలు వసూలు చేసి ఇంటింటికి బియ్యం ఇవ్వటం జరిగింది.

ఈ విషయాలన్నీ కూడా మన ముఖ్యమంత్రిగారికి మెమొరాండాల ద్వారా ఆయన పర్యటన చేసినప్పుడు, చెప్పుకొనడం జరిగింది. అదేవిధంగా మన Finance Ministerగారికి, శ్రీ లక్ష్మీనరసయ్యగారికి, కూడా ఈ memorandamలు ఇవ్వడం జరిగింది. దానికి మంత్రి వర్గం అంతాకూడా పూర్తిగా సానుభూతితో చూస్తామని అందులో ముఖ్యమంత్రిగారు వెంటనే దీనిని అమలు పరచడానికి, వారికి సహాయం చేయడానికి హామీ ఇచ్చారు. ఈవిషయంలో మంత్రి వర్గము 2 లక్షలు వెంటనే కేటాయించినట్లు కూడా తెలుస్తున్నది. వీరందరిని కూడా Director of Agriculture దగ్గరకు పంపించడం, వారు discuss చేయడం కూడా జరిగింది. వారికి వెంటనే చిన్న చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటుచేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తూన్నది. వారి దుస్థితిని గమనించి, ఎంతో సానుభూతితో మన మంత్రి వర్గము వారి విషయం ఆలోచిస్తున్నందుకు వారికి నా అభినందనలు తెలుపక తప్పదు. చిన్న చిన్న కుటీర పరిశ్రమలంటె, చిన్న చిన్న plastic toys, ఇతర వస్తువులు, సిరా తయారు చేయడం, car silencers, ఇటువంటి వస్తువులన్నీ machine తోకాకుంటే, manual labourతో చేసేటటువంటి పరిశ్రమలన్నీ ఏర్పాటు చేసి వారికి సహాయం చేయడానికి ఈ రోజున ప్రభుత్వము పూర్తిగా సహకరిస్తుంది. అందుచేత స్వర్ణకారులే కాకుండా, ఇతర ప్రజలు కూడా ప్రభుత్వాన్ని అభినందించవలసియున్నది. అంతేకాకుండా, ఈ స్వర్ణకారులు కూడా gold control నిబంధనలన్నిటి విషయంలోను పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ రోజున ఈ అవకాశాలన్నీ తప్పకుండా ఉపయోగించుకొంటారు. అందులో ఇదివరకే బంగారపు వస్తువులను తయారు చేసేటప్పుడే ఏ రోజు పనిచేయక పోతే ఆ రోజు వారికి గడిచేది కాదు. అందుచేత వారంతా కూడా ఈ కుటీర పరిశ్రమలకు తప్పకుండా వచ్చి వీటిని సద్వినియోగం చేస్తారని నేను ఆశిస్తూన్నాను. ప్రభుత్వము ఈ చిన్న చిన్న పరిశ్రమలను త్వరలోనే ఏర్పాటు

చేస్తారని, అందులో వారికి preference ఇస్తారని ఆశిస్తున్నాను. వారిలో qualified persons ఉన్నట్లయితే, ఉద్యోగాలు ఇవ్వడంలో వారికి preference ఇవ్వడం, తరువాత కొత్త industries పెట్టినట్లయితే, ఈస్వర్ణకారులవృత్తి నుండి తొలగింపబడినటువంటి వారికిఉద్యోగాలు ఇవ్వడము ధర్మము. ఉదాహరణకు రాజమండ్రిలో కొత్త paper mills స్థాపిస్తామనేటటువంటిది ఉన్నది. అందులో ఇటువంటి స్వర్ణకారులకు అవకాశం ఇచ్చినట్లయితే, వారికి ఉండే కష్టాలు తొలగించినవారు అవుతారు. అందుచేత ప్రభుత్వము ఆటువంటి సానుభూతితో ఆలోచిస్తారని ఆశిస్తున్నాను. తరువాత, ప్రభుత్వము ఇంత సానుభూతితో చేసినటువంటి పనులను స్వర్ణకారులు సద్వినియోగము చేసుకొని బాగుపడతారని నేను ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ టి. పోతరాజు :—అధ్యక్షా, ఈబంగారం నియంత్రణ ఉత్తరువును అమలుపరచినటువంటి పద్ధతి చూస్తే ఇది ఇంకొక మద్యపాన నిషేధ చట్టముగా తయారవుతుందేమో అనిపిస్తుంది. అసలు మొత్తము ఈ gold control orders కేంద్రానికి సంబధించినవే అయినా, 1, 2 విషయాలు దానిమీద చెప్పితే ఈ House యొక్క అభిప్రాయాన్ని కేంద్రానికి తెలియచేస్తారనే ఉద్దేశ్యంతో చెపుతున్నాను. ఈ Gold Control orders అమలు జరపడంలో, ప్రభుత్వం యొక్క లక్ష్యం. బంగారంయొక్క ధర అంతర్జాతీయ ధరకు తగ్గించడమే, ఆధరకు వచ్చేటట్లు చేయడమే. నిల్వ బంగారం అంతా gold bonds లో తీసుకొని ఆరకంగా మన రక్షణ అవసరాలకు బంగారం అంతా వినియోగించాలని, smuggling లేకుండా చేయాలని వారి ఉద్దేశము. అయితే యిది అమలు జరిపినతరువాత మన అనుభవముచూస్తే, ఈమూడింటిలో ఏది నెరవేరేటట్లు కనపడలేదు. Hoarderd gold ఏమో బయటకి రాలేదు. బంగారం ధర తగ్గలేదు. పైపెచ్చు పెరిగిపోయింది, దీనివల్ల చిక్కు పరిస్థితులుమాత్రంవచ్చాయి. అదనంగా నష్టాలు మాత్రం అవుతాయి. లక్షలకొలది స్వర్ణకారులు అనష్టాలకు గురిఅయ్యారు, అందువల్లనేస్వర్ణకారులు హాహాకారాలు చేస్తున్నారంటే అదేమీ అతిశయోక్తికాదని నా ఉద్దేశము. ఎందుకంటె వారికి ఏ ఇతరవృత్తి చేతకాదు. కొంతమంది మిత్రులు చెవుతున్నారు, వారిని paper millsలో పెట్టాలని, లేక defence establisnmentsలో పెట్టాలని, కాని అది సాధ్యం అయ్యే విషయం

కాదు. ఎందుకంటె, వారు చాలా సున్నితమైన పనికి, శ్రమతక్కువతో చేసే ఓటువంటి పనికి అలవాటు పడినారు. తర తరాలనుంచి. అందువల్ల ఇలాంటి order అమలు జరిపేటప్పుడు, ఈప్రమాదాలను కేంద్ర ప్రభుత్వము ఎందుకు దృష్టిలో పెట్టుకోలేదో నాకు ఆశ్చర్యంగా ఉంది. బంగారం కావాలంటే ఇతర sources ఉన్నాయి. మన రక్షణ అవసరాలను కట్టుదిట్టం చేయవలసిందే, బంగారం ఉన్నటువంటి ఆ sourcesను గుర్తించి తీసుకోవలసి యుంటుంది. నైజాం నవాబుగారు ఉన్నారు, పెద్ద పెద్ద రాజులు, జమిందార్లు ఉన్నారు. వారి దగ్గర అనేక వందల కోట్లు విలువగల బంగారం ఉన్నది. వారివద్దనుంచి రాబట్టినట్లయితే వీరికి ఈబాధలు ఉండేవికాదు. Gold అంతాకూడ Gold Bondsలో పెట్టమని చెప్పవలసిందే. తరువాత 14 క్యారట్‌లో వస్తువులు చేయాలన్నారు. ఉన్నటువంటి వస్తువులు అమ్ముకోడానికి అవకాశం ఇచ్చారు. వస్తురూపంలో ఎంత బంగారమైనా ఉండవచ్చునని అన్నారు. నా అనుభవాన్ని చెప్పుతున్నాను. బెజవాడ marketలో ప్రతిరోజు వెయ్యితులాల బంగారం అమ్ముడుపోతుంది. తీరా లెక్కలు చూస్తే market మొత్తంమీద విల్వతేలింది 25 తులాలు అక్కౌంటుంది. యిది ఆశ్చర్యకరమైన విషయం. అందువల్ల ఇది మధ్యపాన నిషేధచట్టంలాగ తయారవుతుందని అనుకొంటున్నాను. ఇక ఉన్నవాళ్ళంతా ఎగబడి బంగారం కొనడం మొదలు పెట్టారు. బంగారములో వస్తువులు చేయడం కష్టముకాబట్టి చేసేటప్పుడు శబ్దం అవుతుంది కాబట్టి బంగారము అంతా machineలో పెట్టి వడ్డాణాల క్రింద లాగించడానికి మొదలు పెట్టారు. కొన్ని వైశ్య కుటుంబాలలో వందకాసులు పెడితే సరిపోయేటంతచుట్టున రేకులాగించేసి అది వడ్డాణంక్రింద, ఒకవస్తువుక్రింద ఇంటిలో పారేయడం మొదలు పెట్టారు. కాబట్టి ఆ craze మాత్రం తగ్గుతుందంటే అది సాధ్యమయ్యేది కాదు. కాని, దీనివల్ల అదనపు చిక్కులు చాలా వస్తాయి. 14 క్యారెటు బంగారముతో చేయించుకోవాలంటె దీని విషయం ప్రభుత్వము ముందుగానే యోచించుకొని యుండవలసినది. ఎందుకంటె, బెజవాడలో నాకు తెలిసినంతవరకు చాలామంది నిపుణులు ఉన్నారు. వీరు ప్రభుత్వానికివిధేయంగా 14 క్యారేట్ goldను తయారుచేయటానికి అనేక రకాలైన పదార్థాలుకలిపి సర్వవిధములా ప్రయత్నము చేశారు. మొరార్జీదేశాయి గారు చెప్పినట్లు, వెండికలిపి. రాగి కలిపి, ఇంక ఏదేదోచేసి చాలాప్రయత్నించారు.

కాని దాని వల్ల పెళుసుతనమైనా వచ్చేస్తుంది. లేకపోతే వన్నె అయినా తగ్గిపోతుంది. అసలు 14 క్యారెట్ కొనడానికి ఎవరూసిద్ధంగాలేరు. అందువల్లఇప్పుడు క్రమ క్రమంగా తగ్గించవలసియుంటుంది. 22 క్యారెట్లుగాని, 20 క్యారెట్లుగాని పోనీకనీసం 18క్యారెట్లుకైనా ఉంచి ఉంటె ఒకవిధంగా ఉండేది. కానిఅమాంతంగా 14క్యారెట్లుఅనేటటువంటిఅదిrolledgoldవస్తువులాగావనికిమాలినవస్తువులాగతయారైంది.అదిప్రజలకుఏమాత్రంఇష్టంలేదు, అదివద్దుఅంటున్నారు. ఎందుకంటె 14క్యారెట్లు gold అని అంటె, అది చాలా పెడుసుగా ఉంటుంది. దానితో సున్నితమైన వస్తువులు చేయాలంటె అదివిరిగిపోవడం చాలా రద్దుకూడ ఎక్కువ అయిపోవడం జరుగుతుంది. దానితో ఒక చిన్న వస్తువు 10 రు. లు. కూలి యిచ్చి చేయిస్తే దీనివల్ల 10 రుపాయలబంగారము రద్దు అయిపోయే ప్రమాదం ఉన్నదని వాళ్ళు అనుభవముతో చెప్పుతున్నారు. అందువల్ల, ఇది కేంద్రప్రభుత్వానికి సంబంధించి నంతవరకు మన ప్రభుత్వం వారికి ఈ విషయాలు అందజేయవలసియున్నది. ఇ కొక ప్రమాదంకూడా ఉన్నది. గ్రామాలలో మన ఆర్థిక పరిస్థితిని దృష్టిలోపెట్టుకొంటె, బంగారం ఒక్కటే మనకు రక్షణ అన్నమాట. ఇది ఒక్కటే కుటుంబానికి ఒక రకమైన guarantee గా ఉంటుంది. ఏదైనా ఆపదవచ్చినప్పుడు, ఒక పాతిక, వందరూపాయలు కావలసివచ్చినప్పుడు, ఈ బంగారంను తాకట్టు పెట్టి తీసుకొనటం జరుగుతుంది. ఆ సదుపాయం ఇప్పుడు లేదు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో మనకేమీ ఉద్యోగాలు గ్యారంటీలేదు, జీవితము గ్యారంటీలేదు. సుఖంగా బ్రతికే అవకాశాలు లేవు, చదువుగ్యారంటీలేదు. ఇటువంటి పరిస్థితులలో వాళ్ళు నానాఅవస్థలుపడి తినేతిండి కూడా సరిగాతినకుండా, security కోసమని ఒక 5 కాసులో, 10 కాసులో బంగారం పెట్టకొని ఉంటె, అదికాస్తా వారి వద్ద మంచిలాగేస్తే, దానివల్ల ప్రజలలో చాలా గందరగోళం వచ్చింది. ప్రతిపక్షంనుంచి నేను చెప్పుతున్నానంటె నేను చెప్పలేను. కాని దీనికి చాలా వ్యతిరేక వాతావరణం ఏర్పడింది. అందువల్ల gold control orders ఎత్తివేస్తే చాలా మంచిది, ఎందుకంటె, prohibition చట్టము విషయంలో, మనకు ఇంత అనుభవం ఉండిన దానిని ఎత్తివేయడానికి సిద్ధంగాలేరు. కనుక ఒక దఫా దీనిని అమలు పరిసినట్లయితే, మరల తిపివేయడానికి prestige అడ్డంవస్తుంది. అందువల్ల కనీసం ఈ బంగారం విషయంలో అది వన్నె తగ్గకుండా ఉండేటట్లు minimum 20 గాని

18 గాని క్యారెట్లు ఉండాలని మన ప్రభుత్వం కేంద్రానికి recommend చేయాలని నా ఉద్దేశం. తరువాత వీరందరికి ఉద్యోగాలు చూపించే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వము లేదని నా ఉద్దేశము, మనము Budget General Discussion లో చూస్తున్నాము లక్షలమంది నిరుద్యోగులున్నారని. వారికి ఉద్యోగాలు చూపించ లేకుండా ఉన్నామని. అటువంటప్పుడు, వీళ్ళందరికి ఎక్కడనుంచి ఉద్యోగాలు చూపించగలుగుతామో నాకేమీ తోచడంలేదు. అందువల్ల ఈ బంగారము వన్నె అంతగా దిగిపోకుండా చూడటం అవసరం. రెండవది చాలా తీవ్రమైన చిక్కులలో ఈ ప్రజలు ఉన్నారు. వీరికి పని సాగె రోజులలోనే, పనిమూతపడి పోయేటప్పటికే, తిండి జరగదు. అటువంటప్పుడు ఈ పరిస్థితులలో ఏమీ మార్గంతోచక చాలామంది రాత్రిపూట రిక్షాలు లాగటమో లేక పరోక్షంగా అడుగుకొనటమో జరుగుచున్నది. ఇతర పని ఏదీచేయులేక నానాఅవస్థలు పడు తున్నారు. వీరు చాలావరకు అద్దె ఇళ్ళలో ఉంటున్నారు. అందువల్ల ఈ పరిస్థితు లలో వారు ఇకముందు అద్దె ఇచ్చుకోలేరని వారు కొన్నాళ్ళకు అద్దెఇవ్వక పోయి నప్పటికి, ఇప్పటివరకు ఇవ్వవలసిన అద్దె ఇవ్వక పోయినాసరే, ఇక వారిని ఆ ఇళ్ల లో ఉండనివ్వకుండా వెళ్లిపొమ్మంటున్నారు. అందువల్ల, గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు ఇటువంటి కుటుంబాలకు కొంత financial aid ఏదైనా, కుటుం బానికి ఒక వందో, 150 లేక 200 రూపాయలచొప్పున సహాయము చేసేటటు వంటి విధంగా కేంద్ర ప్రభుత్వము ఆలోచించే టటువంటి వైఖరిలో ఒక ప్రయ త్నం చేయాలని మనవి చేస్తూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— అధ్యక్షా. ఈ Gold Control Order emergency—భారతదేశం మీద చైనా దురాక్రమణ చేసినందువల్ల కలిగిన అత్యవసర పరిస్థితులలో అమలుపెట్టిన విధానంగా చెప్పుకొంటున్నాము. ఆ విధంగా భావిస్తున్నాము. కాని వాస్తవానికి 1962 ఆగస్టు నెలలో ఆర్థిక మంత్రి మొరార్జీదేశాయిగారు ఒక పత్రికా విలేఖరుల సమావేశములో చెబుతూ భారతదేశములో 4 వేల కోట్ల తులాల బంగారం ప్రజల విలాసాలకు, వినోదాలకు వినియోగించికొంటున్నారని దేశానికి ఉపయోగంలేకుండా ఉండిపోయిందని, అది ఈ పంచవర్ష ప్రణాళికలు విజయవంతం చేయుటానికి ఉపయోగించాలని, అది సేకరించుటానికి ఒక పద్ధతి తయారుచేస్తున్నామని ప్రకటనచేసిఉన్నారు అందువల్ల

ఇది అత్యవసర పరిస్థితులవల్ల వచ్చినదనుకొనుట నిజంకాదని నా విశ్వాసం. ప్రజాశక్తికు డబ్బు చాలదు కాబట్టి ఏవిధంగానైనా ఆస్తిపాస్తులున్నచో దోపిడిచేసుకొందామనే పాలసీలో వచ్చిన ఒక పరిణామం ఇది. దీనివల్ల లక్షలకొలది స్వర్ణకారులను పస్తులుపండబెట్టుట జరిగింది. స్వతంత్రంగా తరతరాలుగా స్వేచ్ఛా జీవులుగా ఉన్న వారిని బానిస జీవులుగా చేయటానికి ప్రజాశక్తి యొక్క ప్రధాన సంకల్పమని ఋజువుచేయటానికి ఇది ఒక ప్రబల నిదర్శనము. ఈ Gold Control Order వల్ల గ్రామీణ ప్రజల పరపతి పూర్తిగా నాశనం అయినది. వంశపారంపర్య తరతరాల నుంచి గ్రామాలలో చిన్నచిన్న కూలీలుగా, పేదరైతులుగా జీవిస్తూ రెండు, మూడు, తులాల బంగారం ఉంటే వెంటనే ప్రోనోటువ్రాయకుండ, పరపతిపుట్టి, వారికి కష్టాలు వచ్చినప్పుడు ఆదుకొనుటకు ఉపయోగపడేది. కాని ఈ కంట్రోలువల్ల అది నాశనమైపోయినది. గ్రామాలలో విలాసాల క్రింద బంగారాన్ని వాడుతున్నారని భావించుట అపురూపమైన అసందర్భమైన ఆలోచన. గ్రామాలలో ఎంతబీదవాడైనా భార్యాభర్తలు కష్టపడి రు. 50, రు. 100, సంపాదిస్తే రెండు తులాలబంగారం కొంటే అది ఆడబిడ్డకు పెట్టుకోవచ్చుననే ఆ ఆలోచనమీద వస్తున్నటువంటి సంప్రదాయం; అటువంటి దానిని, గ్రామాలలో ఆర్థికవిధానాన్ని, పరపతిని సర్వనాశనం చేసేదిగా ఈ gold control order తయారయినది. దేశం నలుమూలలా ప్రజాభిప్రాయాలమీద, పరిపాలన సాగిస్తున్నామని, తమది ప్రజాసామ్య ప్రభుత్వమని చెప్పుకొంటున్నారు, రెండో ప్రక్క భారతదేశం ఆసేతు హిమాచల పర్యంతం స్వర్ణకారులే కాకుండ, సమాజంలో అన్ని వర్గాలవారు, అన్ని సంస్థలవారు అన్యాయమని చెబుతన్నా, ఎవరు ఏమి చేసినా సరే, మేము అమలుపెట్టి తీరుతాము అంటే అది నిరంకుశమైన, అహంకారపూరితమైన చర్య అవుతుంది. ఆ విధంగా ఆర్థిక మంత్రిగారు పదేపదే ప్రకటిస్తూ ఉండటం ప్రజాస్వామ్య సూత్రాలకు, ధర్మాలకు. విరుద్ధమని చెప్పకతప్పదు. ఈ Gold Control Orders Prohibition Act మాదిరి తయారవుతుంది. బంగారం అమ్ముకునే వారికి ధరరావటం లేదుగాని కొంటామన్న వారికి black market వచ్చింది. అన్ని వ్యాపారాలకు black market జరుగుతుంటే, gold వ్యాపారం ఎందుకు జరగకూడదని, మురార్జీదేశాయి గారికి ఉద్దేశంఉంది ఈ విధానం ప్రవేశపెట్టారా అని మా లాంటి వారు శంకించే అవకాశం కలుగు

తోంది. బంగారం కొనుక్కొంటుంటే తులం రు. 150 వరకు అమ్ముతున్నారనేది తమనోటిసుకు కూడవచ్చి యుంటుందని నావిశ్వాసం, అమ్ముతామంటే దానికి విలువలేదు. సామాన్య ప్రజలలో ఆర్థిక జీవనానికి పెద్ద గొడ్డలిపెట్టుగా దెబ్బతగలటం జరిగింది 14 కేరెట్ గోల్డు ఎవరు ఎక్కడ చేయించుకొంటారు? అది ఎట్లా జరుగుతుంది? అనే ఆలోచనలేకుండ చైనా దురాక్రమణ వచ్చింది కాబట్టి దేశరక్షణకు ఇస్తారాలేదా అని ఆ మాట సాకుగా తీసుకొని ఉపయోగిస్తున్నారు, ఇది అంతవరకు పూర్వమే వేసుకొన్న planned ఆలోచన గాని కొత్తగా అత్యవసర పరిస్థితివల్ల ఏర్పడింది అనుకుంటే అది పొరపాటు. ఈ నాడు స్వర్ణకారులకు కలిగిన దుస్థితి పోగొట్టాలన్నా, సామాజికంగాకలిగిన ఆర్థిక నిర్బంధ పరిస్థితి పోగొట్టాలన్నా తప్పనిసరిగా ఈ ఆర్డరును సవరించాలి లేక పోతే తీవ్ర పరిణామాలు ఏర్పడతాయి. ఇప్పటికే ఆర్థిక. సాంఘిక పరిస్థితులలో ఏర్పడినాయి. ఇది రాష్ట్రప్రభుత్వాలతో సంప్రదించి చేసిన నిర్ణయం కాదని తెలుస్తోంది. ప్రభుత్వం తిరిగి పరిస్థితులను ఆలోచించి స్వర్ణకారులకు పునరావాస వృత్తి కల్పించటమే కాకుండ గ్రామీణ ప్రజలకు కలిగిన ఆర్థిక నిర్బంధ పరిస్థితిని తొలగించటానికి దీనిని తప్పక సవరణ చేయాలనే అభిప్రాయాన్ని మన ముఖ్యమంత్రి గారు ప్రభుత్వపక్షాన, శాసన సభాసభ్యుల పక్షాన కేంద్రప్రభుత్వానికి తెలియజేయ వలసినదిగా కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—అధ్యక్షా, నాముందు మాట్లాడిన లచ్చన్న గారు, పోతురాజు గారు, గోపాలకృష్ణయ్యగారు, వీరభద్రరావుగారు విషయాలన్నీ చెప్పారు, 14 కేరెట్ బంగారంలో నగలు చేయుట అసాధ్యం అని తేలిపోయింది. మొరార్జీగారు చేయవచ్చునని అంటారు— ఆయన ఒకరోజు సెలవు తీసుకొని కంసాలి పని చేస్తున్నచోటికి వచ్చి చూస్తే అర్థం అవుతుంది. లచ్చన్న గారు చెప్పినట్లు ఈ విధానం, పరపతిని చంపివేసింది. ప్రతి పల్లెటూరులోను బ్యాంకులు క్రెడిట్‌ను సప్లయి చేయలేవు. ఇది మన దేశంలోనుంచి కానురాను బంగారం లేకుండ చేసుకునే ఏర్పాటులోకి వచ్చింది. 2057 వ సంవత్సరంలో ఎలిమెంటరీ స్కూల్సుకు టెక్స్టుబుక్స్ గవర్నమెంటు పబ్లిష్‌చేసేవి చూస్తే అందులో వ్రాస్తారు"-బంగారము"అనే లోహం పూర్వంభారతదేశం ఉండేదని, అది పచ్చగా ఉంటుందని, ఇది మ్యూజియమ్‌లో చూడవచ్చునని వ్రాసుకోవలసిన అవస్థవస్తుంది.

పెళ్ళిళ్లలో 'కన్యాం కనక సంపన్నాం' అని చెబుతూఉంటాం, రేపటినుంచి 'కనక సంపన్నాం' అనేది పోతుంది. మనదేశంలో కోడిగుడ్డంత బంగారం లేనివారు ఉండరు—అనే సామెత ఉన్నది. ఇప్పుడు కోడిగుడ్డు కాదు. దేశం అంతా గుడ్డు అయినది. ఇది మన గవర్నమెంటు పాలసీకాదు. లచ్చన్నగారు చెప్పినట్లు మన ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంటు దృష్టికి తేవాలి. మనం చేయగలిగినది మన రాష్ట్రంలోని కంసాలులకు నిరుద్యోగ సమస్యతీర్చాలి, సబ్సిడీస్ ఇవ్వాలని చెప్పారు. వాళ్ళను ఇళ్ళలోనుంచి తరిమి వేస్తున్నారని చెప్పారు. అటువంటిది జరగకుండా యిప్పుడు మాముందు ఒక బిల్లు పెట్టితే మూడు నిముషాల్లో పాస్ చేస్తాము. వారుంటున్న యిండ్లలోనుంచి evict చేయకూడదని చేయవచ్చును. విశాఖపట్టణంలో జరిగిన సభలో నాతో చెప్పారు—ఏ machine tool industry లో నైనా వారికి వృత్తి కల్పిస్తే ఒక నెల రోజులలో switch over అయిపోగలమని చెప్పారు. Hindusthan Shipyard mechanical section లోగాని, Praga Tools, Bangalore Factory మొదలైన వాటిల్లో చేర్పితే నెలరోజులలో పని నేర్చుకునే చాకచక్యం ఉన్నదని చెప్పారు. ఇదివరకు మన దేశంలో ఎంతోమంది అడుక్కుతినే బిచ్చగాళ్ళను చూస్తున్నాము. కాని స్వర్ణ కారులను బిచ్చగాళ్లుగా ఎక్కడా చూడలేము. వారు స్వయముగా బుద్ధి ఉప యోగించి పనిచేయ గలిగినటువంటివారు. వారు మనదేశానికి పెద్ద asset భారతదేశం కళానైపుణ్యం తెలుసుకునేందుకు పూర్వంచూపినకట్టడాలు, వస్తువులు మిగిలి ఉన్నవి. వాటినిచూసి భారత దేశంయొక్క కళానైపుణ్యాన్ని ఇప్పటికీ పశంశిస్తున్నారు. అటువంటివారికి ఏ mechanical tool industries లోనో mechanical side చేయవలసిన పనులలో preference ఇచ్చి చేర్చుకోవాలి. ఉద్యోగాలు ఇచ్చే విషయంలో వారికి కొంతకాలం ప్రిఫరెన్స్ ఇవ్వటానికి వారు అద్దెకుంటున్న ఇండ్లనుండి ఎవిక్ట్ కాబడకుండా చూడటానికి ప్రభుత్వం పూను కోవాలి. మరీ ఆర్థికదుస్థితిలో ఉన్నవారికి డబ్బు సబ్సిడీస్ ఇవ్వటంకూడా చాలా అవ సరము. మొత్తం దేశమంతటా అటువంటి వారందరికి డబ్బు సహాయం చేయగలమా అంటే—చేయాలి. అది నేచురల్‌గా వచ్చిన పరిణామం కాదిది. ఇది కేవలం ఒకరియొక్క బుద్ధి పరిణామంవల్లవచ్చిన ఆర్డర్ కాబట్టి, ప్రభుత్వం వారి ఇబ్బందులు తొలగించటానికి యత్నం చేయాలి. మిల్స్‌కాంపిటీషన్

హెచ్చయి, చేనేతకార్మికుల వృత్తిపోయే పరిస్థితి వచ్చినపుడు వారిని ఆదుకోటానికి ప్రభుత్వం పూనుకొంది. వారి సంఖ్య హెచ్చు ఉన్నప్పుడు అది హ్యూమన్ ప్రాబ్లెమ్ అవుతుంది అది సోషలాజికల్ సమస్య క్రింద తయారవుతుంది కాబట్టి వారి వృత్తి పోకుండాగాని-లేదా, వారికి వేరే వృత్తులు కల్పించటంగాని చేసే బాధ్యత గవర్నమెంట్‌పై ఉంది. అది వారంతటవారు చేసుకోవాలంటే సాధ్యం కాదు. ఇది అన్‌కంట్రోల్డ్ ఎకానమీ అయితే స్వర్ణకారులు తమకు ఉద్యోగం చూపించమని ప్రభుత్వాన్ని అడిగిఉండరు. వారే వేరే వృత్తి చేసుకొనేవారు. కాని కంట్రోల్డ్ ఎకానమీతో వృత్తులు కంట్రోలు అవుతున్న సమయంలో గవర్నమెంట్ ఇటువంటి ఆర్డర్ తీసుకువస్తున్న సమయంలో—ఆ యా వృత్తుల వారికి తగిన జీవనోపాధి చూపవలసిన బాధ్యతకూడ ఈ ప్రభుత్వంపై ఉంది. అందుకు ప్రభుత్వం ఏవిధమైన జాప్యము చేయకూడదు. ఇది అన్ని సమస్యల లాంటిదికాదు. ఈ ఎమర్జెన్సీ సమయంలో వచ్చిన అర్జెంట్ ప్రాబ్లమ్ ఇది. ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ఫలితం వారిమీద పడింది. ఇది బహుశః కేంద్ర ఆర్థిక మంత్రిగారికి తెలిసిఉండదు. తెలిసిఉంటే యీ విధంగా చేయకుండా ఉండేవారేమో. వారి ఆర్డర్ వల్ల స్వర్ణకారులకు-వారి వృత్తికి నష్టం వస్తున్నదని ఎంత చెప్పినా ఇప్పుడు వారు వినటం లేదు. మనం ప్రతిరోజు కేంద్ర ఆర్థికమంత్రి మొరార్జిదేశాయ్‌గారి స్టేట్‌మెంట్స్ చదువుతున్నాము. ఇబ్బంది ఉన్నది అంటే లేదని వారంటున్నారు. రిలీఫ్ ఇవ్వండి అంటే—ఇవ్వమని చెబుతున్నారు. పుస్తెలకుకూడ బంగారం లేదంటున్నారు. వారు గొప్పవారు. ఆడవారికి పుస్తెలుకూడ లేకుండా చేసేటటువంటి మహాగుణం వారికి ఉంది. ఆ భావం వారికి వచ్చింది. వారికి ఒక నమస్కారము. కాని—మనరాష్ట్రములోఉన్న పేద స్వర్ణకారులకు ప్రభుత్వము తప్పకుండా సహాయము చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం అప్పుడే యీవిషయంగురించి ఆలోచిస్తున్నారని వీరభద్రరావుగారు చెప్పారు. చాలా సంతోషము కొంచెం తొందరగా చేయించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ. జి. సి. కొండయ్య (నెల్లూరు):—అధ్యక్షా, ఈ చర్చంతా విన్న తర్వాత నాకు చాలా కంగారుగా ఉంది. గోల్డ్ కంట్రోల్ రూల్సు ఎవరూ వ్యతిరేకించట లేదు. గోల్డ్ కంట్రోల్ రూల్సు వల్ల ప్రజలలో కొంత అసంతృప్తి

ఏర్పడిందని చెబుతూ. ఆ ఆర్డర్ వల్ల అసలు పుస్తెలే ఉండవని చాలా అతిశయోక్తిగా చెప్పటం నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. బంగారం వస్తువులు 50 నుండి 20 గ్రాముల వరకు బంగారం ఉంచుకోవచ్చునని గవర్నమెంట్ గోల్డ్ కంట్రోల్ యాక్టులో ఉంది. గోల్డ్ స్మిత్ 50 నుండి 20 గ్రాముల వరకు బంగారం ఉంచుకోవచ్చు. కాని అది కరిగించి 14 కేరట్స్‌లో మాత్రమే జ్యూయలరీ చేసుకోవచ్చునుగాని 22 కేరట్స్‌లో చేసుకోవద్దని అన్నారు.

శ్రీ. జి. లచ్చన్న:— కొత్తగా పుస్తెలు మంచి బంగారంతో చేయించటానికి అవకాశం ఉండదని గౌరవ సభ్యులు భావిస్తున్నారా ?

శ్రీ జి. సి. కొండయ్య:— 50 నుండి 20 గ్రాముల వరకు ఉండవచ్చును అన్నారు. 8 గ్రాములు—సవరు అవుతుంది. పెద్దవారు 50 గ్రాములు చిన్నవారు 20 గ్రాములు బంగారం ఉంచుకోవచ్చుఅన్నారు ఆ విధంగా ఒక కుటుంబంలో 10, 12 సవరుల వరకు బంగారం ఉంచుకోవచ్చునని గోల్డ్ కంట్రోలు రూల్సులో ఉండి, చిన్న చిన్న స్వర్ణకారుల పని నిలిచిపోకుండా ఉండటానికి, వాళ్లు నగల రూపంలో బంగారం ఉంచుకొని 14 కేరెట్స్‌లో చేయాలి అన్నారు. ఇక్కడ వచ్చిన చిక్కు ఏమిటంటే—14 కేరెట్స్‌లో చేయుటం వీలు కాదని ఆరకంగా నగలు మార్కెట్‌లోకి రావటం లేదని, అవి విరిగిపోతాయని చెబుతున్నారు. నేను గోల్డ్ స్మిత్ సంఘానికి ప్రెసిడెంటును—నిజంగా 14 కేరెట్స్ బంగారం దొరికితే దానితో నగలు చేయుటం కష్టం కాదని, కాని మాకు 14 కేరెట్స్ ఇవ్వకుండా 8, 9 కేరెట్స్ ఇచ్చి, దానిని 14 కేరెట్స్ జ్యూయిలర్స్ క్రింద చేయమని అంటే చిక్కు వస్తుందిగాని, నిజంగా 14 కేరెట్స్ బంగారం మార్కెట్‌లో దొరికితే ఇవాళ స్వర్ణకారులలో నిరుద్యోగానికి అంత స్కోప్ ఉండదని, కొంతవరకు పని జరగటానికి వీలుంటుందని గోల్డ్ స్మిత్ నాతో చెప్పారు—వారు అనుభవంతో చెప్పిన విషయంమిది. ఇవాల 14 కేరెట్స్ కాకపోతే 16 కేరెట్స్ బంగారాన్ని—నికరబంగారంగా మార్కెట్‌లో చేయండి. ఏదో ఒక బంగారం ఇవాళ మార్కెట్‌లో చలామణి అయ్యే పద్ధతి తీసుకురావాలి — మొత్తం దేశంలో 50 లక్షలమంది దీనివల్ల నిరుద్యోగులౌతున్నారని అంటున్నారు— ఆ లెక్కలో కొంత హెచ్చుతగ్గులున్నా-లక్షలాదికి సంబంధించిన యీవృత్తి, యీబిజినెస్, యీ ట్రేడ్ పడిపోకుండా చూడాలి—ఈ ట్రేడ్

పడిపోతుంతని కూడా నేను ఊహించను. "ఇహ యీ దేశంలోనుండి బంగారం ఎగిరి పోతుంది, బంగారం సామానులే అదృశ్యమౌతాయి" అని చెప్పటం కేవలం కంగారుతో చెబుతున్న మాటలేగాని వాస్తవంలో అవి జరిగేవి కావని నేను అను అనుకొంటున్నాను. ఎందుకంటే యీ trade ఇంతటితో ఆగదు—డిస్‌లొకేషన్ కొంతకాలం జరుగుతుంది కొంత కాలానికి మామూలు పరిస్థితి వస్తుంది-బంగారం మాదిరి వస్తువుల వ్యాపారంచేసే పద్ధతి యీ దేశంలో జరుగుతున్నప్పుడు 2,3 కేరెట్స్‌లోనే జ్యూయిలరీ యీ దేశంలో సాగుతున్నప్పుడు 16 కేరెట్స్‌తో నగలు చేసుకోటానికి వీలులేదని ఆర్గ్యుమెంట్ సర్తైంది కాదని నేను అనుకొంటున్నాను. 14 కేరెట్స్ బంగారం ఇస్యూచేసే బాధ్యత గవర్నమెంటే తీసుకొని, ఆ విధంగా సప్లయిచేసి కంట్రోలుచేస్తే ట్రేడ్ దెబ్బతినదు-వారికి పనిపోకుండా ఉండటానికి వీలవుతుంది. అందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు పనిపోయిన వారికి పని చూపించాలి. వాచ్ ఇండెస్ట్రీ లాంటి ఇతర ఇండస్ట్రీస్‌లో పని చూపించవచ్చును. అని అంటున్నారు-అందుకు మన రాష్ట్రప్రభుత్వం పూను కొంటుదని ఆశిస్తున్నాను. ఏ సాంఘిక సంస్కరణ అయినా చేసినపుడు-మొదలు-అది ప్రస్తుతం ఉన్న సోషల్‌కండిషన్స్‌ను డిస్టర్బ్ చేస్తుంది. కొంత అసంతృప్తి తప్పని సరిగా వస్తుంది. ఇది ఎమర్జెన్సీ దృష్ట్యా తీసుకు వచ్చింది. కాదని లచ్చన్న గారు చెప్పిన దానిని నేను అంగీకరిస్తున్నాను. ఇది 1959 లోనే తీసుకువచ్చి ఉండవలసిందని నేను అభిప్రాయ పడుతున్నాను. గోల్డ్ ప్రెయిస్‌ను బట్టి ఇతర వస్తువుల ధరల స్ట్రక్చర్ సొసైటీలో ఉంటుంది; దానినిబట్టి రూపాయి విలువకూడా ఉంటుంది. 40 కోట్ల రూపాయలు యీ 15 ఏళ్లనుండి స్మగుల్డై గవర్నమెంట్ ఎకౌంట్‌లోకి రాకుండా పోయింది. స్మగ్‌లింగ్ ప్రపంచం వ్యాపింతంగా ఒక "అండర్‌గ్రేడ్ ఇంటర్ కాంటినెంట్ స్మగ్లింగ్ ఆర్గనైజేషన్" గవర్నమెంట్ చట్టాలను డిఫీట్‌చేసి సాగించుతున్నప్పుడు దీనిని allow చేయమంటారా ? 40 కోట్ల రూపాయలు స్మగ్ల్డై దొంగవ్యాపారం క్రింద సాగుతున్నప్పుడు దానికి ఒప్పుకోవలసిందేనా ? 40 కోట్ల రూపాయల ఫారెన్ యక్స్చేంజ్ ఇవాళ గవర్నమెంట్ చేతిలో ఉన్నట్లయితే, అది మన ప్రణాళికకు మన అభివృద్ధికి ఉపయోగించటం తప్పంటారా ? నిజానికి ఇవాళ స్కైమ్ ఇవ్వటంలో కొంత పొరపాటు చేశారేమోనని నేను అనుకొంటున్నాను-నెలరోజుల లోపల బంగారం స్టాక్

Discussion on a matter of urgent public importance under rule 70 re: Distress caused to goldsmiths consequent on the implementation of the Gold Control Order

డిక్లేర్ చేయమన్నారు. ఈ టైం ఇవ్వటంవల్ల బంగారాన్ని దాచుకోటానికి అవకాశం ఇచ్చినట్లు అయింది. అందువల్ల ఇవాళ దాచి పెట్టబడిన బంగారమును బయటకు తీసుకురావటానికి ఇంకా తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. బంగారానికి సెంటిమెంటల్ వేల్యూ ఉందని చెప్పవచ్చును. కమ్యూనిస్టులు కూడా దీనిని అపోజ్ చేస్తుంటే నాకు ఆశ్చర్యం కలుగుతోంది-తాము అధికారంలోవస్తే గోల్డ్‌ను గోడలకు పాలిష్ చేస్తామని లెనిన్ ఒకచోట అన్నట్లు నాకు జ్ఞాపకము గోల్డ్‌కు మార్కెట్ రేటు బట్టి విలువ ఉంటుంది-దానికి exchange value తప్పితే, పెద్ద డెకరేటివ్ వేల్యూ దానికి ఇవ్వనక్కర లేదు-డెకరేషన్‌కు మార్కెట్‌లో కావలసినన్ని సరకులున్నాయ్. వాటితో మనం డెకరేట్ జేసుకోవచ్చును. ఇవాళ పుస్తెలాంటివేవో సెంట్‌మెంట్స్ తీసుకువచ్చి ప్రజలలో అసతృప్తిని రేకెత్తించటానికి ప్రయత్నం చేయవద్దని కోరుతున్నాను. పుస్తెలకోసం కొన్ని గ్రాములు బంగారం నిలవదాచుకోవచ్చునని ప్రభుత్వము అన్నది. పుస్తెలు దానిలో నిలువదంటే-ఇంకా కొన్ని కేరెట్సుకో వాటిని చేయటానికి సెలవి బాగుంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను—

శ్రీ ఎ. సర్వేశ్వరరావు(ఏలూరు):—అధ్యక్షా, Gold Control Order లో ఉన్న ఉద్దేశాలు కొన్ని సదుద్దేశ్యాలే. మన ఆర్థిక విధానాన్ని పెంపొందించడం కోసం planning మొదలైన కార్యక్రమాలను అభివృద్ధి పరచడంకోసం ఆదేశించబడింది. కేవలం emergency దృష్టేకాదు. ఈ పుత్తడి బొమ్మ మీద మొరార్జీదేశాయ్ గారు ఏనాడో కన్నువేసి ఉంచారు. ఇప్పుడు గౌరవ సభ్యులు చెప్పారు. దాగిన బంగారం 40 కోట్ల దాకా ఉన్నదని ఆ 40 కోట్ల బంగారం smuggle అయి ఉన్నది. దానిని బైటికి తీయాలి అన్నారు. ప్రభుత్వం వారికి సామర్థ్యం ఉన్నది. తీయగల శక్తి ఉన్నది. ప్రభుత్వం తన బృహస్పతిని ఈ విషయంలో ఉపయోగించడంలేదు. 40 కోట్లు కాదు. 70 కోట్ల బంగారం అయినా తీయగలదు కాని ఎందుకు తీయడంలేదు ? శక్తి చాలదా ? శక్తి అయితే ఉన్నది గాని దానిని ఉపయోగించడంలేదని నా భావం. ఆ smuggling నంతా అరికట్ట గలిగినట్లయితే చాల ఉపయోగపడుతుంది. ఈ విషయంలో మాత్రం ప్రభుత్వం తన నిస్సహాయతన్న, సామర్థ్యం లేమితనాన్ని వ్యక్తం చేస్తున్నది. Gold Control

Board గాని మరొకటి గాని ఈ విషయాలన్నీ ఆలోచించినప్పుడు దానియొక్క ఫలితాలు ఆలోచించాలి. దాని యొక్క పరిణామం వారికి తెలుసును కొన్ని లక్షల మంది స్వర్ణకారులు నిరుద్యోగులౌతారనే విషయం వారి దృష్టికి వచ్చి ఉండాలి. దానికి ప్రత్యామ్నాయ మార్గాలు కూడ ఆ నాడే ఆలోచించి ఉండాలి. కాని వారి జ్ఞానంలో కొంత వన్నె తగ్గడం వల్లనే ఈ ప్రమాదం వస్తున్నది. Order issue చేసినందువల్ల ఒక ఫలితాన్ని ఆశించినప్పుడు సామాన్యంగా దుష్ఫలితం రాకూడదు. వచ్చే దుష్ఫలితం చాల తక్కువ మేరలో ఉండాలి. ఈ ప్రయత్నంవల్ల నిన్న మొన్నటిదాకా పనిచేస్తున్నవారు-అడుక్కుతినే రకంకాదు, బిచ్చానికి పోయేవారుకారు. నిపుణులు- వారంతా—ఒక అర్ధరాత్రి పూట unemployees అయిపోయారు. దానిని దృష్టిలో పెట్టుకుంటే Gold Control Board ఆలోచనకు వన్నెతగ్గింది అనుకోవాలి. దానికి alternative గా Engineering సంస్థలోగాని Allwyns factories లోగాని లేకపోతే technical institutions లో గాని వారికి అవకాశం కల్పించడానికి వీలు ఉన్నది. Educational qualifications కావలసి వచ్చినట్లయితే వాటికికూడ మినహాయింపు యివ్వవలసిన అవసరం ఉన్నది. అలాయిచ్చినట్లయితే కొంతమంది వాటిల్లో absorb అవుతారు. ఈబాధ లేకుండా పోతుంది. వన్నెలవిషయం చూసినట్లయితే 14 క్యారెట్లు అమలుజరిపితే కొన్ని చిక్కులు ఉన్నాయి. దానిలోకూడ కొంత వరకు పెంచవలెననే సూచన కేంద్రప్రభుత్వానికి మనం చేయాల్సి ఉంటుంది. అలా చేసినట్లయితే స్వర్ణ కారులు అవృత్తిలోకి వెడతారు. తాత్కాలికంగా 14 వన్నెల బంగారంతో చేయాలన్నా ఆబంగారం ఎక్కడ ఉన్నది ? ఎలా చేయగలుగుతాము ? అనేటట్లయితే, ఈ విషయంలో మామూలు వర్తకులు శ్రద్ధ తీసుకోరు. వాళ్ళకు యిష్టంలేదు. ప్రభుత్వమే కొన్ని ఏర్పాట్లు చేయవలసివస్తుంది. ప్రభుత్వమే కొన్ని కార్ఖానాలు పెట్టవలసి వస్తుంది. 14 వన్నెల బంగారం supply చేసి కొంతమందిని absorb చేసుకోవాలి. Localగా ఎవరైనా 22 కారట్ల బంగారాన్ని 14 లోకి మార్చుకునేటట్లయితే అవకాశం కల్పించి, ఆ విధంగా కొంత పనితనాన్ని చూపించినా కొంతమంది పనివారికి వృత్తిచూపించడానికి అవకాశం ఉంటుంది. ఆ విషయంలో rules, rigidగా లేకుండా ఉన్నట్లయితే unemployment question కొంతవరకు పోతుంది. మిగతావారిని

ప్రభుత్వం వివిధ institutionsలో కార్ఖానాలో absorb చేయవచ్చు ఇంకామిగిలిన వారుఉంటే గౌరవసభ్యులు చెప్పినట్లు ఆర్థిక పరిస్థితినిబట్టి తక్కువో ఎక్కువో కొంత సహాయం చేయడానికి పూనుకోవాలి. కేరళలో జిల్లాకలెక్టర్లు ఈవిషయంలో కొంత ముందుకువచ్చి స్వర్ణకారుల కుటుంబాలకు, ఆర్థిక సహాయంఅంటే—బియ్యరూపం లోను,ఆహారపదార్థాలరూపంలోనుయిస్తున్నట్లు తెలుస్తున్నది.ఇక్కడకూడఅటువంటి చర్యతీసుకున్నట్లయితే కొంతవరకుమనప్రభుత్వాన్నికూడఅభినందించడానికి అవకాశంఉండేది.ఇంతమంది ఈవిధంగాఉన్నప్పుడు ఈవిషయాలమీద గట్టిగాఆలోచనచేయకుండా, ఆందోళనచేయకూడదు. ఎవరూమాట్లాడకూడదు ఈ అసంతృప్తిని ఉపయోగించకూడదు. అంటేఉపయోగించుకునే పరిస్థితికాదు. ఇంతపెద్ద సమస్యఎదురుగా ఉన్నప్పుడు యింతమంది అలో లక్ష్మణా అంటూ ఉన్నప్పుడు ప్రభుత్వం ఏమి చేసినది ? కనీసం చర్యలు తీసుకున్నా అభినందించి ఉండేవాళ్ళము కాని ఆ విషయంలో ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదని చెప్పక తప్పదు. ఇక ముందైన తప్పకుండా శ్రద్ధతీసుకుంటారని సహాయపడతారని ఆశిస్తున్నాము. బంగారం దాచుకోవడమా, ఉంచుకోవడమా అనే విషయంకాదు. ఎప్పుడో స్వర్ణయుగం వచ్చినప్పుడు గౌరవసభ్యులు చెప్పినట్లు సోఫాలు, నేల బంగారంతో చేయించుకోవచ్చును ఆస్వర్ణయుగంకోసంఆశిద్దాము. ఇప్పుడుస్వర్ణకారుల బ్రతుకు గట్టెక్కించడానికి తాత్కాలికంగా చర్య తీసుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ పి. శేషావతారం(నరసాపురం):— అధ్యక్షా, బంగారం కంట్రోలు ఉత్తరువులుఫలితంగా మనదేశంలో ఆర్థికవ్యవస్థకు సుస్థిరమైనటువంటి గొప్ప సంస్కరణజరిగింది. దానివల్ల మన రాష్ట్రములో లక్షమంది స్వర్ణకారులు వారిపైన ఆధారపడిన 5 లక్షల మంది ప్రజలు నిరుద్యోగ వాత పడడం జరిగింది. బంగారం కంట్రోలు ఆర్డరు ఉత్తమమైన సంస్కరణ. దాని ఫలితంగా ప్రతి సంవత్సరం 50.60 కోట్ల రూపాయలు మనం నష్టపోకుండా చేయగలుగుతాము. ఈ సంవత్సరం రు. 55,27 లక్షలు మనం కేటాయించుకున్నాము. ఇంత సొమ్ము బంగారం కంట్రోలు ఉత్తరువులు లేని ఫలితంగా మనం నష్టపోతున్నామనే సంగతి గుర్తిస్తే ఈ ఉత్తరువు ఎంత అవసరమైనదో మనకు ద్యోతకం అవుతుంది. మన రూపాయి ఇతరదేశాలలో 75 నయాపైసలకు

చలామణి అయ్యేటటువంటి దుస్థితి పోవాలన్నప్పటికి, లేదాదేశంలో పెరుగుతున్నటువంటి ధరలను—యుద్ధ ఫలితంగా అనండి లేదా మరోవిధంగా అనండి—తగ్గించుకొని జీవన ప్రమాణాన్ని పూర్తి చేసుకోవాలన్నప్పటికీ ఈ బంగారం కంట్రోలు ఆర్డరు అత్యుత్తమంగా ఉపయోగ పడుతుందనే దానికి ఏమాత్రం సందేహం లేదు అయితే దాని ఫలితంగా వచ్చేటటువంటి పరపతి సౌకర్యాలను మనం నిలబెట్టుకోవాలి అనేటట్టయితే బ్యాంకులలో ఉన్న బంగారానికి ఒక rate నిర్ణయంచేసి బ్యాంకులద్వారా ఉన్న వస్తువులకు పరపతి సౌకర్యం కల్పించడానికి అవకాశం ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు వివాహాలు జరిగేటటువంటి రోజులు. పూర్వం మంగళసూత్రం తయారుచేసుకొని ఉంచుకున్న వాళ్ళు ఏమోగాని యిప్పుడు 14 కారట్ల బంగారం దొరకాలన్నా ఎక్కడా బంగారం దొరికేటటువంటి పరిస్థితిలేదు. బంగారం తిరిగి 14 కారట్లు తయారు చేయడానికి మాప్రాంతంలో ఎక్కడా గ్రామాలలో, పట్టణాలలో స్వర్ణకారులు ఎవరూ తయారుగా లేరు. దానికి సావకాశాలు వారిదగ్గర లేవు. మొన్న నేను ఒకచోట చూచాను. Hyderabadలో అబిడ్ రోడ్‌లో 14 కారట్లు బంగారం అని బోర్డు కట్టారు. తతిమాచోట్ల ఎక్కడా కనబడడం లేదు. 14 కారట్లకు కూడ నోచుకోని పరిస్థితులలో వివాహాలు జరుగుతున్నాయి. సూత్రాలు ఎప్పుడు చేయించుకున్నారో తెలియదు. మంగళసూత్రాలకు సిమెంటు లాగ permit system పెడితే బాగాఉంటుందేమో ననిపిస్తోంది. ఆ విధానాన్ని ఏర్పాటు చేయమని కోరుతున్నాను. బ్రహ్మంగారి కాలజ్ఞానం అంతా చదివే ఉంటారు. ఆయన భవిష్యత్తులో ఏమేమి జరుగుతుందో అంతా వ్రాసి ఉంటారు కాని బంగారం కంట్రోలు ఆర్డరు వ్రాసిఉండరు కనుక ఆయనకు శిక్షజరిగిందేమో ననిపిస్తోంది. బంగారంకంట్రోలు ఆర్డరుఫలితంగా వాళ్లు నిరుద్యోగులైనారు. చాల మేధావంతులైనవర్గం. చక్కని నైపుణ్యం కలిగి పనివారలైన వర్గం. మన భారత దేశంలోఉన్న స్వర్ణకారులు-విశ్వకర్మలు అనండి, సృష్టికర్తలు అనండి—యొక్క తెలివిని. వారియొక్క యోగ్యతను వారియొక్కనైపుణ్యాన్ని భారతదేశంలోఉండే ప్రభుత్వాలు ఉపయోగించుకోగలిగితే అత్యద్భుతంగా ఉపయోగపడతారని, ప్రపంచంలో అనేక సాంకేతిక విషయాలలోకూడ వీళ్ళు ఆరితేరినవాళ్ళని మనవి చేస్తున్నాను. వీరు చిన్నప్పటినుంచి ఈ వృత్తిలోనే ఉండడంవల్ల చదువుసంధ్యాలు

లేకుండా దానిమీదనే ఆధారపడిపోయినారు. అందువల్ల దీని ఫలితంగా వీరందరు నిరుద్యోగులైపోయారు. వీరందరికి ఉచిత విద్యా సౌకర్యం కలిగిస్తే బాగా ఉంటుంది. సైనికులకు ఏ విధంగా భూములు కేటాయించినామో అదే విధంగా స్వర్ణకారుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 2½ ఎకరాలు చొప్పున యిస్తే బాగా ఉంటుందని సూచిస్తున్నాను. ఈ మధ్య ప్రభుత్వం వారు రిక్షాలకు permission యిచ్చారు. దాని వల్ల పట్టణంలో రిక్షాలసంఖ్య పెరిగే అవకాశం ఉన్నది. దానికి ఒడబడేవారు ఉంటే ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క రిక్షా వారి జాబితా ప్రకారం లైసెన్సు మంజూరుచేసే అవకాశం కల్పిస్తే బాగా ఉంటుంది. బంగారం వన్నె కట్టగల నైపుణ్యం వీళ్ళకు ఎక్కువగా ఉంటుంది, కనుక ప్రతి బ్యాంకులో ఒక్కొక్కరిని ఏర్పాటుచేసి, చదువుకొన్నవాళ్ళకు, నైపుణ్యం కలిగిన వారికి యిచ్చే జీతాలు వీళ్ళకు యిచ్చి ఆ విధంగా బ్యాంకులలో యేర్పాటు చేసినట్లయితే వృత్తి కలగడానికి అవకాశం యేర్పడుతుంది. స్వర్ణకారులందరికి వివిధరకాలుగా మనం ఉపయోగపడక తప్పదు. ఒక వృత్తిని పోగొడుతున్నాము. ఆ వృత్తి ఆస్థిరూపంలో లేకపోవచ్చునుగాని జీవితానికి సంబంధించినది. జమీందారీలను రద్దుచేస్తే వారికి నష్టపరిహారం యిస్తున్నాము. అదే విధంగా ఎవరి భూములనైనా ఆక్రమించుకున్నప్పుడు దానికి నష్టపరిహారం యిస్తున్నాము. అదే విధంగా వృత్తి పోగొట్టుకున్నప్పుడు వారికి మనం నష్టపరిహారం యివ్వక తప్పదు. కనుక వారికి వృత్తులు యేర్పాటు చేసేవరకు కుటుంబానికి నెలకు యింత అని కొంత interim relief ప్రకటించి ఆ విధంగా నష్టపరిహారాన్ని చెల్లించి, వారు వృత్తిని కలిగించుకొనేవరకు ఈ యేర్పాటు గావించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విధంగా స్వర్ణకారులను నిరుద్యోగ బాధనుంచి తప్పించవలసిందని ప్రార్థిస్తున్నాను.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు (మేడ్చల్) :— అధ్యక్షా, గోల్డు కంట్రోలు రావడం మంచిదా, చెడ్డదా ? అనే విషయాన్ని నేనిప్పుడు చర్చించదలచుకోలేదు. అది యిప్పుడు అప్రస్తుతమనికూడా నేను అనుకుంటున్నాను కాని, ఇది దుర్భరమైన పరిణామాలకు దారితీసినదనేది మాత్రం సత్యం. అది అందరూ ఒప్పుకున్న విషయమే. లక్షలాది సంఖ్యలో సువర్ణకారులు యే వృత్తి

లేక బజార్ల వెంట తిరుగుతూ మలమలమాడి పస్తులుండే దినాలు వచ్చాయి. అందులో అతిశయోక్తి ఏమీలేదు. పరిస్థితి చాలా విషమించినది. చాలామంది సభ్యులు ఇంతకుముందు యీ విషయమై మాట్లాడారు. కనుక, నే నిప్పుడు యెక్కువ సమయాన్ని తీసుకోదలచుకొనడంలేదు ప్రభుత్వం సహృదయతతో యీ విషయాన్ని ఆలోచించే పరిస్థితిలో వున్నదని తెలిసినది. అందుకు సంతోషాన్ని తెలియజేస్తున్నాను. అయితే వా రే విధంగా ఏమి చేయదలచుకున్నదీ యింకా స్పష్టంగా తెలియలేదు. ఈ సమయములో నే నొక విషయాన్ని వారి దృష్టికి తీసుకురావలయుననుకుంటున్నాను. హైదరాబాద్‌లో వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ వున్నది. దాని కొక ఎపెక్స్‌బాడీ వున్నది. దాని క్రింద కొన్ని బ్రాంచెస్ వున్నాయి. వాటిద్వారా డబ్బును సువర్ణకారులకు సహాయం చేద్దామనే ఉద్దేశ ముంటే అది ఉపయోగకరమైనది కాదని మనవిజేస్తున్నాను. ప్రభుత్వం సహాయం చేయదలచుకుంటే వారి ఏజన్సీ ఇన్‌స్టిట్యూషన్‌గా తాలూకా లెవెల్ లోను ఇంకా క్రిందుగా పంచాయితీ సమితు లున్నాయి. సిటీలలో పెద్ద పెద్ద ఫ్యాక్టరీలను నిర్మించి అందులో వారికి అవకాశమిచ్చి సహాయపడదామనుకుందా మనే వుద్దేశంకూడా వుపయోగకరమైనది కాదని మనవిజేస్తున్నాను. ఫ్యాక్టరీలకు రావాలంటే వారు తమ తమ గ్రామాలను వదిలిపెట్టి రావలసి వస్తుంది. అందుకు వారు యిష్టపడరు. ప్రతి వ్యక్తికి సహాయం లభించాలంటే అందుకు కొన్ని పద్ధతు లున్నాయి. బడ్జెటు స్పీచ్‌లో ఆర్థికమంత్రిగారు వెల్‌సింకింగ్‌కొరకు రైతులకు 750 రూపాయలనుండి రెండువేల రూపాయలవరకు యిస్తామనిచెప్పారు. రైతుకు నిజంగా సహాయం చేద్దామనే వుద్దేశముతోనే దీనిని యీ విధంగా ఏర్పాటుచేయడం జరిగింది. అలాగే వీరికి కూడా సబ్సిడీగానో, మరొకవిధంగానో యివ్వదలచుకుంటే సమితులద్వారా యివ్వవచ్చును. అలాగాకుండా సిటీలలో ఫ్యాక్టరీలు నిర్మించి అందులో పనిచేయమంటామనడం వలన వారికేమీ సహాయం జరగదని మనవి జేస్తున్నాను.

మరొక విషయ మున్నది. లక్షలాది స్వర్ణకారులకు జీవనోపాధి కల్పించేంత డబ్బు మనవద్ద వున్నదా? అనవచ్చును. అదికూడా నిజమే. దానిని గూర్చికూడ ఆలోచించవలసి యున్నది. కంసాలిపని, కంచరి పని యీ రెండుకూడా యించు

మించు ఎలెక్ట్ ఇండస్ట్రీస్. స్వర్ణకారులకు సహాయం చేయదలచుకుంటే— జాతి ఒకటే, వృత్తిలో మాత్రం భేదం గనుక వారికి కంచరి పని చేసేందుకు స్కోపుకు వుంటుంది. కనుక స్టీల్ పర్మిట్ గనుక వారికి యిచ్చి, సబ్సిడీయిస్తే కొంతవరకు వారికి సహాయం చేసినవార మవుతాము. డిస్ట్రిబ్యూటింగ్ ఏజన్సీ మాత్రం తాలూకా లెవెల్‌లో పంచాయితీ సమితికి యివ్వాలి. కో-ఆపరేటివ్ సొసైటీస్ ద్వారా యిద్దామనుకుంటే అది కొంతమంది వ్యక్తులకు మాత్రమే లాభపడుతుం దనుకుంటాను. ఈ విషయాన్నీ దృష్టిలోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కందుల ఓబులరెడ్డి (మార్కాపూర్) :— అధ్యక్షా, ఎంతో తెలిసిన పెద్దలు మొరార్జీ దేశాయ్‌గారు తెచ్చిన యీ గోల్డు కంట్రోలు చట్టాన్ని హర్షించక వ్యతిరేకిస్తున్నందుకు నేను విస్తుపోతున్నాను. ఏదో విధంగా వ్యతిరేకతను రెచ్చగొట్టాలనే భావం ఇందులో ఇమిడివుందనుకుంటున్నారు తప్ప, యిందులోని సదుద్దేశాన్ని గమనించడంలేదు. బంగారం మన దేశంలో వాడుకున్నంత నిరుపయోగంగా మరే దేశంలోను వాడడంలేదు. ఇదివరకు గాంధీగారు యేమి చెప్పారో ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. నగలు పెట్టుకోనడం అనాగరిక లక్షణమని వారు అనేకసార్లు చెప్పారు. దీనిని వ్యతిరేకించే పెద్దమనుషు లున్నారు గనుకనే మొరార్జీదేశాయ్‌గారు యిదివరకు ఎప్పుడూ యిది తీసుకురాలేదు. అవకాశము వచ్చినప్పుడు దీని నుపయోగించుకున్నారు. మన దేశంలో బంగారం చాలా నిరుపయోగమైన పద్ధతులలో వాడుకొనబడుచున్నది. ఒక తులం బంగారం కొన్న రైతు తన భార్యను సింగారించుకునే బదులు ఆ వందరూపాయిలను వ్యవసాయంలో పెట్టుబడిగా పెడితే చాలా ఉపయోగము కలుగుతుంది. దానివలన ఉత్పత్తి పెరుగుతుంది. జాతీయాదాయం పెరుగుతుంది. ఎంతో సాహసంతో యీ చట్టము తీసుకవచ్చారు. అందుకు సంతోషం. అయితే తవుడు తింటూ వొయ్యారం దేని కన్నట్లు యీ చట్టం పరిపూర్ణంగా లేదు. అందువలన బ్లాక్ మార్కెట్‌కు యిది చాలా అవకాశమిస్తున్నది. బొంబాయిలో ఎప్పుడూ డిమాండు లేని వస్తువులు కూడ ఎగబడికొన్నారు. వేలకొలదీ, కోట్ల కొలది రూపాయల ఆభరణాలు కొనడం జరిగింది. ఈ చట్టం పరిపూర్ణంగా వుంటే యిట్లా జరిగేది కాదు.

Prohibition సరిగా అమలు కాకుండా దుర్వ్యాపారానికి అవినీతికి దారితీస్తున్నట్లే యిదికూడ దుర్వ్యాపారానికి దారితీసే ప్రమాదం లేకుండాపోలేదు. చట్టం చేస్తే భద్రంగా చేయవలసియున్నది. పుస్తెలు వేదకాలంలో లేవు. పెండ్లిళ్ళు జరిగేవి కదా? ఒక్కొక్క యుగంలో ఒక్కొక్క మార్పు వస్తూయుంది. వృత్తులు తారుమారవవుతూ ఉంటాయి. రిక్షాలు యిదివరకున్నాయా. కారు డ్రైవరులు యిదివరకున్నారా ? ఈ మధ్య వృత్తులు ప్రత్యేకంగా వచ్చాయి. పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చాయి. ఇదివరకు లేని వృత్తులు యిప్పుడు వచ్చాయి. ఈయుగ ధర్మాన్ననసరించి క్రొత్త వృత్తులు వస్తున్నాయి. ఈ వృత్తులు పోతున్నాయి. దీనికి మనం చేయగలిగిందేమీ లేదు. పుస్తులని చెప్పి ఒక సెంటిమెంటు arouse చేయడం, ఉద్రేకం, ఆవేశం రెచ్చగొట్టటం చేస్తే దేశానికి నష్టం చేసినవారమే అవుతాం గాని దేశ శ్రేయస్సుకు ఉపయోగపడిన వారం కాదని మనవిచేస్తున్నాను. అధ్యక్షా ! మన రెడ్లలో పుస్తెలు ఉపయోగించం కదా ! 101 పోగుల దారం మాత్రమే కడతాము. అయినా మా వివాహాలకు అపవిత్రత రావడం లేదు. అటువంటప్పుడు పుస్తెలకు బంగారం కావాలని పెద్దగా రెచ్చగొట్టటం అనవసరం. గాంధిగారు కూడ బంగారమును యిప్పటిలా కాక మరొక విధంగా వుపయోగిస్తే చాల శ్రేయస్కరం అని చెప్పారు. ఈ ఉదయం విశ్వనాథంగారు అమెరికా దేశానికి యింత గౌరవం ప్రతిష్ఠ తూకం వున్నాయంటే కారణం బంగారమేనన్నారు. కాని అమెరికాలో స్త్రీలు బంగారమును ఆభరణముగా ఉపయోగించరు. మన దేశములో స్త్రీలు బంగారమును ఆభరణములుగా విచ్చలవిడిగా ఉపయోగిస్తున్నారు. ఇది అనాగరక లక్షణమే గాని, దేశ ఆర్థికస్థాయికి విలక్షణంగా గాని లక్షణంగా గాని వుండదు. సరే, యీ వృత్తి పోయి చాలామంది నిరుద్యోగులయ్యారు. వీరి విషయం సానుభూతితో ఆలోచించవలసియున్నది. వీలున్నంతవరకు ప్రభుత్వం వారికి జీవనభృతి కలిగించడం అవసరమని భావిస్తున్నాను.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లి) :— అధ్యక్షా, సెంట్రలు గవర్నమెంటు వారు గోల్డు కంట్రోలు రూల్స్ pass చేశారు. కాని దీనివల్ల ఆశించిన ఫలితం ఏ మాత్రం కూడా లేదని అందరికీ విశదముగా తెలుస్తోంది. దేశంలో

Discussion on a matter of urgent public importance under rule 70 re: Distress caused to goldsmiths consequent on the implementation of the Gold Control Order

gold smuggling లేకుండా ... చట్టంవల్ల ఎంతవరకు చేయగలిగారని చూస్తే చేయలేక పోయారని తెలుస్తోంది. ఈ రహస్య వ్యాపారం సాగుతునేవుంది. ఇందులో మన దేశంలోని గొప్పగొప్ప నాయకులు involve అయివున్నారని యిదివరకే పత్రికలలో రిపోర్టులు వచ్చాయి. ఈ Gold Control rules pass చేయడం ఎట్లావుందంటే రోగం ఒకటైతే మందొకటిచ్చినట్లుంది. మనదేశంలో బంగారం మోయడమనేది అనాగరిక లక్షణమని గాంధిగారు చెప్పినట్లు శ్రీ ఓబులరెడ్డిగారు తెలియజేశారు. ఇందులో మాకు ఎలాంటి భేదాభిప్రాయం లేదు. అమెరికాలో స్త్రీలు బంగారమును వస్తువులుగా ఉపయోగించడం లేదేమో గాని మగ, ఆడకూడ మంచిపిల్లైన ఉంగరాలు ధరిస్తారు. బంగారంతో పెన్నులు, వాచీలు చేయించుకొని ఉపయోగిస్తారు.

మన దేశంలో తాళి చాల పవిత్రమైనది. పుస్తెలకు బంగారం చాల అవసరం. ఉంగరాలకు కనీసం గాజులకు బంగారం అవసరం. 22 కారెట్స్ బంగారం దీనికి కావలసివుంటుంది. 14 కారెట్స్ బంగారంతో యీ వస్తువులు చేయమంటే స్వర్ణకారులు చేయలేరు. వారికి నిరుద్యోగం వస్తోంది, ఒక దాది బిడ్డ పడుకునే తొట్టెను శుభ్రపరచడానికి, ఆ తొట్టెలోని గుడ్డలతో బిడ్డనుకూడ పారవేసినట్లుగా యీ Gold Control rules వున్నాయి. యీ స్వర్ణకారుని జీవితాన్ని కూడ రక్షించవలసివుంది. అట్లాగాకపోతే ప్రజాస్వామికాన్ని తృణీకరించడమే తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను. బొంబాయిలో మొన్న 25వ తేదీన స్వర్ణకారులంతా సమావేశమై శ్రీ కన్నంమార్ గారికి ఒక మెమోరాండం యిస్తే వారు శ్రద్ధగావిచారించి తప్పకుండా employment create చేయడానికి ప్రయత్నం చేస్తావని హామీ యిచ్చారు. మహారాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ అయిన వి. యస్. పేజ్ గారు కూడ ఎంతో సానుభూతితో ఆలోచించి హామీలు యిచ్చారు. మన మంత్రివర్గంకూడ ముందుకువచ్చి సహాయం చేయవలసిన అవసరం వుంటుంది. ప్రతితాలూకాకు ఒక రిజిష్టరు పెట్టి స్వర్ణకారులు ఎంతమంది వున్నారో పేర్లు నమోదు చేయించి వారికి ఏమైనా సహాయం చేయవలసివుంటుంది, ఒక్కొక్క స్వర్ణకారుని కుటుంబానికి — ఇతర ఆస్తులు లేని వారికి—వంద రూపాయల చొప్పున యిస్తే బాగుంటుంది. ఆస్తులున్నవారి కివ్వనక్కరలేదు.

వారికి సహాయం చేస్తే యీ గడ్డులు గడువు కో గలుగుతారు. ఇంకొకవృత్తి కొనసాగించుకోడానికి కూడ అవకాశం దొరుకుతుంది. బంగారం పనిచేసే వారి చేతులోంచి బంగారం లాగేసిన తర్వాత వారి చేతిలో కనీసం ఉక్కు అయినా పెట్టాలని నేను కోరుతున్నాను, ఉక్కు అంటే stainless steel. ఇప్పుడు కొన్నిచోట్ల లైసెన్సు లిచ్చారు. అక్కడ మినహాయించి మిగతాచోట్ల సహకార పద్ధతిపైన ఫ్యాక్టరీలు నిర్మించి వీరిచేత చేయిస్తే బాగుంటుంది. వీరికి share capital క్రింద 50 రూ.లుఅప్పుయిచ్చి, రెండు మూడు సంవత్సరాలలో తీర్చుకోడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను. మన పరిశ్రమల మంత్రిగారు యీ సమావేశం ప్రారంభం కాకముందే ఒక ప్రకటనచేశారు. స్వర్ణకారులు వారిని వినయపూర్వకంగా ప్రార్థించినా stainless steel మాత్రం వారికివ్వడానికి వీలులేదన్నారు. ఇది సబబుగా లేదని నా అభిప్రాయం. ఈపని స్వర్ణకారులు చక్కగా చేయగలుగుతారు. కనీసం మంత్రి వర్గం ఆలోచనైనా చేయకుండా మంత్రిగారు ఆవిధంగా ప్రకటించడము వల్ల న్యాయం కలుగలేదని భావిస్తున్నాను. చాల ప్రదేశాలలో లైసెన్సులు తీసుకున్న యజమానులు stainless steel ను బొంబాయిలో అమ్మేసి యిక్కడికి వస్తున్నారు. ఈ విషయం నేను గత బడ్జెటు సమావేశంలో మంత్రిగారి దృష్టికి తెచ్చినప్పటికీ నిరాకరించారు. దానివల్ల stainless steel utensils ఉత్పత్తి కావడం లేదు. సువర్ణకారులకు stainless steel వస్తువులు తయారుచేయడానికి సహాయం యివ్వాలి. సువర్ణకార్మికుల బిడ్డలు చాలమంది చదువుకుంటున్నారు. వారు ఉద్యోగం చేసేటప్పుడు బిడ్డల జీతాలు కట్టేవారు. ఇప్పుడు కట్టలేని స్థితిలో ఉన్నారు. వారి బిడ్డలకు S. S. L. C. వరకు జీతంలేకుండా చేయవలసిందని కోరుతున్నాను. స్కాలర్‌షిప్పులు Backward Classes list క్రింద 55 మార్కులు వచ్చినవారికే యివ్వాలనే నిబంధనను సువర్ణకార్మికుల బిడ్డల విషయంలో సడలించి స్కాలరుషిప్పులు యివ్వడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ జి. చినవెంకన్న (ఉరవకొండ):— అధ్యక్షా, ఇంతవరకు మిత్రులు గోల్డు కంట్రోలు గురించి చాలచెప్పారు. శ్రీ కందుల ఓబులరెడ్డిగారి వాద తో నేను

పూర్తిగా ఏకీభవిస్తున్నాను. గోల్డు కంట్రోలు ఎప్పుడో చేయవలసినదిగా వున్నది. కాంగ్రెసు ప్రభుత్వం వచ్చినప్పటినుంచి సోషలిజము గురించి మాట్లాడితే చాల విమర్శించేవారు. సోషలిజమని చెప్పడానికి వారికి కొన్నేళ్లు పట్టింది బంగారం dead capital గా ఉన్నది కనుకనూ, బంగారం smuggling ను అరికట్టడానికినీ యెప్పుడో కంట్రోలు చేయవలసిన అవసరం ఉన్నప్పటికీ భారతదేశంలో స్త్రీలు బంగారం అంటే ఎక్కువ మోజు పడడంవల్ల సెంటిమెంటుకి భయపడి ప్రభుత్వం కంట్రోలు చేయలేకపోయింది. విధిలేని పరిస్థితి వచ్చింది కాబట్టి ప్రణాళికా దృష్ట్యాగాని దేశరక్షణలో అత్యవసర పరిస్థితిదృష్ట్యాగాని సాకుగా తీసుకొని వెంటనే కంట్రోలును అమలు పరచడం చాల సంతోషించతగిన విషయం. అమలులో మద్యపాన నిషేధం ఎట్లా విఫలమయినదో ఆ విధముగా కాకుండా చూడాలని కోరుతున్నాను. అది ఎక్కువగా విఫలమయినట్లే అర్థమవుతోంది. కంట్రోలు రాగానే లక్షలకొలది బేరం చేయడం జరిగింది. బంగారం ఉంటేనే ప్రకటన చేయాలన్నారు గాని నాణ్యం రూపంలో ఉన్నదానిని తెలుపాలని ప్రభుత్వం కోరలేదు. ఒక నెల టైము ఇచ్చారు. కనుక బ్రహ్మాండంగా బంగారం కొనడాలు. అమ్మడాలు బ్లాకు మార్కెట్లులో జరిగాయి. పెద్ద సాహుకారుల ఇండ్లలో మాజి జమీందారుల ఇండ్లలో కావలసినంత బంగారం ఉంది. కాస్త అమ్మితే ఎక్కువ లాభం వస్తుందనే దృష్టితో నాణ్యాన్ని బ్లాకు మార్కెట్టులో అమ్మడానికి అవకాశం ఈ చట్టంలో ఉంది. ఇదంతా చూస్తే కంట్రోలు బీదవారికి వచ్చినట్లున్నది గాని ధనికులకు వచ్చినట్లు కనబడటంలేదు. ధనికులు నాణ్యములను కావలసినన్ని పెట్టుకొని బ్లాకు మార్కెట్టులో అమ్ముకొని లక్షలకొలది ఆదాయం సంపాదించే అవకాశం ఉంది. ధనికులవద్ద ఉండే నాణ్యాలను తీసుకుంటే గాని బ్లాకు మార్కెట్టుకి అవకాశం ఉంటుంది. ఏ వుద్దేశ్యంతో కంట్రోలు తెచ్చారో అది నెరవేరక నాలుగింతలు ఖర్చు చేయవలసిన అవసరం వస్తుంది. కంట్రోలు ఆర్డరును కట్టు దిట్టాలతో అమలు చేయడానికి ప్రయత్నం చేయాలి. ప్రతి కుటుంబంలోను కుటుంబానికి ఇన్ని గ్రాములకంటె సొత్తులు వేసుకోకూడదని అదనంగా ఉన్న సొత్తులను ప్రభుత్వానికి అప్పచెప్పాలని అమలు పరిస్తే బ్లాకు మార్కెట్టుకి అవకాశం ఉండదు. చాల మంది మిత్రులు బీదవారికి బంగారు

Discussion on a matter of urgent public importance under rule 70 re: Distress caused to goldsmiths consequent on the implementation of the Gold Control Order

కంట్రోలు ఆర్డరువల్ల నష్టము వస్తున్నదని మాట్లాడారు. కాని బీదవారి యింటిలో బంగారంలేదు.. మధ్యతరగతి వారి చేతులోను ధనికుల చేతులలోను ఉంది. ధనికుల బంగారం పోతున్నదనే బాధ ఏమీ అర్థం కాకుండా ఉంది. Dead capital ను వినియోగించడానికి, ఆర్థిక స్తోమతు కల్పించడానికి విదేశ ద్రవ్యాన్ని సంపాదించడానికి బంగారు కంట్రోలు ఆర్డరును సదుద్దేశ్యముతో చేసినారు. దానిని అమలు పరచడంలో విఫలంకాకుండా ఉండాలని మనవి చేస్తున్నాను.

Sri C. D. Nayudu (Chittoor):— Sir the 'county' is rightly defined to be not a piece of land, but the people in it. The Gold Control Order has caused the greatest scare among the people the scare is so great that even the National Emergency has become secondary. The author of this Order is unable, and even refuses, to understand the discontent and disgust and despair among the people. However powerful the Government might be, it is very unhealthy and improper to interfere with the socio economic conditions of individuals. Power exercised with care alone would last long, and this political power is only next to public opinion. The order deprives the Indian woman of her religious, customary, hereditary and cultural sentiments. The 50 grams allowed would just suffice only for the chain attached to 'Tali'. You all know that an Indian woman has to wear gold on her hands, ears, nose and sometimes on the head too. These factors are coming from so many centuries, and this Indian heritage is now killed by the Gold Control Order. The common man uses the gold of his woman as security and as sort of Reserve Bank, and that too he uses it only at the last stage when a great emergency arises. But I feel that our present Government wants to take away all gold, not is the last stage as a common man, a N.G.O. or the like would do, but in the first stage itself. The country is already indebted and it in economically very low. Even the individuals are deprived of the little gold they have. The result of all this would be, the country and the individuals therein would have economic debt. Only if the country is economically prosperous, it will have a political status also. This fact has to be considered by the Government of the country.

With regard to gold traders, their borrowing or trading capacity also is diminished. The grandfather, and after him, the father and next to him, the son would all be goldsmiths, dealing with gold and manufacture of ornaments of gold. This is their hereditary profession. Now, all these people are asked to pay a licence fee of Rs. 70. Is it their fault? The order is at the instance of the Government. I therefore request the Government not to charge this licence fee of Rs. 70 elther from the existing trader or from the goldsmith. More than all this, the immediate danger is the displacement either in our State or in the country caused to so many lakhs of people. As we all know in every town and village, there are some streets in which goldsmiths live carrying on their profession. They eke out th ir livelihood by means of this profession only. The plight of all those people and their families and children is really miserable, and the Government must give relief to all those people now in distress. As long as this Gold Control Order is reasonably against public opinion, I feel it is difficult to enforce this order. I illustrate this by the example of co-operative farming. They could not enforce it against public opinion. In a similar way, I feel that this Gold Control Order would fail and become difficult of implementation. No doubt, this is an Order of the Central Government. So many goldsmiths are without any employment in our States as a result of this order. I request the State Government to give some relief either in industries where their skill is required or in any other factories, where these skilled people or craftsmen would be suited I personally request the Minister for Industries to give licences for camphor-tablet making to some of these goldsmiths so that a living might be afforded to them. As suggested by learned Members of this House, their children might be given free education and their housing problem might also be looked into and interim relief to some extent might also be provided from the State finance, so that the State Government would be of some help to goldsmiths.

Thank you.

Discussion on a matter of urgent public importance under rule 70
re: Distress caused to goldsmiths consequent on the implementation of the Gold Control Order

శ్రీ యం. రామగోపాలరెడ్డి (మేడారం) :— అధ్యక్షా, ఈ నాడు శాసన సభలో ఆదాయము రాని ఆస్తులపై ఉపన్యాసాలు జరుగుతున్నవి. బంగారముమీద, బంగారు పనివారి మీద, మాట్లాడుకొంటూ భారతదేశాన్ని మరచిపోయినట్లు కన్పిస్తున్నది. ఈ బంగారము సంజీవరెడ్డి గారికి, మొరార్జీదేశాయ్ గారికి కాదు, భారతదేశానికి కావలసి వున్నది. ఇది దేశము యొక్క సొత్తు అని మరచిపోతున్నాము. బంగారు పనివారిమీద దయలేదని కాదు. Partition of India జరిగిన తరువాత refugees భారతదేశము వస్తే వారిని ఏవిధముగా treat చేశామో స్వర్ణకారులను కూడ ఆ విధముగానే treat చేయాలని నా మనవి. ఫ్యాక్టరీలలో వీరికి preference ఇచ్చి ఉద్యోగాలలో పెడతామన్న వాగ్దానము ప్రభుత్వము అందచేయాలని కోరుతున్నాను. ఏదో పెద్ద విప్లవము వస్తుందని అంటున్నారు. నేను డాక్టరు లక్ష్మీనరసయ్య గారి వెంబడి నిజామాబాద్ జిల్లాలో ఎన్నో గ్రామాలు తిరిగాను. నిజామాబాద్‌లో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ నేను ఇలా చెప్పాను. "బంగారం ఎవరి యొక్క స్వంతానికి కాదు. దేశానికి కావలసి వున్నది. బంగారము వర్తకులు రైతులకు తక్కువ ధరకు ఇస్తున్నారు. వారి మాటలు వినకండి. బంగారము కొనవద్దు, అది దేశద్రోహం" అని చెప్పాను. Gold Control రాకముందు చెప్పిన మాటలే ఇవి. మన దేశములో 2 కోట్ల 60 లక్షల రూపాయల బంగారం ఉత్పత్తి అవుతున్నది. మన దేశములో 4500 కోట్ల రూపాయల బంగార మున్నదని అంచనా భారతదేశము గుప్త బంగారముతో వంగిపోతున్నదని ఒక అమెరికన్ విలేఖరి వ్యంగ్యముగా అన్నారు. ఇంత బంగారము వున్నా మనము ఏమిచేయలేక పోతున్నాము. బంగారానికి ఇంత పవిత్రత రావడానికి ఒక్కటే కారణము. ఇదవరకు ఆస్థిలో స్త్రీకి భాగము లేదు. పసుపు, కుంకుమ తరువాత బంగారం పవిత్రమని మన స్త్రీలు ఊహించే వారు. ఇప్పుడు ఆస్థిలో హక్కు కల్గినది. స్త్రీలు విద్యావంతులై వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడుతున్నారు. ఇప్పుడు మూర్ఖ పాత సంప్రదాయాలనే అనుసరించాలని ఉపన్యాసాలు ఇవ్వడము చూస్తే మనం ఇంకా పాతకాలములోనే వున్నాము అని చెప్పవచ్చు. ప్రజల దగ్గర వున్న 4500 కోట్ల రూపాయల బంగారాన్ని ప్రభుత్వానికి యిస్తే దానిమీద మిత్తి రూపేణా 180 కోట్ల రూపా

యం ఆదాయము వస్తుంది అని అంచనా. ఆ రూపాయలతో ప్రతి సంవత్సరము నాగార్జునసాగర్ ప్రాజెక్టు వంటిది కట్టవచ్చు. ఇంత పెద్ద మొత్తమును మన దగ్గర పెట్టుకొని, నిత్యము భిక్షాటనకు ఇతర దేశాల దగ్గరకు వెళ్ళడం అవమానకరం. 2 కోట్ల 60 లక్షల రూపాయల సాలీనా బంగారము మనము ఉత్పత్తి చేస్తున్నాము. అయితే 4500 కోట్ల రూపాయల బంగారం ఎలా వచ్చింది ? 10 గ్రాముల బంగారము రు. 58 లకు తెచ్చి రు. 158 ల పైన అమ్ముతున్నారు. దొంగ వ్యాపారాన్ని అరికట్టడానికి ఇది కేవలము ఉద్దేశింపబడినది. కాని ఇంకో కారణము కాదు. 3 సారులు బంగారాన్ని దొంగతనముగా చేరవేసి 3 వ సారి పట్టుపడినప్పటికి ఆ దొంగ వర్తకునికి నష్టము రాదు. మన కరెన్సీ ఇతర దేశాల వారికి దొంగ మార్గముగా పోతోంది. వారు రాచమార్గంగా వచ్చి ఈ నోటు క్రింద టీ ఇస్తారా ? చక్కెర యిస్తారా ? 10 గ్రాముల బంగారం రు. 58 లకు ఇస్తారా అని వత్తిడి చేస్తున్నప్పుడు ప్రభుత్వానికి ఇంకొక మార్గములేదు. వారు ఏది అడిగితే అది ఇవ్వవలసినదే. లేకపోతే ప్రభుత్వము దివాలా తీసినదని పేరు వస్తుంది. ఇప్పుడు మనము ప్రతి సంవత్సరం 1050 కోట్ల రూపాయల విలువ గల వస్తువులు దిగుమతి చేసుకొంటున్నాము. 650 కోట్ల రూపాయల విలువగల వస్తువులు ఎగుమతి అవుతున్నవి. ప్రతి దినము ఒక కోటి రూపాయలకు మన దేశం ఋణపడుతుంది. అందుచేత ఈ డబ్బు, బంగారము ప్రభుత్వము చేతుల్లోకి వస్తే దిగుమతులలో లోటులేకుండా మనము balance చేసుకోడానికి వీలవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు):— అధ్యక్షా, బంగారము ప్రభుత్వానికి ఎంత అయినా అవసరము. బంగారాన్ని తీసుకోవలసినదని మేము ఎంతో ప్రచారం చేశాము. యుద్ధ అవసరాలకు కావలసినడబ్బు, బంగారాన్ని ప్రజలు ముందుకువచ్చి ఇచ్చారు. అధ్యక్షా, ఈసమయములోనే కంట్రోలు అని పూజ్యులు మొరార్జీగారు ప్రవేశపెట్టారు. Control అనేసరికి నూటికి నూరుమంది పురుషులు, స్త్రీలు నిరుత్సాహ పడుతున్నారు. అధ్యక్షా, ప్రజలకు పరపతి లేకుండా వుంది. మన దేశాన్ని పారిశ్రామికంగా చేయాలని ఆలోచన చేస్తున్నారు. బ్యాంకులలో

Discussion on a matter of urgent public importance under rule 70

re: Distress caused to goldsmiths consequent on the implementation of the Gold Control Order

డబ్బు ఉన్నవారికి, పెద్ద పెద్ద మేడలు కట్టుకొన్నవారికి హామీవుంది గ్రామాలలో వున్న కూలివాడు ఒక అరతులము బంగారము కొనుక్కొని అదే తన సంపాదన అని అనుకొంటున్నాడు. పదితులాలతో వున్న గొలుసో, నానో వుంటే అది తాకట్టుపెట్టుకొని అప్పుడప్పుడు కొంత కొంత బాకీ తీర్చుకునేదానికి అవకాశము వుండేది. ఇప్పుడు అలాంటి అవకాశము లేదు. Control, దేశము మొత్తము మీద కావాలని అంటున్నారనుకోండి, షాహుకారు దగ్గర చాల బంగారము వుంటుంది. దీనిని తీసుకోవచ్చునని నా మనవి. అధ్యక్షా, పెళ్ళిళ్ళ కాలము వచ్చింది. మంచి బంగారము కొనడానికి వీలులేదు. అసలు సృష్టిని కూడ తప్పించేస్తారా అధ్యక్షా. ఇలాంటి పరిస్థితులలో control లేకుండా చేయాలని మనవి చేస్తున్నాను. మనము అనుకొన్న target ను మించి పూజ్యులు సంజీవరెడ్డిగారు రక్షణ నిధిని వసూలు చేశారు. బంగారముపైన కంట్రోలును తొలగించాలని మనవి చేస్తున్నాను. లేకపోతే స్త్రీలకు కోపము వస్తే మనము ఏమి అవుతాము, అధ్యక్షా. అందుచేత 10 తులాల బంగారమయినా వుంచుకోవచ్చునని పెట్టండి. వరపతి వుండేటట్లు చేయండి, అధ్యక్షా ప్రభుత్వానికి కావలసిన డబ్బు కాని, తీసుకునేహక్కు వుంది కాబట్టి ఇదికూడా అలాగేచేయవచ్చును. ఆస్థిగాని అపోజిషన్ వారు 'మొసలి కన్నీరు కారుస్తున్నారు. 2 లక్షల మంది నిరుద్యోగులు అవుతున్నారంటూ. బంగారంకు కంట్రోల్ వచ్చిందనగానే భారతదేశంలో వున్న 40 కోట్లమంది నిరుత్సాహ పడుతున్నారు. కాని నేను చెప్పేది ఒక్కటే. బంగారం వున్నవారి వద్ద ఇష్టంవచ్చినట్లు, ఇష్టం వచ్చినంత తీసుకోండి. మనముఖ్య మంత్రి గారు చెప్పినా మొరార్జీగారు వినకపోయినప్పుడు, ఒప్పుకోక పోయినప్పుడు వారికి పారిశ్రామిక రంగంలోనైనా పనికల్పించే ఏర్పాటు చేసి దేశ రక్షణకు తోడ్పడుతున్న ప్రజల రక్షణకు ముఖ్యమంత్రిగారు అన్ని విధాలా తోడ్పడాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

శ్రీ గోపిడి గంగారెడ్డి (ముథోల్) :—అధ్యక్షా, బంగారం కంట్రోల్ పైన మిత్రులు మాట్లాడారు. నేననుకొనేది ఏమిటంటే నిజంగా చూస్తే ఖాతికంగా ఏమీ లాభం లేదు. ఎవరి ఇంటి వద్ద వున్నా అది నిష్ప్రయోజనం. దాని

వల్ల లాభం లేదు. కొద్దిగా పెరుగుతుందనేది కూడా లేదు. అందుచేత నేను చిన్నప్పట్నుంచి అనుకొంటూ, ఇదేమిరా బంగారం ఒట్టిగా ఇంట్లో పెట్టుకొని వుంటారు. చేలో పెట్టినా లాభం వచ్చివుండేది, దాని వల్ల పంటలు పండేవి అని. బంగారం ఒట్టిగా పెట్టుకొని వుండటం వల్ల దొంగతనాలు అయి ఎన్నో ప్రాణాలు మానాలు పోయేది. చిన్న చిన్న రైతులు తమ చెవులకు కూడా ఛిద్రాలు చేసుకొని పెట్టుకొనేది. ఇంటి వద్ద వుంటే దొంగలు తీసుక పోయేదానికి, అవకాశం ఉంటుంది. దీనివల్ల భౌతికంగా ఆహార కొరత తీర్చటానికి ఏమాత్రం లాభం లేదు.

*　　*　　*　　*　　*
*　　*　　*　　*　　*
*　　*　　*　　*　　*
*　　*　　*　　*　　*

మిత్రులు గున్నయ్య గారు చెప్పారు, ఒకటి రెండుతులాలు వుండే సామాన్య మనిషికి లాభం కలిగేదని. ఒక తులం వున్నప్పటికీ కూడా అది బీద రైతుకు లాభం లేదు. తులం ఎక్కడికో తీసుక వెళ్ళి కుదువ పెడితే వడ్డీ క్రింద అసలు పోయేది. దానివల్ల, బంగారం వుంచుకొంటే దాని వల్ల లాభం అని ఖచ్చితంగా ఛాతీ పైన చేయి వేసుకొని చెప్పటానికి ఎవరికీ ధైర్యం లేదు. అందుచేత ఏదో సాకులు చెబుతున్నారు, నిజంగా చూస్తే బంగారం అనేది ఏమాత్రం ఈ పరిస్థితులలో కాని, ఎప్పుడైనా కాని ఆహార కొరత తీర్చటానికి కాని, ఇంకేదైనా అభివృద్ధి పొందటానికి కాని దీనివల్ల ఏమీ లాభం లేదు. కొంతమంది మిత్రులు చెప్పారు మంగళసూత్రంకు అవసరం అని. మంగళసూత్రంలో కంసాలివారు ఎంత తేడాతో చేశారో అప్పుడు మాత్రం ఎవరూ చూసినవారు లేరు. మంగళసూత్రం వున్నా అతకటానికి వెలిగారం వుండాలి కదా ? అది మర్చిపోయారేమో. అందుకే అసలు బంగారం పెట్టాలి అనే పద్ధతిగా చెబుతున్నారు. గున్నయ్యగారు ....

*　　*　　*　　*　　*
*　　*　　*　　*　　*
*　　*　　*　　*　　*
*　　*　　*　　*　　*

శ్రీ జి. గంగారెడ్డి :—బంగారం కంట్రోలు వచ్చినప్పటినుండి వారు నిరుత్సాహంగా వున్నారన్నారు. ప్రతివారూ మిలటరీలో చేరాలన్నా నిరుత్సాహంగానే వుంటుంది. యుద్ధం వచ్చింది. మీ అబ్బాయిని మిలటరీలో చేర్చు అంటే అది కూడా నిరుత్సాహమే కాని ఆ మాట ఎందుకో నాకు అయితే మాత్రం అని

****Expunged as ordered by the Chair.

పించటం లేదు. నేనూ భారతదేశంలో వున్నాను. భారతదేశంలో ఎన్ని తులాల బంగారంవున్నదో లెక్కలు తీసుకొని ఖచ్చితంగా అంతబంగారాన్ని ప్రభుత్వం తన దగ్గరపెట్టు కోవాలి ప్రజలనుండి తీసుకొని వారికి దానివిలువ ఇస్తే ప్రజలకు సహాయంగావుంటుంది. బంగారం ప్రభుత్వందగ్గర వుంటే ఇతరదేశాలతోసంబంధం పెట్టుకొని నడిపించటానికి, చెలామణి చేసుకొనటానికి వీలువుంటుందని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి.వి. శివయ్య (వినుకొండ) :— అధ్యక్షా అపోజిషన్ నుండి గోల్డ్ కంట్రోల్ ను వ్యతిరేకించే అభిప్రాయంపై మాట్లాడుతున్నారన్నట్లుగా ఇంతకు ముందు మాట్లాడిన విశ్వనాధంగారి స్పీచ్ పై కామెంట్ చేస్తూ కొండయ్యగారు కొంచెం అదే ధోరణిలో ఓబులరెడ్డిగారు మాట్లాడినట్లున్నారు మాకెవరికీ ఆ ఉద్దేశం లేదు. అందరం అనుకొంటున్నది గోల్డ్ లో ఇల్లీగల్ ట్రాఫిక్ ఏనాడో ఆపవలసింది. కనీసం మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్లాన్డ్ ఎకానమి అని ప్రారంభం చేసిన తరువాత అయినా గోల్డ్ కంట్రోలు తెచ్చి దొంగ బంగారం అనేది లేకుండా చేసి వుండవలసింది. అది నిజమేనని వారూ ఒప్పుకొన్నారు. ఇన్నాళ్ళు ఎట్టి చేయలేదు. దానికి ఎవరు కారణం అంటే విమర్శించే వారు కారణం అని ఓబులరెడ్డిగారు తెలిపారు. నిజంగా అది కాదు. ఇట్లా విమర్శించే వారు కారణం అని అటు మొరార్జి గారు కాని, ఇటు ప్రభుత్వం కాని భయపడలేదు. ఎవరైతే గోల్డ్ నుహోర్డ్ చేసి బులియన్ మార్కెటులో రాజ్యం ఏలుతున్నారో అటువంటి వారికి భయపడి దీనిమీద కంట్రోలు తీసుకురావడానికి ఇప్పటి వరకు ఆలస్యం చేసింది. కాని మాబోటి వారు విమర్శిస్తున్నామని కాని, లేదా ఒకటి రెండు తులాలు ఇంట్లో నగలు, నాణ్యాల రూపంలో పెట్టుకొని అవసరం వచ్చినప్పుడు సెక్యూరిటీకి ఉపయోగపడుతుందనే ధోరణిలో బంగారం వుంచుకొన్నవారు విమర్శిస్తున్నారని కాని భయపడి చేసింది కాదు.

ఈ emergency సమయంలో control అనేది పెట్టవలసిందే కాని, ఒక మాట చెప్పవలసి యుంటుంది. మూడు నెలలు నుంచి దీనిని advertise చేస్తూ మొరార్జిదేశాయ్ గారు దేశం మొత్తం మీద

ఒక రోజుఏమో gold rate ను తగ్గిస్తూ ప్రకటించారు. రెండవ రోజున తగ్గిస్తామని చెప్పారు. మూడవ రోజున బొంబాయికిపోయి gold rate తగ్గించేది లేదని అక్కడ ప్రకటించారు. ఆ తరువాత, 1, 2 నెలలు గడచిన తరువాత gold control అని పెట్టుతూ, ఈ rules తగ్గించామని చెప్పుతూ, చివరకు gold control rates ను ప్రకటించడం—ఇది అయ్యేటప్పటికి మూడు నెలలు అయిపోయింది. ఇదంతా అయ్యేటప్పటికి, ఎవరైతే వందల వేల తులాలు బంగారం పెట్టుకొని వ్యాపారం చేస్తున్నారో వాళ్ళంతా కూడా దీనిని hoard చేసిన మాట నిజమే. అందువల్ల చాలా attractive rates తో gold bonds ను offer చేసినప్పటికీ black market లో ఉన్నప్పటికీ, అది ఎక్కడ నుంచి వచ్చిందని మిమ్ములను మేము అడగమని ఎన్నో హామీలు ఇచ్చినప్పటికినీ, gold మాత్రం బయటికి రాలేదు ఈ rules ప్రకటించిన తరువాత, ఆ దాచివేసిన gold బయటికి రానేలేదు. ప్రభుత్వము ఏదైతే బయటికి చెప్పిందో ఆపని మాత్రం నెరవేరలేదు. దీనివల్ల మామూలుగా ఉండేటటువంటి స్వర్ణకారులందరికి మాత్రం వృత్తి పోయింది. ఈ వృత్తి పోవడం కూడా దుర్మార్గమైన పద్ధతులలోనే ఈ వృత్తి పోయింది. వీరు పల్లెటూళ్ళలోను, చిన్న చిన్న పట్టణాలలోను కూడా ఉన్నారు. షరాబు దుకాణాలలో వారు ఉన్నారు. ఈ దుకాణాల వాళ్ళు ప్రభుత్వంతో సహకరించే వాళ్ళు అయితే, 14 క్యారేటు మచ్చుమీద నైనాసరే, వస్తువులు తయారుచేసే దానికి దుకాణాలు ఎందుకు తెరుచుకొని ఉంచలేదు. వీళ్ళందరు కూడా, ప్రతి పట్టణంలో, ప్రతీ చోట షరాబు దుకాణాలలో పనిచేసేటటువంటి కార్మికులను అందరిని కూడా ఇప్పుడు బజార్లలోకి తోలారు. కాకపోతే, కొంతమంది 10 రూపాయలు ఇచ్చి పంపిన వారు ఉండవచ్చు. లేకపోతే ఒక ఉత్తరీయమో, ఓపంచో పెట్టి బయటికి పంపిన వాళ్ళు కొంతమంది ఉన్నారు. వాళ్ళను పంపించివేస్తూ నీ వ్యాపారం పోయింది, నా వ్యాపారం పోయింది, నీవు నేను ఒకటే అని చెప్పినటువంటిది నాకు తెలుసు. మా ఊరిలో ఎంతలేదన్నప్పటికీ, వంద, 2వందలు 3 వందల తులాలు బంగారము నిల్వగా పెట్టుకొని వ్యాపారం చేసేటటువంటి వర్తకులు కొంతమంది ఉన్నారు. వీళ్లు రాత్రి 8 గంటలకు మొరార్జీదేశాయ్ గారి

ఉపన్యాసం radio లో విని రాత్రి రాత్రి అంతా దాచి పెట్టేశారు. ఆ రాత్రి Excise officers radio విని, post office కు వెళ్ళి ఏదో instructions తీసుకొని, ముందుగానే ఆ ఊరిలో ఉండే బంగారు వర్తకులను గురించి తెలుసుకొని తెల్లవారేసరికి వాళ్ళ దగ్గరకుపోతే, ఆ షావుకార్లు 1 తులము, 2 తులాలు ఉందని ఈ విధంగా చెప్పారు. ఈ విధంగా ఆ వంద, 2 వందలు, 3 వందలు తులాలు బంగారం ఏమైందో కూడా తెలియకుండా పోయింది. కనీసం మా ఊరిలో వందమంది కుటుంబయజమానులైనా ఈ వృత్తిలో ఉన్నట వంటివారు ఉన్నారు, వందమంది కుటుంబయజమానులంటే, 400 - మంది మొత్తం కుటుంబ సభ్యులు వుంటారు. ఇంతే గాక చిన్న చిన్న పనులు చేసుకొనేటటువంటి వారు కూడా చాలా మంది వున్నారు. అంటే, ఆ వృత్తికి సంబంధించిన దుకాణాలలో కుంపటి ఊదేవారు, చింతపండు పెట్టేవాళ్లు, మెరుగు పెట్టేవాళ్లు, ఇట్లాంటి వాళ్ళందరు కూడా పదివేల జనాభా ఉండేటటువంటి ఆ ఊరిలో 7,8 వందల మందైనా ఈ స్వర్ణకార వృత్తిమీద బ్రతికేవారు ఉన్నారు. ఇంతమందిని ఈ రోజున ఆ ఊరిలో బజార్లలో పడేశారు తప్ప మరొకటి లేదు. వారికి ఒక సెంటు పొలము గాని, వేరే విధమైన ఆస్తిగాని ఉన్నటువంటి వారు లేరు. ఇది ఒక peculiar విషయము. ఈ స్వర్ణకారులు, కంసాలివాళ్లు, ముఖ్యంగా వారు ఎంత పని చేసినప్పటికి సాయంత్రం అయ్యేటప్పటికి, వాళ్ళ దగ్గర ఏమి ఉండదు. 24 గంటలు బంగారములో పొర్లాడుతారుగాని, అది చిన్నం ఎత్తు బంగారము గాని వాళ్ళకు అంటుకోదు. వీరందరిని కూడా ఈ రోజు నిరుద్యోగులుగా చేసి బజార్లలో పడవేశారు. నిన్న ఢిల్లీనుంచి మొరార్జీదేశాయిగారు ప్రకటిస్తూ వీరందరికి alternative వృత్తిగాని, reliefగాని ఇచ్చే విషయం గురించి నేను ఆలోచన చేసేది లేదని ప్రకటించారు. ఈ విధంగా ఎంత దురాగ్రంగా ప్రకటించారో చెప్పడానికి వీలులేదు. వారు దేశాన్ని defend చేస్తున్నారంటే మామూలుగా ప్రజలు బ్రతకడానికోసం defend చేస్తున్నారా? దేశంలో ఉండేటటువంటి కోట్లు కోట్లు ఆర్జన చేసేటటువంటి వందలు వేలు తులాలు బంగారము దాచేసినటువంటి వాళ్ళ కోసం దేశాన్ని defend చేస్తున్నారా అని నేను అడుగుతున్నాను. నేను ఉద్రేకంగా చెప్పితే, నేను ఈ national defenceకు వ్యతిరేకమని అర్థం చేసుకొంటే పొరపాటు పడు

తున్నారు, ఈ contol ఉండవలసిందే కాని ఎవరిమీద అయితే ఇది పెట్ట వలెనో వారిమీద పెట్టవలసియుంటుంది. ఎవరైతే నిజంగా బంగారము కాజేశారో వారి మీద తగినటువంటి చర్యలు ఏమీ తీసుకోకుండా, వీళ్ళ నోట దుమ్ము కొట్టేటటువంటి పద్ధతి సరియైనది కాదు. నిజంగా 14 క్యా రెటు వచ్చును అని నిర్ణయం చేయవలసిన అవసరం ఏమీ వచ్చింది, ఇప్పుడు 1తు, 2తు, అని నికరంగా పెట్టారే, అంటె 50 గ్రాములకు మించి ఎవరు కొనవద్దని అన్నారే, ఒక ఇంటిలో adultకు 50 గ్రాములని, పిల్లకు (childకు) 20 గ్రాములని పెట్టినప్పుడు, అదిpure gold అంటే వచ్చేటటువంటి నష్ట మేమిటి? దానిమీద ఏదో పెద్ద మమకారం ఉన్నది, ఆ మమకారం పోతేనే గాని మన ఆర్థిక విధానం బాగుపడదని అన్నారు. ఆ మమకారం పోతే మం చిదే అనుకొంటున్నాను. కాని ఇప్పుడు మన గవర్నమెంటులో social relief schemes అనేకం పెట్టినారు. ఏవో subsidies అని ఇంకేవో అవి చాలా పెడుతున్నారు. వీటికి కేటాయింపులు చేస్తున్నారు. కాని ఈ కుటుంబాలకు ఎంతమట్టుకు relief అందజేస్తున్నారు? ఈ లోపల బల్ల క్రింద చెయ్యి జాపినటువంటి వాళ్ళు ఎంతమంది లేరు? అంతమందికి వాటాలు పెట్టక పోతే వాళ్ళకు డబ్బు అందగలిగిందా, ఎంతమందికి ప్రతి సంవత్సరం సక్రి మంగా డబ్బు వినియోగపరచారో లేదో గుండెమీద చెయ్యివేసుకొని చెప్పగలరా? మన State లోనే కాదు, ఏ Stateలో నైనా సరే, అటువంటి పరిస్థితులలో వీళ్ళకు immediate relief, సాధ్యమయ్యేటటువంటి reliefకూడా ఉన్న దని నేను అనుకోను. ఇటువంటి పరిస్థితులలో, వాళ్ళకు dolls, వంద, 50 రూపాయలు ఇవ్వమని చెప్పారు. అది సాధ్యం కావచ్చు. కాని alternative వృత్తులు కల్పించడం అనేది సాధ్యం అవుతుందని అనుకోను. ఎందుకంటె, ఉద్యోగాలు ఒక ప్రక్క పెరుగుతున్నప్పటికీ, వాటికి మించిన సంఖ్యలో నిరు ద్యోగులు పెరిగిపోతున్నారు. ఇది ప్రభుత్వలెక్కలే తెలుపుతున్నాయి. అందు వల్ల వీళ్ళకు alternative ఉద్యోగం కల్పించడం అంటే సామాన్యమైన విష యమా? Gold అయితే, ఒక అణానో, బేడో మచ్చు రాగి అందులో కలుపు తారు. రాగి, వన్నె వచ్చే దానికొరకు కాని 14 క్యారెట్ అంటే, ఏ వస్తువు

చేసే దానికి కూడా అది పనికి రాదు. 9 అణాలు మచ్చుకు బంగారాన్ని దిగదీసి చేయాలంటే, scientificగా దాని temper maintain చేసి అది ఒక పద్ధతిలో చేస్తేనే తప్ప సాధ్యం కాదు. ఎందుకంటే అది విపరీతంగా పెళుసు అయిపోతుంది. నా ఉద్దేశంలో 22 క్యారెట్ వాడేటట్లు చేయాలి ఆ విధంగా 1తులమో, ½ తులమో equalగా ఉండే ఏర్పాటు చేయాలి. తరువాత control అనేది ఎవరిమీద పెట్టితే ఉపయోగమో, వారి మీదే పెట్టాలి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు మనం చర్చిస్తున్న సమస్యపైన భేదాభిప్రాయం కనబడుటలేదు. మనం చర్చించేది — బంగారం కంట్రోలు ఆర్డరు గురించి కాదు. ఆ పనిలో వృత్తికోల్పోయినవారికి ఎట్లా వృత్తి కల్పించాలనేది చర్చిస్తున్నాము. కొందరు మిత్రులు ఆ కంట్రోలు ఆర్డరు గురించి మాట్లాడినారు. కాని అది మనం జారీచేసినది కాదు కాబట్టి దానికి సమాధానం చెప్పటం భావ్యం కాదేమో ననుకొంటున్నాను. అది మంచి ఆర్డరు అనే భావిస్తున్నాము కాబట్టి అది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. దీనిని కాంగ్రెసు వారు మాత్రం బలపరచారు, అపోజిషన్‌వారు మాట్లాడినదానినిబట్టి ఇది తప్పు అనుకొంటున్నారని మిత్రులు చెప్పారు. అదికాదు. అపోజిషన్ పార్టీనుంచి రాంగోపాల్‌రెడ్డిగారు చెప్పినవాదము ఎంతో సవ్యంగా ఉన్నది. వారి ఉపన్యాసం చాల హర్షింపదగినదిగా ఉన్నది. వారు అంత చక్కగా మాట్లాడి ఎంతో శక్తివంతంగా points ను prove చేయుటం సంతోషకరంగా కనిపించింది. కాబట్టి కాంగ్రెసు పార్టీఅనిగాని, అపోజిషన్ పార్టీ అనిగాని కాదు. ఇవాళ కంట్రోలు ఆర్డరు అవసరమని దేశంలో చాలమంది భావిస్తున్నారు. శివయ్యగారు చెప్పారు — వినుకొండ తాలూకాలో 100 తులాలున్న పెద్ద ధనవంతుణ్ణి కనిపెట్టారన్నారు. అదికాదు. ఎవరో కోట్లరూపాయల బంగారంకొని దాచిపెట్టి దేశానికి ద్రోహం చేస్తున్నారని దేశం అంతా బాధపడుతోందిగాని, ఎక్కడో 50 తులాలో, 100 తులాలో చిన్నచిన్నపాటి వ్యాపారస్తులకొరకు, రైతులకొరకు తెచ్చిన కంట్రోలు ఆర్డరు కాదు ఇది అని నా వుద్దేశం. వ్యాపారంలో, లెక్కలోకి తీసుకురాని లాభాలను— కోట్లరూపాయల ధనాన్ని ఏమిచేయాలో తోచక బంగారపు కట్లుగా బ్లాక్‌మార్కెటులో తెచ్చిన బంగారాన్ని తీసుకుపోయి దాచుకుంటూంటే యేమి

చేయాలి అనే వుద్దేశంతో ఈ కంట్రోలు conceive చేయబడినదిగాని— ఎక్కడో నూరుతులాల బంగారం కలిగిన వినుకొండతాలూకాలో వున్న పెద్ద కోటీశ్వరుడు (నవ్వు)కోసం తెచ్చినదికాదు. అనవసరంగా 1 oz of substance తో 1 ton of వుద్రేకం తెచ్చిపెట్టితే దానివల్ల argument బలపడదు. ఈ సందర్భంలో రాంగోపాలరెడ్డిగారు స్పష్టముగా points ను గురించి చెప్పినందుకు అభినందిస్తున్నాను. చక్కగా మాట్లాడారు. నా భారాన్ని తగ్గించారు. ఇక ఆ కంట్రోలు ఆర్డరు గురించి నేను సమాధానం చెప్పవలసిన పని లేదని అనుకొంటాను. అందరూ సరైన సలహాలు ఇచ్చారు. కంసాలివారు కడజాతివారా, ఏ జాతివారు, అనేది అనవసరం. నా వుద్దేశం—వారు విశ్వబ్రాహ్మలు. బ్రాహ్మణులకంటె ఒక అడుగు పై అంతస్థులో వున్నారు. బ్రాహ్మణులు గొప్పవారని, తెలివిగలవారని, పండితులని అనుకుంటే— వేదకాలంనుంచికూడ— వీరు (విశ్వబ్రాహ్మలు) బ్రాహ్మణులకన్న ఒక అంగుళం పైన వున్నారు. ఇందులో కొన ఏది, మొదలు ఏది, అనేదికాదు. ఇప్పుడు అందరమూ కలిసిపోతున్నాముకాబట్టి కొన యెక్కడో, మొదలు యెక్కడో తెలియదు. వారు, మనము, అంతా ఒకటే. ఇప్పుడు బంగారపు పని చేసేవారు-కంసాలులు మాత్రమే కాదు; అన్ని జాతులవారు చేస్తున్నారు. మంగలిపని చేస్తున్నవా రున్నారు. బ్రాహ్మణులలో వున్నారు, రెడ్లలో వున్నారు. మహమ్మదీయులలో వున్నారు, అందరిలో వున్నారు. మంగలిపని చేస్తున్నారు, చాకలిపని చేసున్నారు. ఏ వృత్తిలో నాలుగు డబ్బులు వస్తాయంటే దానిని స్వీకరించటానికి అన్ని కులాలవారు తయారవుతున్నారు. కనుక కంసాలులు మాత్రమే బంగారపు పని చేస్తున్నారనేది లేదు. పూర్వపు రోజులలో ఉండేదేమో, ఇప్పుడు అన్ని వృత్తులు, అన్నికులాలవారు చేసుకొంటున్నారు.

ఇక 14 కేరెట్ గోల్డ్ మంచిదా? 22 కేరెట్ మంచిదా? అనే దానిలో విమర్శ వచ్చింది. అయితే 22 కేరట్ గోల్డు మాత్రమే ప్యూర్ గోల్డ్ కాదు. అందులోకూడ కొంచెం రాగి కలుస్తుంది. బంగారపు వస్తువు చేయించేవారికి 22 కేరట్ గోల్డ్ ఆ వస్తువు తయారు అయ్యేలోగా దేనికి దిగుతుందో దేవునికే తెలుసు. 14 కేరట్ కే దిగవచ్చు, రైతులం కాబట్టి మనకు తెలియదు; experts

అయితే చెప్పగలరు. అడ్డిగలో, నానో, చేసియివ్వమని మనం బంగారం ఇస్తాము. ఆ వస్తువు తయారయిన తరువాత తళతళలాడుతూ వుంటుంది. అంతకంటే మనకు తెలియదు.

ఇప్పుడు బంగారం కొనవద్దని ప్రొహిబిషన్ లేదు. 14 కేరట్ గోల్డు కొనా లన్నారు. 22 కేరట్‌లో కొంత మిశ్రమం వుంటే, దీనిలో యింకొంచం యెక్కువ వుండవచ్చు. తాళిబొట్టుకైనా బంగారం ఇవ్వండిఅని, సిమెంటు పర్మిటు యిచ్చినట్లు ఇవ్వండి— అని మిత్రులు శేషావతారంగారు చెప్పారు. ఆయన నిజా నికి ex-comrade; ఆయనకు తాళిబొట్టుపైన విశ్వాసం లేదు. అలాంటి చాదస్తు డైతే ఆయన పురాతన పద్ధతిలో వున్నాడని అనుకునేవాడిని. But he is a revolutionary he is a leftist. అలాంటి ఆయన తాళిబొట్టుకైనా, సిమెంటు పర్మిట్ ఇచ్చినట్లు బంగారానికి పర్మిటు ఇవ్వమని అంటే ఆశ్చర్యమైనది. ఆయన మనస్తత్వంలో ఏదైనా కొత్త రివల్యూషన్ వచ్చిందేమో తెలియదు. కొన్నాళ్ళు పరిశీలించి ఆయనలో రివల్యూషన్‌కు ఏదైనా కౌంటర్ రివల్యూషన్ వచ్చినదేమో ఆలోచించాలి. 14 కేరటు గోల్డుతో తాళిబొట్టు చేయకూడదని ఎక్కడ వున్నది? మన ఓబులరెడ్డిగారు చెప్పారు— తాళిబొట్టు అవసరమేలేదని, మేము కట్టేదే లేదని అన్నారు. మేముకూడ ఆ సంతతిలోనివారమే. హరిశ్చంద్ర వంశం మాది అని చెబుతాము. హరిశ్చంద్రుని భార్యకు పుస్తె కట్టినది ప్రపంచంలో ఎవరికీ కన పడదు. ఆయన భార్య చంద్రమతికి కట్టినది— ఒక్క హరిశ్చంద్రునకే కనబడు తుంది. అందుకనే శ్మశానంలోకి శవాన్ని చంద్రమతితీసుకుపోయినప్పుడు ఆమెతో "నీ పుస్తె అమ్మి డబ్బు తీసుకురమ్మ"ని హరిశ్చంద్రుడు చెప్పినాడుట. అప్పుడు ఆయన తన భర్తేనని అనుకొన్నదట. ఆ సంతతికి చెందినవారం మేము. పుస్తె మేము కట్టేది లేదనికాదు. ఓబులరెడ్డిగారు wrong interpretation యిచ్చారు. భార్య పుస్తె భర్తకు కనపడుతుంది, మిగిలినవారికి కనబడదు. వారు చెప్పినదానికి ఇది అమెండ్‌మెంట్ !

ఈ గోల్డు కంట్రోలు ఆర్డరు అవసరమని నా వుద్దేశం. చాలమందికి తెలుసు – 100 కుటుంబాలు విపరీతంగా సంపాదించి యేమి చేయాలో తోచక

బంగారం తెచ్చి హోర్డు చేయుటవల్ల, ఇతర దేశాలనుంచి smuggle కూడ చేయబడుతోంది. కట్టలుగా వచ్చిన రూపాయలు ఏమిచేయాలో తెలియక, లెక్కలకురాని ఆదాయం అంతా బంగారంద్వారా store చేయబడుతోందని, దానిని అరికట్టుటకు కంట్రోలు ఆర్డరు వచ్చిందిగాని, రైతుపైన, కంసాలులపైన కోపముతో తెచ్చినది కాదు. ఇది మంచిదే. • ఇంకా కఠిన చర్యలు తీసుకోవలసివస్తే నెహ్రూ ప్రభుత్వము ఏమీ సంకోచించదని నా వుద్దేశం. ఎప్పటికైనా దాచిపెట్టబడిన బంగారం లెక్కలోకి తేవాలని, అట్లా బయటకు తేకుండ దాచిపెట్టి వుంచితే raid చేసి అయినా తీసుకొనుటకు ఢిల్లీ ప్రభుత్వం సంకోచించదని నా విశ్వాసం. ఒక నెలలోపల అందరినీ బంగారం యొక్క అక్కౌంట్సు ఇవ్వమన్నారు. ప్రతివారు ఇవ్వవలసిన అవసరం లేదు. భార్యసొత్తుగాని, కూతురుసొత్తుగాని ఇవ్వవలసిన పనిలేదు. నగలరూపంలోలేని బంగారం వివరాలు ఇవ్వాలన్నారు.

శ్రీ జి. లచ్చన్న :—ఒక వ్యక్తి ఇన్ని తులాలకంటె తక్కువ బంగారం వున్నవారు అక్కౌంటు ఇవ్వనవసరంలేదని నిబంధన వున్నదా ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— నేను ఆ ఆర్డరును క్షుణ్ణంగా పరిశీలన చేయలేదు. వస్తురూపములో వాడుకొంటున్నవాటికి ఇవ్వనవసరంలేదు. ముద్దబంగారము, కట్టులాంటివి వుంటే వెంటనే తెలియపరచాలన్నారు. రైతులను, మిగిలిన ప్రజలను అడగలేదు. వ్యాపారస్థులు, వస్తురూపముగా కాకుండా ముద్దరూపంలో దాచిపెట్టబడిన బంగారం వున్నవారు declare చేయాలన్నారు.

కంసాలులకు వృత్తి కల్పించేది ఎట్లా అనేది వున్నది. గోపాలకృష్ణయ్యగారు చెబుతూ— పులిని కాల్చటానికి ప్రయత్నిస్తే ఇంతలోపల మేక చచ్చినదని అన్నారు. వారికి వేటసంగతి తెలియదు కాబోలు. మేక చావకుండ పులిని చంపినవారు ఎవరైనా వున్నారా ? మేక కోసం పులి వస్తుంది. అప్పుడు పులిని చంపుతారు. మేకను bait గా వాడుతారు. మేకను చంపకుండ non-voilent గా వుంచదు. తుపాకి non-voilent గా వుండదు. ఈ ఆర్డరును మీరుకూడ అంగీకరించారు. బంగారం పని చేసేవారికి తిరిగి వృత్తులు కల్పించాలన్నారు. నేను

మంత్రివర్గంలో మిత్రులతో, పరిశ్రమల మంత్రిగారితో ఆలోచించాను. కంట్రోలు ఆర్డరు అమలు జరిపినప్పటినుంచి ఏజిల్లాకు పోయినా కంసాలి వారు వచ్చి వారి గతి ఏమిటి, వృత్తిసంగతి ఏమిటి అని అడుగుతున్నారు. పెటిషన్లు, వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతోంది రెండు మూడు రోజులక్రితం రాజమండ్రి నుంచి మిత్రులు-Gold-smith's Association వారు, వీరభద్రరావుగారు వచ్చారు. ఓ వందమంది స్వర్ణకారులు ఒక కో—ఆపరేటివ్ సొసైటీక్రింద ఫారమ్ అయితే వారికేమైనా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పెట్టటానికి మార్గాలున్నాయేమో ఆలోచిస్తామని వారికి నేను సలహా ఇచ్చాను. స్వర్ణకారులు ప్రతిగ్రామం లోను వేలసంఖ్యలో ఉండరుకదా. ఒక్కొక్క గ్రామంలో వందో, 50 మందో ఉంటారు. చిన్నచిన్న గ్రామాలలో ఒకరో ఇద్దరో ఉంటారు గ్రామగ్రామంలో లక్షలమంది గోల్డ్‌స్మిత్స్ ఉన్నారనుకోవటం పొరపాటు. రాజమండ్రి నుండి వచ్చిన మిత్రులతో "వారందరితో ఒక సొసైటీ ఫారమ్‌చేయండి. పరిశ్రను ఏదన్నా పెడదాం అని చెప్పాను. ఇక్కడ హైదరాబాద్ సికిందాబ్రాదులో గోల్డ్ స్మిత్స్ నెంబరు ఎక్కువ ఉన్నదని, వీరికి మనం ఏమైనా పరిశ్రమ ఏర్పాటుచేయుటానికి వీలవుతుందా అని కొందరు మిత్రులు నిన్న నా వద్దకు వచ్చి సలహా అడిగారు. నేను ఇండస్ట్రీస్‌డిపార్ట్‌మెంటువారితో కన్‌సల్ట్ చేశాను. వారి కొరకు చిన్నచిన్న పరిశ్రమలు పెట్టే అవకాశం లేకపోలేదని. వాళ్లకు పెద్ద ఇండస్ట్రీస్ ఇస్తే లాభం లేదని, వారు 40, 50 మంది చేరి ఒక కో—ఆపరేటివ్‌సొసైటీ క్రింద ఫారమ్ అయితే, వారి వృత్తికి దగ్గరగా ఉండే ఇండస్ట్రీస్-హెవీఇండస్ట్రీస్ కాకుండా కాటేజ్ ఇండస్ట్రీస్ మాదిరివి, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మాదిరివి-40, 50 వేల రు. ల పెట్టుబడులతో మనం ఏదన్నా చేయటానికి వీలవుతుందని చెబుతూ వారు 8 10 ఇండస్ట్రీస్ నాకు సజస్ట్ చేశారు. ఇది ఒక బ్రహ్మాండమైన విషయంగా నాకు తోచలేదు. ఇప్పుడు వెంటనే వారికి సహాయ పడేటట్లు—రెండు లక్షలో, నాలుగు లక్షలో వారి కొరకు ఉపయోగించాలి. వారికి ఉచితంగా డోల్స్ ఇవ్వండని కొందరు మిత్రులు చెప్పారు. అది మంచి పద్ధతికాదు. మన మెంతకాలం డోల్స్ ఇవ్వగలుగుతాము ? మనమిచ్చే డోల్స్ వల్ల వారి కేమి లాభము ? వారికీనాడు 50 రు. లు ఇస్తే—10 రోజులో, 15 రోజులో వారు

ఆడబ్బుతో తినేస్తే-తర్వాత ఎట్లా బ్రతుకుతారు ? ఈ సిస్టమ్ ఆఫ్ డోల్స్ చాలా చెడ్డది. రాయలసీమలో కరువువచ్చినపుడు గంజికేంద్రాలుపెట్టి గంజిపోశారు. అది చాలా దౌర్భాగ్యమైన పద్ధతి వారికి ఏదో వృత్తి కల్పిస్తే బాగుంటుంది. రోడ్లకు రాళ్లుకొట్టి రూపాయి సంపాదించటం రైతుకు గౌరవ ప్రమాదము గాని—ముంత పట్టుకొని గంజికేంద్రాలలో కూర్చోవటం న్యాయమైన పద్ధతి కాదు ఇదేసంగతి నేను ఆ నాడు కూడ చెప్పాను. ప్రొహిబిషన్ వల్లగాని, యీ గోల్డ్ కంట్రోలు వల్లగాని, మరేవిధంగాగాని, వృత్తిపోయిన వారికి ఏవో వృత్తులు కల్పించాలని చెప్పటంలో న్యాయం ఉందిగాని యీ డోల్స్ సిస్టమ్ మాత్రం మంచి పద్ధతి కాదు. గోల్డ్‌స్మిత్స్‌కు మనమేమైనా పరిశ్రమలు పెట్టటానికి వీలుంటుందా, అందుకు మనం ఏదైనా డబ్బు కేటాయించటానికి వీలుంటుందా ?— అన్న సమస్యగురించి నేను 4 రోజులుగా మిత్రులతో ఉద్యోగస్థులతో చర్చించాను. హైదరాబాద్‌లో వృత్తి పోయిన వారికిగాను నాలుగైదేళ్ల క్రిందట, ప్రతి సంవత్సరం 10 లక్షల రు. లు ఖర్చుపెట్టటానికి యీ ప్రభుత్వం సిద్ధంగా ఉండినదని నేను చెప్పిఉండినాను. ఆవిధంగా ఒకటి రెండేళ్లు ఖర్చు పెట్టాము. ఈ ఘోషాలేడీస్‌కుగాను కొన్ని సెంటర్స్ ఓపెన్ చేయటం కొన్ని వృత్తులు కల్పించటం జరిగింది. మెహిదీనవాజ్ జంగ్ గారు ఉన్నప్పుడు, మొదట ఒకటి రెండు సంవత్సరాలు కొంత డబ్బు ఖర్చుపెట్టినారు. అది తర్వాత ఖర్చు కాలేదు. మొదట్లో రెండులక్షలో మూడు లక్షలో ప్రభుత్వం వెంటనే ఇవ్వటం అన్నది గోల్డుస్మిత్స్ వచ్చి, ఒక సొసైటీగా ఫారమ్‌అయి, యీ వృత్తికి సిద్ధంగా ఉన్నాము అని చెప్పటంపై ఆధారపడి ఉంటుంది. వారు చేయగలిగిన వృత్తులు ఇవి— మొదట ఇవి పెక్కు లాభకరంగా లేకపోవచ్చును. ఇవి డెవలప్ చేయటానికి వీలైనటువంటి అవకాశాలు ఉన్న వృత్తులు అని వారికి నేను సలహాలు సూచనలు ఇస్తున్నాను. ఇప్పుడు అవి నేను చదువుతాను.

1. Units for the manufacture of imitation and fancy costume jewellery from rolled gold, anodised aluminium and other light metal and materials can be established at a cost of Rs. 60,000 per unit with an employment potential of about 50 persons.

2. Units for the manufacture of presentation and gift articles at a cost of Rs. 25,000 per unit with an employment potential of 25 to 30 craftsmen.

3. Units for the manufacture of decorative electrical fittings etc. can be set up at a cost of Rs. 20,000 with an employment potential of about 20 persons.

4. Units for the manufacture of Surgical instruments and cutlery can be set up at a cost of Rs. 30,000 per unit to provide employment to about 35 persons.

5. Units for the manufacture of Simple Survey, Drawing and Mathematical instruments can be set up at a cost of Rs. 50,000 with an employment potential of 30 to 40 persons.

6. Units for the manufacture of Simple Machanical toys can be set up at a cost of Rs. 50,000 per unit with an employment potential of 40 persons.

7. Units for the manufacture of Bronze and Metal stateus of a decorative nature can be set up at a cost of Rs. 50,000 with an employment potential of 25 persons.

8. Units for the assembly of clocks and time pieces can also be considered for providing large scale employment to goldsmiths. The details of such schemes would however have to be worked out carefully as they may require technical collaboration for their implementation.

In addition some of the goldsmiths can be absorbed in the traditional handicraft of silver filigree work, which is famous in Kareemnagar District.

సిల్వర్ ఫిలిగ్రీవర్క్ కరీంనగర్‌లో బాగా జరుగుతున్నది. అది పూర్వం నుండి ఉన్నది. ఈ నాడు కొత్తది కాదు. అయితే ఈనాడు, అది నిదానంగా పోతున్నది. దానిని గురించి ఎవరూ శ్రద్ధ చూపించటంలేదు. ఎక్కువ ఆదా

యం రావటంలేదు. అందువల్ల ఎవరూ ఆ పని నేర్చుకోటానికి సిద్ధంగా లేరు. అది చాలా అద్భుతమైన ఫిలిగ్రీవర్క్. గౌరవ సభ్యులందరూ చూసే ఉంటారు. ఆ వస్తువులు, పెట్టెలు చాలా శృంగారంగా తయారు చేస్తున్న వృత్తి ఇది. ఇప్పుడావృత్తి దాదాపు పోతున్నది. 14 కేరెటు గోల్డ్‌తోనే మనం ఫిలిగ్రీవర్క్ చేయటానికి వీలవుతుందని, దానిలో కొంత మంది స్వర్ణకారులను ఎబ్‌సార్బ్ చేసుకోటానికి వీలవుతుందని సలహా ఇచ్చారు. ఇందుకు ప్రత్యేకంగా హెచ్చు డబ్బు కేటాయించ లేక పోవచ్చుగాని, ఎవరైనా 40, 50 మంది స్వర్ణకారులు ఒక సొసైటీగా ఫారమై వస్తే ఇట్లాంటి చిన్న ఇండస్ట్రీస్ పెట్టటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ప్రతి మున్సిపల్ ఏరియాలో ఆ సదుపాయాలు కలుగజేస్తారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— రాజమండ్రి నుండి మిత్రులువస్తే చెప్పాను. ఏ మున్సిపల్ ఏరియాలో అయినా పెట్టుకోవచ్చును. రాజమండ్రివారు ప్రతి బ్లాక్ సమితిలో పెట్టమన్నారు. అది సాధ్యం కాదు. రాజమండ్రిలోనో, కాకినాడలోనో, విశాఖపట్నంలోనో పెట్టుకొంటే ఏదన్నా సహాయం చేయుటానికి వీలవుతుంది కాని ప్రతి పంచాయితీ సమితి ఏరియాలో ఒక ఇండస్ట్రీ పెట్టాలంటే అందుకు ఎన్ని కోట్లు కావాలి? ఎక్కడ నుండి డబ్బు వస్తుంది? అది అయ్యే పనికాదు. గోల్డ్ స్మిత్స్ గ్రామానికి ఒకరో ఇద్దరో ఉంటారు. కొన్ని గ్రామాలలో అసలు ఉండనే ఉండరు. ప్రక్క గ్రామానికి వెళ్లి వస్తువులు తెచ్చుకొంటూ ఉంటారు. అందరిని ఒకచోట చేర్చితే మనం సహాయం చేయటానికి వీలవుతుందని చెప్పాను. రాజమండ్రి వారు అది ఎప్రిషియేటు చేశారు. ఇంకా ఎవరైనా ఇందుకు సలహాలు, ఐడియాస్ ఇవ్వవచ్చును, వాళ్ళకు ఉద్యోగాలు కలిగే విధంగా చేయటానికి ప్రయత్నించవచ్చును.

బి. నాగభూషణరావు (వరంగల్):— వరంగల్‌లో కూడ దాదాపు 500 షాప్స్ ఉన్నవి. వెయ్యి మంది అక్కడ వర్క్ చేస్తున్నారు. అక్కడ

అజంజాహి మిల్స్‌కు సంబంధించిన అగ్జలరిపార్ట్స్ ఇండస్ట్రియల్ ఎస్టేటులో తయారుచేయటానికి అవకాశం ఉంది. కంసాలివారు తీగెలు మడవటంలో చాలా నేర్పరి తనం కలిగి ఉంటారు. రీడ్స్ తయారుచేయటంలో వారు చాలా పనికి వస్తారు. ఇప్పుడు యీ రీడ్స్ ఫారిన్ నుండి తెప్పిస్తున్నారు. అట్లాగాక వారిచేత రీడ్స్ తయారుచేయించటానికి ఏమైనా అవకాశం కలుగ జేస్తారా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— నేనుచెప్పింది ఏ ఊరుకైనా అన్వయిస్తుంది. 14 కేరెటు గోల్డ్ ఎక్కువ సరఫరా చేయటానికి వీలుంటే తప్పకుండా 14 కేరెటు గోల్డ్‌తో వస్తువులు చేయగలరు. కొంత అనుభవంకావాలి. మొదట కొంత కష్టంగా ఉంటుంది. తరువాత అనుభవ వల్ల 14 కేరెటు గోల్డ్ చేయటం వీళ్లు నేర్చుకొంటారు. ప్రజలకు కూడ 14 కేరెటు గోల్డ్ కొనే అలవాటు ఏర్పడుతుంది.

శ్రీ కె. యస్. నారాయణ (సికింద్రాబాద్) :— ఈ 14 కెరెటుగోల్డ్‌లో జ్యూయిలరీ చేతితో చేయటానికి కొంత ఇబ్బంది అవుతుంది. అందుకు కొన్ని చిన్నచిన్న పనిముట్లు కావలసివస్తుంది. అవి తొందరగా తెప్పించి ఇవ్వటానికి ప్రయత్నిస్తారా? అవి తేలిగ్గా బజారులో దొరికేవికావు. ఆ పనిముట్లు కొనుక్కోటానికి వారికి చిన్నచిన్న లోన్స్ ఇవ్వటానికి కూడ ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— అది చాలా మంచి సలహా. ఇప్పుడున్న పనిముట్లు వారికి పనికిరావంటే 14 కేరెటు గోల్డ్ తయారుచేయటానికి అవసరమైన పనిముట్లకొరకు తప్పకుండా సహాయం చేస్తాము. అయితే, వారు ఒకచోట కూర్చుని పనిచేస్తూ ఉండాలి. ఆనెస్ట్ పీపులై ఉండాలి. వారికి అప్పు ఇచ్చిన తర్వాత, మనిషి కనుపించకుండా, బంగారం కనుపించకుండా, పనిముట్లు కనపించకుండా పోతే కష్టము. కె యస్. నారాయణగారు వచ్చి "ఈ నలుగురు వర్కర్స్ ఆనెస్ట్‌పీపుల్, వారికి యీ పనిముట్లు కావాలి" అని చెబితే, తప్పక ఆ పనిముట్ల కొరకు 100 రు. అయినా, 200 రు. అయినా ఇవ్వవలసిందే. స్వర్ణకా

రులకు డబ్బు ఉండవలసిన పనిలేదు. ఆస్థి ఉండవలసిన పనిలేదు. వారు మంచివారై, ఆనెస్ట్‌పీపుల్ అయిఉండాలి.

ప్రాపర్టీస్ గ్యారంటీకాకపోయినా, ఎవరైనావచ్చి ఒక సొసైటీగా ఫారమ్ అయి "యీవిధంగా చేసుకొంటాము; మాకు పనిముట్లకు వెయ్యి రూపాయలు ఇవ్వండి" అని రెస్పాన్స్‌బుల్ పీపుల్ చెబితే తప్పకుండా ప్రభుత్వం సహాయం చేస్తుంది. 14 కేరెట్ గోల్డు ఇవ్వటానికి ఏమి అరేంజ్‌మెంట్సు చేస్తున్నారో నాకు తెలియదు. ఆ 14 కేరెటు గోల్డ్ ఇవ్వగలిగితేమాత్రం చాలాబాగుంటుంది. అది ఢిల్లీనుంచో బొంబాయినుంచో సప్లయిచేస్తే బాగుంటుంది.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, 14 కారటు బంగారం supply కావడానికి కొంత time పట్టవచ్చు. అసలు బంగారం విని యోగించుకోవడమే స్త్రీలకు అనవసరం అనే భావంకూడ ఉన్నది. Control అన్నప్పుడు rehabilitation తప్పదు. ముఖ్యమంత్రిగారు కొన్ని సూచనలు చేశారు. చాల సంతోషం. ఈ rehabilitation విషయంలో రెవెన్యూ తాలూకా headquarters కేంద్రంగా పెట్టుకొని department వారు వారికి direction యిస్తే బాగా వుంటుంది. ఎంత చిన్నతాలూకా అయినా 300, 400 తక్కువ కాకుండా ,కుటుంబాలు వున్నాయని గట్టిగా చెప్పవచ్చు. అందువల్ల ప్రతి తాలూకా headquaters లో rehabilitation కు ఏ ఏ schemes అమలు పెట్టడానికి వీలు వుంటుందో department ద్వారా ప్రభుత్వం సేకరించి వీలైనంత త్వరలో అమలు పెడితే బాగు టుందేమో పరిశీలించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— ప్రభుత్వమే initiative తీసుకొని అందరిని చేర్చి co-operative society farm చేసేది కాదు. వాళ్ళే initiative తీసుకొని చేసుకోవలసి యున్నది. non-official workers ఎవరైనా యివన్నీ organise చేయాలి. ప్రభుత్వమే ఈ organizaiton set up చేసి అందరినీ చేర్చి co operative society form చేయడం....

శ్రీ జి. లచ్చన్న :— ప్రభుత్వం organise చేయడం అని కాదు. ఏ ఏ తాలూకాలలో స్వర్ణకారులకు అనుకూలమైన పరిశ్రమలు ప్రారంభించడానికి వీలు వున్నదో survey చేయించి ఒక idea department యిచ్చినట్లయితే మిగతా organization work అంతా స్వర్ణకారులనుంచి, తదితరులనుండి రావడానికి అవకాశం వుంటుందని నా మనవి.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— చూస్తాము. రాజమల్లుగారు చెప్పిన సలహా మాదిరిగా చేయబడుతున్నది. దీని liability ఎంతనో, cost ఎంతనో, technicians ఎంతమంది కావాలో. ఒకటికాదు. చాల అవుతుంది. పరిశీలన చేసి ఏమైన చూడడానికి వీలు అయితే చూస్తాము.

శ్రీ జి. సి. వెంకన్న :— Industries క్రింద పంచాయితీ సమితులకు కొంత budget లో ఉన్నది. Small scale industries పంచాయితీ సమితి level లో పెట్టడానికి వీళ్ళు అందులో పనిచేసేదానికి అవకాశం వుంటే అటువంటి scheme suggest చేసి జిల్లా ఆఫీసరుకు తెలియజేస్తే వాళ్ళు పంచాయితీ సమితులకు తెలియజేస్తే ఆ పనిని ప్రారంభించేదానికి అవకాశం ఉంటుంది. అది సర్వే చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— గుజ్జం వెంకన్నగారు పంచాయితీ సమితి అధ్యక్షులు. ఏదైన అలాంటిస్కీము వారు తయారు చేస్తే small scale industries కొరకు ప్రతి పంచాయితీ సమితిలో డబ్బు ఉన్నది Feasible వుంటే యింకా యెక్కువ సహకారం కావాలంటే ప్రభుత్వం తప్పకుండా తోడ్పడుతుందని చెప్పుతున్నాను. ఇప్పుడు ప్రతి పంచాయితీ సమితిలో ఏ ఏ స్కీములు ఉన్నాయో నేను చెప్పలేను. అది సాధ్యం కాదు. పంచాయితీ సమితి, జిల్లా పరిషత్ level లో మంచి స్కీము యిస్తే వద్దని ఎవరైనా అంటారా? వద్దని అనడం జరగదు. వృత్తి కల్పించాలనేది అందరము అంగీకరిస్తున్నాము. Main consideration అది. Jewellery చేయడానికి 14 కారట్ల బంగారం యివ్వడం ఆ 14 కారట్ల బంగారంతో వస్తువులు తయారు చేయడానికి కావలసిన సామగ్రి

చేయడం, cooperative basis పైనగాని, ఎవరైన మిత్రుల గ్యారంటీపైనగాని అలాంటి చర్యలు మొదట పుచ్చుకుందాము. తరువాత small industries, towns లో concentrated గా goldsmiths వున్నచోట పుచ్చుకుందాము. ఉదాహరణకు Hyderabad City లో చేయవలసిందని కోరుతున్నాను. Equilibrium work గాని, యింకొకటిగాని వాళ్లు చేయగలిగిందే—భారమైన పని చెప్పడంలేదు. వారి శక్తికి మించిన పని చెప్పడంలేదు. అటువంటి చర్యకు పూనుకుంటే వారికి తోడ్పాటు యిచ్చినవాళ్ళం అవుతాము. కొంతవరకు crisis tied over కావడానికి వీలువుతుంది. ఇక్కడ జరిగిన చర్చవల్ల బైట వృత్తిపోయి బాధపడుతున్నటువంటివారికి ఉపశమనం కలుగుతుందని ఆశిస్తున్నాను. తప్పకుండా సానుభూతితో పరిశీలనచేసి సహకారం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని మీ ద్వారా వారికి తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. పిచ్చయ్య :— స్వర్ణకారులయొక్క బిడ్డలకు, చదువుకొనే వారికి సహజంగా వారంతా backward class క్రిందకు వస్తారు. అలారానివారికి ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం మార్కులతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం scholarships యిస్తుందా ?

శ్రీ హెచ్. సీతారామరెడ్డి :— అధ్యక్షా ! stainless steel, యిత్తడి, రాగి, మొదలైన సామానులు చేయడం చాల సులభంగా వుంటుంది. స్వర్ణ కార్మికులకొరకు యిటువంటివి కొన్ని Municipalities లో స్థాపించడం కోసం ప్రభుత్వంవారు యోచన చేయవలసిందని మనవి చేస్తున్నాను. మదనపల్లిలో స్వర్ణకారులు association గా form అయి....

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— ఇది doubt కాదు. suggession. చూస్తాము. మదనపల్లే కాదు, వీలువుంటే ఎక్కడఉన్న తప్పకుండా చేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వాళ్లకు 75 రూపాయలో, 100 రూపాయలో registration fees అని పెట్టారు. అది తగ్గించి nominalగా

వు చమని మన గవర్నమెంటు సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాస్తే బాగా వుంటుంది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— అదేమిటో నాకు తెలియదు. వాళ్ళకు భోజనంలేదు, వృత్తిపోయిందని అంటూ వుంటే 70 రూపాయలు కట్టమంటే యెలా ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వృత్తి పోయింది. ఎప్పుడైనా ఒక పూట చేస్తారు అనుకోండి. Licence లేకుండా చేయటానికి వీలులేదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— ఎవరు చేస్తున్నారో ఎవరు లేదో తెలుసుకోటానికి కొంచెం control ఉండాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అది ఒప్పుకుంటున్నాము.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— తగ్గించమంటారు. చూస్తాము.

Mr. Speaker : The House will now adjourn and again meet at 8—30 a. m. tomorrow.

2—15 P. M. (*The House then adjourned Till Half Past Eight of the clock in Thursday, the 28th February 1963.*